# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

మే - 2017

సంపుటి- 43 సంచిక : 05



## సంపాదక వర్గం

**ఎన్.కుమార్ రాజా**

ప్రధాన సంపాదకులు

**ఐ.వెంకటేశ్వరరావు**

**పి.బాబురెడ్డి**

**టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు**

**సిహెచ్.శ్రీహరి**


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం అంతర్జాతీయం | -04 |
| దాచూరి జాడలో.... | -05 |
| ఏవిఎస్ సార్వకోపన్యాసం | -07 |
| పిల్లల్లో వివిధ ప్రతిభలు | -09 |
| కడిగి పారేసిన కాగ్ | -11 |
| మేధావులు ప్రశ్నించాలి!! | -13 |
| ఆన్‌లైన్‌లో మెడికల్ ... | -14 |
| ఎయిడెడ్,మోడల్ స్కూల్స్ టీచర్ల.... | -15 |
| స్పాట్ బహిష్కరణ | -16 |
| కెజిబివి పాఠశాలల సిబ్బందికి... | -17 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | -19 |
| పివి సుబ్బరాజు శతజయంతి | -20 |
| ప్రశ్నోత్తరాలు | -23 |
| ఉద్యమ వార్తలు | -24 |
| ప్రభుత్వఉత్తర్వులు | -42 |



| | | | |
|---|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ | 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ | 650-00 |
| సం॥ చందా | : | ₹ | 150-00 |
| విడిప్రతి | : | ₹ | 15-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBINO534641



**ఐక్య ఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి,
గవర్నర్‌పేట, విజయవాడ-520002

Ph.No. : 0866-2573763

Website: www.aputf.org

E-mail: ikyopadhyaya1975@gmail.com


# అమరజీవుల ఆశయాలకు అంకితమవుదాం!

మహనీయుల వర్ధంతి సభలు జరుపుకొని వారి ఆశయాలను నెమరు వేసుకుంటూ ముందుకు సాగడం ఉద్యమాల సాంప్రదాయం. కొందరు వర్ధంతులు మొక్కుబడిగా జరుపుతారు. యుటియఫ్ దీనిని కర్తవ్యంగా భావిస్తుంది. వర్తమానంలో ముందుకు సాగాలంటే చరిత్ర గురించి తెలియాలి. ఉద్యమ పునాదులనుండి చరిత్ర గ్రహించి, చరిత్ర గుణపాఠాలను తీసుకొని వర్తమానానికి అన్వయించుకుంటూ ముందుకు సాగాలి.

స్వతంత్ర భారతంలో కూడా సంఘాలు పెట్టుకోరాదనే పాలకుల విధానాలను ఎదిరించి, సంఘాలు పెట్టుకోవడం రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని కోర్టు ద్వారా చారిత్రాత్మక తీర్పు తెచ్చి ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు సంఘ స్వేచ్ఛను సాధించిపెట్టిన చెన్నుపాటి ఉద్యమ పితామహుడయ్యాడు.

సమాజ శ్రేయస్సుతోనే ఉపాధ్యాయుల శ్రేయస్సు ముడిపడి ఉందనే చెన్నుపాటి ఆశయాలే యుటియఫ్ బాటగా ఉద్యమాన్ని నిర్మించిన అగ్ర నేతలు మన దాచూరి, అప్పారి, మైనేని. ఉపాధ్యాయ ఉద్యమమే ఊపిరిగా యుటియఫ్ నిర్మాణమే జీవితంగా దశాబ్దాలకాలం ఉపాధ్యాయ లోకానికి సేవలందించారు. ప్రాంతీయ అవరోధాలు ఎదిరించి సంఘాన్ని నిర్మించడమే గాక దాన్ని దేశవ్యాప్త ఉద్యమంగా విస్తరింపజేశారు.

ఎన్నో పోరాటాల చేశాం, ఎన్నో విజయాలు సాధించాం. ఉపాధ్యాయుల స్థాయిని పెంచుకోగలిగాం. ఇవన్నీ ఉద్యమాల ఫలితాలే అనేది ఈతరం గుర్తుంచుకోవాలి.

కాలం మారింది, సంస్కరణలయుగం మనల్ని సవాలు చేస్తోంది. గతంలో సాధించుకున్న సౌకర్యాలు ఒక్కొక్కటే కోల్పోతున్నాం. ఉద్యోగ భద్రత లేదు. అన్ని రంగాల్లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే. పెన్షన్ భద్రత కోల్పోయాం. రిటైరయ్యే ఉద్యోగుల భవిష్యత్ షేర్ మార్కెట్ మీద ఆధార పడాల్సివచ్చింది. అవినీతి ఆమోదయోగ్యమవుతున్నది. కార్పొరేట్‌రంగం ప్రభుత్వరంగాన్ని కబళించి వేస్తోంది. ప్రజాస్వామిక హక్కులు రద్దు అవుతున్నాయి. రాజ్యాంగం ద్వారా లభించిన హక్కులు సైతం హరించబడుతున్నాయి.

ఇప్పుడే మనకు సమాజంపట్ల, ఉద్యమాల పట్ల స్పష్టత కావాలి. అమరజీవుల ఆశయాలకు పునరంకితం కావాలి. వారెత్తిన జెండాను రెపరెపలాడించాలి. వారిచ్చిన ఉద్యమ స్ఫూర్తితో ఒక్కటిగా ఉద్యమించాలి!!

## మే డే శుభాకాంక్షలు



# జాతీయం అంతర్జాతీయం

### 10,323 టీచర్లను తొలగించాలన్న కోర్టు! టీచర్లకు బాసటగా త్రిపుర ప్రభుత్వం!!

త్రిపుర హైకోర్టు 10,323మంది టీచర్లను తొలగించాలని 2014లో ఇచ్చిన తీర్పును సమీక్షించాలని సుప్రీంకోర్టులో వేసిన స్పెషల్ లీవు పిటీషన్లను డివిజన్ బెంచ్ కొట్టివేసింది. 2017 మార్చి 29న ఇచ్చిన తీర్పులో హైకోర్టు ప్రకారం 10,323 టీచర్లను తొలగించాల్సిందేనని చెప్పింది. గతంలో త్రిపుర రాష్ట్రంలో వున్న ఉద్యోగ నియామక పాలసీని రద్దుచేసి ఏప్రిల్ 30లోపు కొత్తపాలసీ ప్రకటించాలని, ఆ ఖాళీలను డిసెంబర్ 31లోపు భర్తీ చేయాలని తెలిపింది. టీచర్లకు బాసటగా నిలుస్తామని విద్యాశాఖమంత్రి తపన్ చక్రవర్తి తెలిపారు. 58మంది ఉద్యోగాలు రాని అభ్యర్థులు "ఉద్యోగాలు పొందిన వారికంటే తాము ఉన్నత విద్యార్హతలు కల్గివున్నామని, తమకు ఉద్యోగాలు కల్పించవలసినదిగా డైరెక్షన్ ఇవ్వాల్సింది"గా హైకోర్టుకు వెళ్ళడంతో ఈ తీర్పువచ్చింది.

నేడు దేశంలో అత్యధిక అక్షరాస్యత సాధించిన రాష్ట్రంగా వున్న త్రిపురలో తాను ఇప్పటివరకూ అనుసరించిన విద్యాపాలసీ వివాదాస్పదమైంది. గతంలో రాజును ధిక్కరించి జనశిక్షా సమితి పేరుతో దశరథదేవ్ నాయకత్వంలో స్కూళ్ళు ఏర్పాటు చేయడం, రాజు కన్నెర్ర చేయడంతో ప్రవాసానికి వెళ్ళడం, తరువాతి కాలంలో లెఫ్ట్ ప్రభుత్వం చదువుకు పెద్దపీటవేసి కొనసాగించడం జరిగింది. ఈ నేపథ్యంలో నియామకాలకు సీనియార్టీ కమ్ మెరిట్‌తో పాటు టీచర్లుగా స్థానికుల "అవసరత" కూడా ఒక నియామక అంశంగా వుంటూ వచ్చింది. షెడ్యూలుకులాల, తెగలవారికి, మారుమూల ప్రాంతంలో వున్నవారికి ప్రయార్టీ ఇవ్వడం జరిగింది. ఈ పాలసీను మార్చమని కోర్టు ఆదేశించింది.

### ప్రభుత్వ స్కూళ్ళ పతనంపై అధ్యయనం

ఇటీవల 20 రాష్ట్రాలలో జరిగిన అధ్యయనంలో 2010-2016 మధ్య ప్రభుత్వ స్కూళ్ళలో ప్రవేశాల సంఖ్య కోటి 30 లక్షలు తగ్గగా, ప్రైవేట్ స్కూళ్ళలో కోటి 70లక్షలు పెరిగినట్లు తేలింది. కేరళ, గుజరాత్ రాష్ట్రాల్లో మాత్రం ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు చేరడం పెరిగింది. ప్రైవేట్ పాఠశాలల్లోకంటే ఏమంత మెరుగ్గా లేకపోయినా ప్రైవేట్ స్కూళ్ళలో మంచి చదువు చెబుతారనే తల్లిదండ్రుల నమ్మకమే ముఖ్య కారణమని తెలిపింది. ప్రభుత్వ స్కూళ్ళ నుండి ప్రైవేట్ స్కూళ్ళకు విద్యార్థులు మరలడం వల్ల రాజస్థాన్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గడ్‌లో 24,000 ప్రభుత్వ స్కూళ్ళు మూతబడ్డాయి. 2011-16 మధ్య ప్రైవేట్ స్కూళ్ళు 35% పెరిగాయి.

దీనికి పరిష్కారంగా ప్రభుత్వ విద్యావిధానాన్ని సమూలంగా మార్చాలని, ప్రభుత్వ టీచర్ల జవాబుదారీతనాన్ని పెంచాలని, పర్యవేక్షణ యంత్రాంగాన్ని పటిష్టం చేయాలని అనేక అధ్యయనాలు తెలియజేస్తున్నాయి.



### జీవిత శిక్షలు పడిన మారుతిసుజుకి కార్మికులు నిరసన ప్రదర్శనలు చేసిన కార్మిక లోకం!

తమ హక్కుల సాధనకోసం సంఘం పెట్టుకోవడానికి ప్రయత్నించిన మానేసర్‌లోని మారుతిసుజుకి కార్మికులపై యాజమాన్యం ప్రైవేట్ గూండాలను పురికొల్పడంతో జరిగిన ఘర్షణలో మేనేజర్ చనిపోవడంతో 148మంది కార్మికులు గత నాలుగున్నర సంవత్సరాలుగా జైళ్ళలో మగ్గుతున్నారు. ఇటీవల కోర్టు వీళ్ళలో 13మందికి జీవిత ఖైదు, నలుగురికి 5 సం॥ జైలు శిక్ష విధించడంతో ఏప్రిల్ 5న దేశంలో అన్ని నగరాల్లో, ప్రాంతాల్లో కార్మికులు నిరసన ప్రదర్శనలు చేశారు. 2012లో జరిగిన ఆ సంఘటన దేశవ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశంగానూ, సంఘాల పట్ల ప్రభుత్వ వైఖరికి సంకేతంగానూ వుండింది. ఈ ఘటన తరువాత 546 రెగ్యులర్, 2000మంది కాంట్రాక్టు వర్కర్లను తొలగించారు. దుర్మార్గంగా అరెస్టులు జరిగాయి. కనిపించకుండా పోయిన వారిని వెతుక్కోగా వెతుక్కోగా జైళ్ళలో తేలారు. అనేక కుటుంబాలు చితికి పోయాయి.

92 మిలియన్ల కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రపంచ కార్మిక సమాఖ్య స్పందిస్తూ 13మందికి జీవిత శిక్షలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. వారిని బేషరతుగా విడుదల చేయాలని, తొలగించిన వారిని మళ్ళా ఉద్యోగాల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఇదంతా సంఘాలు లేనివాళ్ళు సంఘాలు పెట్టుకోవడానికి పడుతున్న సంఘర్షణ!

## రచయితలకు ఆహ్వానం

సృజనాత్మకత, అభ్యుదయ భావజాలం కల్గిన రచనలను ఐక్య ఉపాధ్యాయ పాఠకులకు అందించాలనే లక్ష్యంతో కథలు, వ్యాసాలు, కవితలు పంపవలసిందిగా రచయితలను ఆహ్వానిస్తున్నాము. సామాజిక వాస్తవాన్ని ప్రతిబింబించే ఏ అంశానైనా వస్తువుగా తీసుకుని రచనలు పంపండి. అనుకరణ, అనువాదం కాకుండా స్వీయ రచన అయి ఉండాలి. హామీ పత్రం జతపరచండి. ప్రచుర నార్హమైన రచనలను సమయానుకూలంగా "ఐక్యఉపాధ్యాయ" లో ప్రచురిస్తాము. రచనతోపాటు రచయిత ఫోటో, చిరునామా, ఫోన్ నంబరు పంపండి.


**– సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

**రచనలు పంపవలసిన చిరునామా :**

**చీఫ్ ఎడిటర్, ఐక్యఉపాధ్యాయ,** 27-31-11, గవర్నపేట, పాలపర్తివారి వీధి, విజయవాడ-520002

మెయిల్ : *ikyopadhyaya1975@gmail.com*

# దాచూరి జాడలో...



వి.బాలసుబ్రహ్మణ్యం
శాసనమండలి సభ్యులు

అప్పుడే ఏడాది గడిచిపోయింది. ఆయన మనల్ని నడిపిస్తున్నట్టే వున్నాడు. మందలిస్తున్నట్టే వున్నాడు. హెచ్చరిస్తున్నట్టే వున్నాడు. భుజం తడుతున్నట్టే, మంచి చెడ్డలు పరామర్శిస్తున్నట్టే వున్నాడు. ఈ జ్ఞాపకాలన్నింటినీ కాలం ఎంత కర్కశంగా తుడిచెయ్యాలని చూస్తున్నా రామిరెడ్డిగారు మన మనసుల్లో పదిలంగా నిలిచేవున్నాడు.

రామిరెడ్డి ఏమీ గొప్ప పండితుడు కాదు. వాక్చతురుడు కాదు. సిద్ధాంతవేత్త గాదు. రచయితాగాదు. ఇవన్నీ వున్న వాళ్ళకన్నా, వున్నాయనుకొంటున్న వాళ్ళకన్నా రామిరెడ్డి ఎందుకు ఇంతమంది హృదయాల్లో చిరంజీవిగా వుండి పోయాడు? ఉభయ రాష్ట్రాలూ ఆయన్ని ఎందుకింత హత్తుకొంటున్నాయి?

దీనిక్కారణం ఆయన నిర్మించిన సంఘమే. వేలాది మందిని ఆ సంఘ నిర్మాణం కోసం కదిలించి, సానబెట్టి కార్యకర్తలుగా తీర్చి దిద్దడమే. ఆయన దీన్ని అణువణువూ చేధించుకొంటూ నిర్మించాడు. అడుగడుగూ జయించుకొంటూ నిర్మించాడు. దీనికోసం అహో రాత్రాలు శ్రమించాడు. సర్వం వదులుకొన్నాడు. రామిరెడ్డిలోని ప్రతి గొప్ప అంశాన్నీ ఈ కోణంనుంచే మనం చూడాలి.

వేలాది కార్యకర్తల ఇళ్ళలో బసచేసి కుటుంబాల్ని సైతం ప్రభావితం చేసినా, ప్రతి చిన్న కార్యకర్తనూ అత్యంత ఆప్యాయంగా చూచినా, కష్టనష్టాలు ఎప్పటికప్పుడు విచారించినా, రాష్ట్రమంతా కాలికి బలపం కట్టుకొని తిరిగినా రామిరెడ్డి ఇదంతా ఒక మహత్తర సంఘాన్ని నిర్మించడానికే చేశాడు. అందులో భాగంగానే చేశాడు. చేస్తూ చేస్తూ నేర్చుకొన్నాడు. నేర్చుకొంటూ, నేర్చుకొంటూ ఎదిగాడు. ఎదుగుతూ ఎదుగుతూ వందలమందిని ఎదిగేలా చేశాడు. సంఘం ఎదుగుదలలోనే ఈ ఎదుగుదల అంతా దాగివుంది. ఆ సంఘానికి ద్రోహం చేసినప్పుడు, పలచబారేలా ప్రవర్తించినప్పుడు ఎంత ప్రేమించిన వారిపట్లనైనా నిర్ధాక్షిణ్యంగా వ్యవహరించాడు.

సమాజంలో మనకు చాలామంది తారసపడతారు. వాళ్ళలో కొందరు మనల్ని దిగ్భ్రమాశ్చర్యాలకు గురిచెయ్యవచ్చు. కొందరు మన హృదయాల్ని గిలిగింతలు పెట్టవచ్చు. కొందర్ని చూస్తే ఎంత ఎత్తు మనిషో అన్పించవచ్చు. కొందరితో మాట్లాడితే ఎంత విజ్ఞాన సంపన్నుడో అన్పించవచ్చు. వీళ్ళంతా మనల్ని ఎంతో ప్రభావితం చేసినవాళ్ళు కావచ్చు. కానీ మనల్ని గుర్తించి, తర్ఫీదునిచ్చి, చెయ్యి పట్టి నడిపించి, తనకంటే ముందుకు దూసుకుపోయ్యేలా చేసే వారు చాలా అరుదు. సంఘంలో వున్నప్పుడు మనం ఎంత శక్తివంతులమో అర్ధమవుతుంది. ఎంతమంది మనకు తోడున్నారో తెలుస్తుంది.



ఒంటరిగా వున్నప్పుడు మనం బిందువులం, ఒకరితో ఒకరం కలిస్తే సింధువులం. బిందువును సింధువుగా మార్చడమే రామిరెడ్డి ప్రత్యేకత.

దేశంలో సంఘాలకేమీ కొదవలేదు. ఇప్పుడైతే అసలే కొదవలేదు. జనాన్ని కూడగట్టడమే సంఘం కాదు. తమ కోసం తాము పదిమందీ ఒక చోట చేరడమే సంఘం కాదు. సంఘానికి ప్రపంచ గమనం పట్ల ఒక స్పష్టత వుండాలి. ప్రపంచాన్ని నడిపిస్తున్న శక్తులపట్ల ఒక అవగాహన వుండాలి. విరుద్ధ శక్తుల ఘర్షణే సమాజ చలన సూత్ర మన్న స్పృహ దాని కుండాలి. ఈ శక్తుల్లో మన మెవరం, మనమెవరి వైపు అన్న తాత్వికత వుండాలి. ఇవన్నీ వున్నప్పుడు ఈ సమాజాన్ని మార్చడం కూడా మన బాధ్యత అవుతుంది. మార్చడానికి పూనుకుంటున్న వారితో మనం మమైకమవుతాం. అప్పుడు మన సంఘం మరింత విస్తృతమవుతుంది. దానికి నదీనదాలూ, గిరులూ, ఝురులూ అడ్డంకి కాలేవు. దానికి సంకుచిత జాతిమత కుల కుడ్యాలే గాదు, దేశాల, ఖండాల సరిహద్దులూవుండవు. మన కష్టాలు, సమస్యలు, వాటికోసం జరిగే పోరాటాలు అన్నీ ఓ అఖండ మహా ప్రవాహంలోని పాయలుగా మారిపోతాయి. ఈ స్పృహా, స్పష్టత లేనివాళ్ళు చాలాకాలం మన సంఘంలోనూ నిలవలేరు. నిబద్ధులూ కాలేరు.

రామిరెడ్డి మనల్నీ, మన సంఘాన్నీ ఈ మహా స్రవంతిలో అవిభక్త భాగంగా మార్చడానికి సర్వశక్తులూ వొడ్డాడు. తానొక్కడే ఈ మహా ప్రస్థాన సారధికాదనీ, తానూ వేలాది లక్షలాది వీరుల్లో ఒకానొక్క డేననీ నమ్మి, మనల్నీ నమ్మమన్నాడు కూడా. వ్యక్తిగతంగా త్యాగాలు చేస్తేచాలదు. మంచిగా మనగల్గితే చాలదు. ఒక స్పష్టమైన లక్ష్యం




కోసం జరిగే మహత్తర యానంలో భాగంగా ఈ త్యాగం, ఈ మంచితనం వుంటేనే వాటికి సార్థకత అనీ నమ్మి మనల్ని నడిపించాడు.

ఇప్పుడు మనం రామిరెడ్డి అంతటి శిఖరసన్నిభులం కాకపోవచ్చు. "ఆయన జాడలో నడుస్తున్నాం' అనైనా గట్టిగా చెప్పగల్గుతున్నామా? మన సంఘం ఆ దారినే నడుస్తోందా? అటూఇటూ తొణకడం, ఏమీ లేదు గదా? ఈ ప్రశ్నలు నిరంతరం మనల్ని వెంటాడుతూ వుంటే రామిరెడ్డి మనలో నిర్నిద్రంగా వున్నట్టే. మనం నిజంగా రామిరెడ్డికి వారసులం అయినట్టే.




కాలంకూడా మారుతోంది. మన సంఘం పుట్టిన రోజులూ, నిలదొక్కుకొని విస్తరించిన రోజులూ ఇప్పటి రోజులుకాదు. ఆనాడు ప్రభుత్వం విద్య, వైద్యంలాంటివి తన బాధ్యతగా ఆచరణలో గాకున్నా మాటల్లోనైనా గట్టిగా చెప్పేది. మార్కెట్ శక్తులు విద్యారంగంలోకి అప్పటికింకా అడుగుపెట్టలేదు. ప్రపంచ మార్కెట్లూ, ప్రపంచ ఒప్పందాలూ అంటూ అప్పుడు వినబడేవి గావు. జాతీయోద్యమ విలువలూ, లక్ష్యాలూ ఇప్పటిలా చెదలుపట్టిన కాలం కాదది. మధ్య తరగతి వర్గం అందునా ఉపాధ్యాయ వర్గం ఆర్థికంగా బలహీనంగా వున్నా, ఆశయాల్లో ఇంతగా పలచబడ్డ దాఖలాలు కూడా లేవు. లౌకికవాదం, సామ్యవాదం లాంటి రాజ్యాంగ విలువలకు ఇన్ని సవాళ్ళు అప్పుడేమీలేవు. ముఖ్యంగా ప్రభుత్వ రంగం ఇంత దగా పడ్డ కాలం కాదది.

ఇప్పుడు ఉపాధ్యాయులు సంఘటితమై శక్తివంతులయ్యారు. పోరాడి సాధించుకున్న హక్కులతో తలా, వెన్నుముకా ఎత్తుకొని నిలబడగల్గుతున్నారు. కానీ ఇదొక పార్శ్వం మాత్రమే. ఇప్పుడు ఉపాధ్యాయుడు మార్కెట్ మాయావలయంలో బందీకూడా. అంతు చిక్కని అత్యాశల దుస్వప్న లోకపు విహారీ, వికారీ కూడా. వ్యక్తిగత జీవితంలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యను కౌగిలించుకొంటూ, వృత్తి జీవితంలో ప్రభుత్వ విద్యా ప్రేమికుడిగా ద్విపాత్రాభినయం చేస్తున్నవాడు కూడా, చూస్తుండగానే ఉన్న హక్కులు కూడా ఊడిపోతాయన్న భయమూ టీచర్లని పట్టుకొంటోంది. ప్రభుత్వ జోక్యం వాళ్ళని వెయ్యి ముక్కలుగా విడదీస్తోంది. తమ పాఠశాల తమని దిక్కుతోచని స్థితిలోకి నెడుతోంది. ఏటికి ఎదురీదుతున్నట్టూ కొంచెం కొంచెం అవగతమవుతునూ వుంది. సమాజంలో ఉపాధ్యాయుడికున్న గౌరవం, స్థానం చెల్లాచెదరవుతున్నాయి.

ఇదంతా చరిత్రలో ఇప్పటిదాకా మనం కనీవినీ ఎరుగని కర్కశమైన, శక్తివంతమైన ప్రపంచీకరణ తెచ్చిన దుర్మార్గం. ఇది మరింత తీవ్రమై మనల్ని మరింత సుడిగుండంలో నెట్టొచ్చు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఈ కోవలోనిదే. ప్రభుత్వ స్కూళ్ళనుంచి పిల్లల్ని గురుకులాలకు తరలించి అక్కడ పట్టుమని పదివేల జీతానిక్కూడా నోచుకోని పార్ట్‌టైం టీచర్ల చేత చదువులు చెప్పించడం కూడా ఈ తానులోని పేలికే. ఇలాంటివి అన్ని రంగాల్లో చూడొచ్చు. అన్నిటికీ మూలదుంప మాత్రం ఒక్కటే.

అయితే దీనికి ప్రతిఘటన కూడా పెరగకతప్పదు. మనుగడే ప్రశ్నార్థకమయినప్పుడు జీవన్మరణ పోరాటం తప్ప గత్యంతరం వుండదు. కానీ ఈ పోరాటం ఒక్క ఉపాధ్యాయులు తమంతతాము చెయ్యగల్గిందిగా మాత్రం వుండదు. ఉద్యోగ, కార్మిక వర్గం మొత్తం ఏకతాటి మీదికి వస్తేనే ఇందులో విజయం సాధ్యమవుతుంది. అస్పష్టంగానే అయినా ఈ ధోరణి ప్రపంచ వ్యాప్తం గానే గాదు మన దేశంలో కూడా వ్యక్తమవుతూవుంది. జాతీయ సమ్మెలూ, వాటిలో ఏడాదికేడాదిగా చేరుతున్న వారి సంఖ్య చూస్తే ఇది తేటతెల్లమవుతోంది.

ఇప్పుడు రామిరెడ్డి వారసులం కావాలంటే మనం ఏం చెయ్యాలి? మారిన పరిస్థితులకనుగుణంగా మనం మారాలి. మన సంఘాన్ని మార్చుకోవాలి. మన టీచర్లని మార్చాలి. దీన్ని మనం గట్టిగా రామిరెడ్డి వర్ధంతినాడు వొప్పుకొంటే ఎలా చెయ్యాలి ఎక్కడ మొదలు పెట్టాలి అనేవి వాటికవే తెలిసొస్తాయి. సమస్యల్లా మనం దీనికి సిద్ధంగా వున్నామా లేమా అన్నదే. రామిరెడ్డి స్ఫూర్తి మనకీ ప్రశ్న విసురుతూనే, మనల్ని దీనికి తగ్గట్టు సన్నద్ధం చెయ్యగల్గినంత శక్తివంతమైనదని కూడా నమ్ముదాం. ఇలా రామిరెడ్డికి నివాళి అర్పిద్దాం.



## ప్రపంచీకరణ, సరళీకరణ విధానాలను ఎదిరించగలవారు ఉపాధ్యాయులే!

# అప్పారి వెంకటస్వామి

## స్మారకోపన్యాసం సభలో సింగమనేని




ప్రపంచీకరణ వల్ల ఆధునీకరణ చెందినదని అంటున్నారు. ఉపాధ్యాయులు కూడా ఆధునీకరణ చెందాలి. అది సమాజాన్ని పీడిస్తున్న ప్రపంచీకరణను ఎదిరించే చైతన్యం కల్గినదై ఉండాలి అని ప్రముఖ కథారచయిత సింగమనేని నారాయణ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

అమరజీవి అప్పారి వెంకటస్వామి 16వ వర్ధంతి సందర్భంగా రాష్ట్రస్థాయి స్మారకోపన్యాసం ఏప్రిల్ 20వ తేదీన కడపలో జరిగినది.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో సింగమనేని **ప్రపంచీకరణ, ఉపాధ్యాయులు** అనే అంశంపై స్మారకోపన్యాసం చేశారు.

ప్రపంచాన్ని ఒకే మార్కెట్‌గా మార్చడం లక్ష్యంగా ప్రపంచీకరణ జరుగుతోందన్నారు. మానవ సంబంధాలు మార్కెట్ సంబంధాలుగా మారాయని ఆయన అన్నారు.

ప్రపంచీకరణ మన సంస్కృతి, సాంప్రదాయాలు మీద మాతృభాషల మీద దాడి చేసిందన్నారు. అందువల్లనే మన ఆహారం, పండుగలు, వేషధారణ, సంప్రదాయాల్లోను మార్పులు వచ్చాయి. రకరకాలు దినోత్సవాలు కొత్తగా వచ్చాయి.

మన అలవాట్లు అన్నీ మారడంతోపాటు మార్కెట్‌లో వచ్చిన ప్రతి వస్తువు కొనాలనే మానసిక స్థితి వచ్చింది. మనిషిని వినియోగ దారుగా మార్చేసి బహుళజాతి కంపెనీలు వస్తువులు అమ్ముకుంటు న్నాయన్నారు.

జీతాలు పెరగడంతో పాటు వినిమయ సంస్కృతి పెరిగిందన్నారు. విద్య, వైద్యం అన్నీ వ్యాపారం అయినాయి.

చిరు ఉద్యోగాలు కాదని ఇంజనీర్లు, డాక్టర్లు, కలెక్టర్లు తప్పవేరే ఉద్యోగాలు లేనట్లుగా పోటీలు పెంచారు. ఎంతఖర్చు చేసైన విద్యను కొంటున్నారు. ర్యాంకులకోసం పోటీలు పెంచేశారు. కరుణ, జాలి, ప్రేమ లేని సమాజం ఏర్పడుతోంది. కులం,మతం, ప్రాంతం, జెండర్ విభేదాలు తీవ్రమవుతున్నాయి. రాజకీయాల్లో అవినీతి పెరిగి పోయింది. ప్రపంచీకరణ ప్రభావం కుటుంబాల సంబంధాలను మొత్తం దెబ్బతీస్తోందన్నారు. డబ్బుకోసం ఏమైన చేయాలనీ అదే ప్రపంచం అనే ధోరణి నడుస్తోంది.

కాని ఈ ప్రపంచం శ్రమశక్తివల్ల నడుస్తోంది. కష్టజీవుల శ్రమ లేకుంటే సమాజం ముందుకుపోదన్నారు. శ్రమ విలువ గుర్తించా లన్నారు. శ్రమ విలువ తెలియకుండా చేయడమే సంస్కరణల లక్ష్యం. శ్రమ విలువ ఉపాధ్యాయులు గుర్తించాలి. విద్యార్ధులకు తెలియజేయాలి. వారిని సంఘ జీవులుగా మార్చాలని పిలుపునిచ్చారు. సమాజం అంటే మనుషులనే భావం కల్గించాలి. ఉపాధ్యాయుల చైతన్యవంతులై, ప్రపంచీకరణ దాడిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.




తూర్పురాయలసీమ **ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి** మాట్లాడుతూ సంస్కరణల ప్రభావంతో ప్రభుత్వాలు పాఠశాలలను మూసి వేస్తున్నాయని, ఉపాధ్యాయుల హక్కులు కాల రాస్తున్నాయని అన్నారు.



మాజీ ఎమ్మెల్సీ **డా॥ ఎం.గేయానంద్** మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరివల్ల విద్యా రంగంలో అశాస్త్రీయ విధానాలు అమల్లోకి వస్తున్నా యని, ఇవి సైన్సుకి వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. ప్రజలను మూఢనమ్మకాలవైపు, మతతత్వం వైపు నెడుతున్నాయని ఈ ప్రమాదాలను గుర్తించి ఎదుర్కోవాలని అన్నారు.



సభాధ్యక్షులు **ఐ.వెంకటేశ్వరరావు** మాట్లాడుతూ అప్పారి వెంకట స్వామి లాంటి వారు జీవితాలు త్యాగం చేసి, ఉద్యమాలు నిర్మించారన్నారు. ఉద్య మాల ఫలితంగా అనేక హక్కులు, సౌకర్యాలు సాధించుకున్నామని, కాని సంస్కరణల తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఉన్న హక్కులు తొలగిస్తున్నాయని అన్నారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి **పి.బాబురెడ్డి** మాట్లాడుతూ ఏవిఎస్ లాంటి నాయకులు త్యాగాలతో నిర్మించిన ఉద్యమాన్ని మరింత ముందుకు



తీసుకెళ్ళాలని అన్నారు. సంస్కరణల తర్వాత పాలకులు పెన్షన్ హక్కు రద్దు చేశారన్నారు. సిపిఎస్ రద్దుకై పోరాడతామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాహక్కు చట్టం అమలు చేయడంలో, బడ్జెట్ కేటాయించడంలో విఫలం చెందాయన్నారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు, తగినంత మంది టీచర్లు, ల్యాబ్, లైబ్రరీ, కంప్యూటర్ టీచర్స్ లాంటివి ఏమీ లేకుండా నాణ్యమైన ప్రమాణాలు లేకపోతే ఉపాధ్యాయులపై కేసులు పెడతామనడాన్ని ఖండించారు. విద్యాహక్కు చట్టం అమలు చేయని ప్రభుత్వాలపైనే కేసులు పెట్టాలని అన్నారు. బదిలీలు, రేషనలైజేషన్ గైడ్‌లైన్స్, ఏకపక్షంగా ఇచ్చి ఉపాధ్యాయుల్లో గందరగోళం సృష్టించారని, ఉద్దేశపూర్వకంగా విద్యాశాఖాధికారులు ఇవ్వన్ని చేస్తున్నారని దీన్ని సమైక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

**రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా** ఆహ్వానంతో ప్రారంభమైన ఈ సభ కడప జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.సుబ్బరాజు వందన సమర్పణతో ముగిసింది.



ఈ సభలో కడప జిల్లా ఉపాధ్యాయులతోపాటు రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్‌జిలాన్, కడప జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, చిత్తూరు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, కర్నూలు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**కవిత**

## యుటియఫ్ విజయ గీతిక

- డి.చంద్రశేఖర్, నగరి

యుటియఫ్, యుటియఫ్ ఉద్యమాల యుటియఫ్
ఉపాధ్యాయ లోకానికి ఊతమిచ్చు యుటియఫ్

చ॥ "ఆధ్యయనమే" ఆదర్శం అనిపించిన యుటియఫ్
"అధ్యాపన" జ్ఞానామృతం వెదజల్లే యుటియఫ్
"సామాజిక స్పృహ"కలిగే సంఘశక్తి యుటియఫ్
సమ సమాజ నిర్మాణ సత్యబలం యుటియఫ్ ॥యుటియఫ్॥

చ॥ ఉదయించే సూర్యుడోలె ప్రభవించే యుటియఫ్
ఉద్యమాల సాధనకై ఉరకలెత్తు యుటియఫ్
బడిపంతుల జీవితాల భవిత నిల్పు యుటియఫ్
బడి బడినీ వెలిగించే మణిదీపిక యుటియఫ్ ॥యుటియఫ్॥

చ॥ తప్పుచేస్తే తనవారినీ తొలగించే యుటియఫ్
నిస్వార్ధ సేవ కొరకు పరితపించు యుటియఫ్
నీతిలేని నిర్ణయాల నిగ్గుతేల్చు యుటియఫ్
అసమానత పారద్రోలె అరుణకాంతి యుటియఫ్॥యుటియఫ్॥

చ॥ చెన్నుపాటి ఆశయాల చైతన్యం యుటియఫ్
దాచూరి రామిరెడ్డి దార్శనికత యుటియఫ్
విఠపు బాలసుబ్రహ్మణ్యం విజయాల యుటియఫ్
ఎదురులేని యశము గల్గు యండపల్లి యుటియఫ్॥యుటియఫ్॥

చ॥ విలువలు సిద్ధాంతాలతో విరబూసిన యుటియఫ్
సామ్యవాద సముత్పన్న శ్రమశక్తియె యుటియఫ్
భావి ఉద్యమాల కొరకు బలమునివ్వ యుటియఫ్
కలకాలం నిలవాలి కాంతులీను యుటియఫ్ ॥యుటియఫ్॥

**కవిత**

## దుందుభి

- మంత్రి కృష్ణమోహన్, మార్కాపురం

ఇవాళ ఏ విజయమూ ఒక్కరిదికాదు
శ్రమ, తపన, ఆరాటం ఒక్కరివి కాదు
గురువులు, తల్లిదండ్రులు, స్నేహితులు, సేవకులు....
అందరూ సహ విజేతలే

తెర వెనుక, ముందు కార్యమగ్నులే
కఠోర సాధన కుడి ఎడమల వారే
నిరంతర, నిర్విరామ ప్రేరణలే, ప్రోత్సాహకులే-
ఇవాళ, ఏ పతకమూ ఒక్కరిది కాదు.

ఎదురైనా చతికిలబడినప్పుడు భుజం చరిచి
చేయందించే వారొకరుండాలి
ఎగసి, సత్తా చాటినప్పుడు
చప్పట్లు మోగించే చేతులుండాలి

ఎవరికైనా మేమున్నామంటూ ఓ భరోసా
భావి నీదేనంటూ ఓ మెరుపు వాక్యం
చిన్నో పెద్దో ఒక అభయహస్తం-

అది నేటి ఐఐటి కావొచ్చు
రేపటి ఐఏఎస్ కావొచ్చు
రాబోయే ఒలంపిక్ రజత స్వర్ణమో
స్వర్ణజతమో కావొచ్చు

ఉత్సాహం నివురుకప్పినప్పుడు చప్పున ఊదే
గాలి కెరటమై ఒకరుండాలి
నిరాశా నిస్పృహల కారుమొయిలు కమ్మినప్పుడు
సర్రున చీల్చే కాంతి ఖడ్గమై ఒకరుండాలి

ఎత్తుపల్లాల లోయలు శిఖరాల జీవిత పాఠాలు
విడమరచినదించే అనుభవ స్వరం ఒకరుండాలి
ఒకరి పౌరుషాగ్ని చల్లారి పోకుండా
చేతులు అడ్డుపెట్టి నిలిచే అరుణదేహం మరొకరుండాలి

అంతిమంగా విజేతకు శాభాగ్రం మీద
పక్షికన్ను మాత్రమే కనబడే గురి
శ్రమ పట్ల ప్రేమ, కర్తవ్యం పట్ల నిష్ఠ,
గ్రహించి స్వీకరించే వినయం, సాహసం, పోరాట గుణం
గడచిన జీవితం పట్ల ఆర్థ్రకృతజ్ఞత
విజయం పట్ల గౌరవం, తృప్తి -
ఇవాళ ఏ విజయమైనా, సమిష్టి విజయమే.

# పిల్లల్లో వివిధ ప్రతిభలు



సి.వి.కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

ప్రతిభ పుట్టుకతో వచ్చేది. పుట్టుకతో ప్రతి ఒక్కరూ ప్రతిభా వంతులే. ఈ ప్రతిభతోనే జ్ఞానాన్ని ఇతర అనేక నైపుణ్యాలను సంపాదించుకొంటాం.

బిడ్డ భూమిపై పడి ఏడ్వడంతోనే తన ప్రతిభ చూపిస్తుంది. తల్లి రొమ్ము కోసం వెదుకులాట ప్రారంభిస్తుంది. ఒక్కో విషయం తన అనుభవంతో నేర్చుకొంటుంది. ఇదే జ్ఞానం. దీన్ని మెదడులో పదిల పరుచుకొని అవసరం వచ్చినప్పుడు గుర్తుతెచ్చుకోవడమే జ్ఞాపకశక్తి.

ఒక్కోసారి జ్ఞానం ప్రతిభను అడ్డుకొంటుంది. ముందుకు పోకుండా భయపెడుతుంది. దీనికి మంచి ఉదాహరణగా సెల్‌ఫోన్ ఉపయోగించడంలో పిల్లలకూ పెద్దలకూ ఉన్న తేడాను గమనించ వచ్చు. రెండు సంవత్సరాల పిల్లలు కూడా సెల్‌ఫోన్‌తో అడు కొంటారు. పెద్దవాళ్ళు ఏ బటన్ నొక్కితే ఏమి జరుగుతుందోనని భయపడి తాకడానికే జంకుతారు. అన్నీ తెలుసుకొని నేర్చుకొని వాడాలనుకొంటారు. పిల్లలు ప్రతిదాన్ని నొక్కి తప్పులు సరిచేసు కుంటూ నేర్చుకొంటారు. నేర్చుకోవడంలో ఇది సహజమైన పద్ధతి.

పిల్లల్లో కొందరు పెరిగి పెద్దవారవుతూ తమ ప్రతిభ ద్వారా ఏదో ఒక రంగంలో ఎక్కువ ఇష్టం చూపిస్తూ నైపుణ్యం ప్రదర్శిస్తూ ఉంటారు. వీరి ఆసక్తులను, నైపుణ్యాలను గమనించి ప్రోత్సహించాలి. ఇది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మాత్రమే చేయగలరు.

**ప్రతిభను అణిచేయడం :**

కాని మనం పిల్లల్ని చదువుల పేరుతో వారి ఆసక్తులన్నింటినీ చంపేస్తున్నాం. కట్టడి చేస్తున్నాం. పిల్లలు ముడుచుకొని పోతున్నారు.

మనుషులంతా ఒకేలా ఆలోచించరు. ఒకే విషయాన్ని ఇష్టపడరు. విభిన్నంగా ఆలోచిస్తారు. ఒక్కొక్కరికి ఒక్కొక్క అభిరుచి ఉంటుంది. తమ అభిరుచికి తగినది దొరికితే ఆనందిస్తారు. వికసిస్తారు. అభివృద్ధిలోకి వస్తారు.

ప్రపంచంలో ఎన్నో విషయాలు న్నాయి. సంగీత సాహిత్యాలతో పాటు చిత్రలేఖనం, నాట్యం, శిల్పం, పలురకాల వాయిద్యాలు, వివిధ రకాల క్రీడలు, ప్రకృతి పరిశీలన, గణితం, సాంఘిక సేవ ఇలా లెక్కలేనన్ని విషయాలు ఉన్నాయి. ఇందులో ఏదో ఒక రంగాన్ని ఎన్నుకొనే స్వేచ్ఛ పిల్లలకు ఎందుకు ఇవ్వం?

ప్రతిభను అణగదొక్కడం వల్ల అసంతృప్తి ఏర్పడుతుంది. ఆ అసంతృప్తి తాను చేసే అనేక పనుల్లోనూ జీవితంలోనూ వివిధ సందర్భాలలో అసహనంగా వ్యక్తమవుతుంది. జీవితం నిస్సారంగా మారిపోతుంది.

కాలం మారింది. తిండి సంపాదించుకోవడం ఈనాడు పెద్ద కష్టం కాదు. జరుగుబాటు ఉన్నవారు, తరగని సిరిసంపదలున్న వారు కూడా తమ పిల్లలకు ఇష్టం లేకపోయినా మూసచదువులకు, సంపాదనకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇంత కంటే అవివేకం మరొకటి లేదు.

**ప్రతిభను గుర్తిండం :**

పెద్దవాళ్ళు పిల్లల్లో ఉన్న వివిధ అభిరుచులను పరిశీలించాలి. ముఖ్యంగా 7 సం॥ల నుండి 15 సం॥ల మధ్య ఉన్న పిల్లల్లో ఈ అభిరుచులు సూక్ష్మరూపంలో కొంతకాలం కనిపిస్తాయి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిశితపరిశీలనతో వీటిని గమనించవచ్చు. తర్వాత యవ్వనారంభ దశలో ఒకటి రెండు రంగాలలో నేర్పు ప్రదర్శించడ మైనా చేస్తారు. లేదా తమకు ఏది సరైందో నిర్ణయించుకోలేక గందర గోళంలో పడుతుంటారు.

పిల్లల ప్రతిభకు సంబంధించి హార్వర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ "హొవర్డు గార్డనర్"గారు చాలా సంవత్సరాలు పరిశోధన చేశారు. ఆయన చేసిన పరిశోధన పేరు "థియరీ ఆఫ్ మల్టిపుల్ ఇంటెలిజెన్స్" పిల్లల్లో అనేక రంగాల్లో ప్రతిభాపాటవాలు ఉన్నప్పటికీ క్రమంగా తమ ప్రతిభను ఒకటిరెండు రంగాలలో రాణించేటట్లు చేయవచ్చు. ఈ ప్రతిభను ఎలా గుర్తించాలో వివరంగా తెలియజేశారు.

ప్రతిభను ఏడు రకాలుగా విభజించాడు. 1.భాష 2.తర్క గణితాలు 3. సంగీతం 4. శారీరక విన్యాసాలు 5.ప్రకృతి పరిశోధన 6. సమాజం – మానవ సంబంధాలు 7.తాత్విక దృష్టి.

**1. భాషా ప్రతిభ :** భాషా సాహిత్యాలపై ప్రతిభ కనపరిచే పిల్లలు ఇష్టపడేవి :

అ) ఎక్కువ పుస్తకాలు చదువుతుంటారు. కవిత్వం, పజిల్స్ ఇష్ట పడతారు. చక్కగా మాట్లాడతారు. చరిత్ర సామాజిక శాస్త్రాలపై కూడా మక్కువ చూపిస్తారు.

ఆ) **మన సహకారం :** ఫజిల్స్ నింపడం, ఫజిల్స్ తయారు చేయడం, కథలు, కవిత్వం రాయించడం, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో పాల్గొనేటట్లు చేయడం.

భవిష్యత్తులో ఇలాంటి వారు కవులుగా వక్తలుగా సాహిత్య వేత్తలుగా బోధకులుగా రాణించవచ్చు.

**2. సంగీత ప్రతిభ :** సంగీతం కొంతమేరకు భాషా సాహిత్యాలకు దగ్గరగా ఉంటుంది.

**పిల్లల్లో కనిపించే లక్షణాలు :** పాటలు, సంగీతం ఎక్కువగా వింటూ ఉంటారు. వాయిద్యాలపై మక్కువ చూపిస్తారు. చదివేటప్పుడు పనిచేసేటప్పుడు సంగీతం వింటూనో, కూనిరాగాలు తీస్తూనో వుంటారు. ఏదైనా గుర్తుంచుకోడానికి లయను ఉపయోగిస్తారు.

**అందించాల్సిన సహకారం :** సంగీతం నేర్పించడం, ఇష్టమైన వాయిద్యాన్ని అందించి నేర్పించడం, పాటలు రాయించి బాణీలు కట్టించడం.

భవిష్యత్తులో ఇలాంటివారు గాయకులుగా, వాయిద్యగాళ్ళుగా, సంగీత దర్శకులుగా, సంగీత ఉపాధ్యాయులుగా రాణిస్తారు.

**3. శారీరక ప్రజ్ఞ :** వీరు శరీరాన్ని మనసుతో అనుసంధానం చేసి రకరకాల విన్యాసాలు చేస్తారు. వీరు ఇష్టపడేది ఆటలు, డ్యాన్సు, సర్కస్సు, చేతిపనులు. ప్రతిదీ తమకై తాము చేయాలనుకొంటారు. అభిప్రాయాలు వ్యక్తం చేసేటప్పుడు శరీర అవయవాలు కదిలిస్తుంటారు. భవిష్యత్తులో ఇలాంటి పిల్లలు క్రీడాకారులుగా, డ్యాన్సర్లుగా, నటులుగా రాణిస్తారు.

**సహకారం :** ఆయా రంగాల్లో శిక్షణ ఇప్పించడం.

**4. తర్కగణితాలు :** వీళ్లు ప్రతిదీ హేతుబద్ధంగా ఆలోచిస్తారు. సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాల కోసం ప్రయత్నిస్తారు.

**వ్యక్తమయ్యే లక్షణాలు :** గణితం, సైన్సులను ఎక్కువ ఇష్ట పడతారు. అంకెలతో ఆడుకొంటారు. పజిల్స్, ఇండోర్ గేమ్స్ అంటే వీరికి ఇష్టం. లక్ష్యాలకు, చేయాల్సిన పనులకు ఓ క్రమ పద్ధతిని ఏర్పరుచుకొంటారు. కొత్త ఆవిష్కరణలంటే ఇష్టం.

ఇలాంటి వారు ఇంజనీర్స్‌గా, బ్యాంకర్స్‌గా, సైంటిస్టులుగా, అక్కౌంటెంట్స్‌గా ఎదుగుతారు. మానవసమాజ అభివృద్ధి వీరి ఆవిష్కరణల మీదనే ఎక్కువ ఆధారపడి ఉంది.

**అందించాల్సిన సహకారం :** ఫజిల్స్ తయారు చేయించడం, పూరించడం, చిన్నచిన్న యంత్రాలు ఉపయోగించడం, యంత్రాల భాగాలు విడదీసి బిగించడం. వివిధ పరికరాలు కొని ఇవ్వడం.

**5. ప్రాదేశిక పరిశీలన ప్రతిభ :**

అ) ఒక ప్రదేశాన్ని లేదా ఒక వస్తువు రూపాన్ని వీళ్ళు నిశితంగా పరిశీలించి చూస్తారు. అందరూ చూడడానికి వీరు చూడడానికీ చాలా తేడా ఉంటుంది.

**వీరు ఇష్టపడేది :** చిత్రలేఖనం, శిల్పకళ, పెయింటింగ్, ఫోటోగ్రఫీ ఎక్కువ ఇష్టపడతారు. పజిల్స్ పరిష్కరించడం, జామెట్రీ-మ్యాప్స్. వీరికి చాలా సులువుగా ఉంటాయి.

చెప్పదల్చుకొన్న విషయాన్ని బొమ్మల రూపంలో ప్రదర్శిస్తారు. భవిష్యత్తులో ఇలాంటివారు ఆర్టిస్టులుగా, శిల్పులుగా, పెయింటర్స్‌గా, ఫోటోగ్రాఫర్స్‌గా, ఆర్గనైజర్లుగా, ఆర్కిటెక్ట్స్‌గా, నావికా మిలటరీ రంగాలలో రాణిస్తారు.

**సహకారం :** చిత్రలేఖనం, కార్టూన్స్ గీయడం, ఫోటోలు తీయడంలో, మోడల్స్ చేయడంలో సహకరించాలి.

ఆ) **ప్రకృతి పరిశీలన :** వీరు ప్రకృతిని, మొక్కలను ప్రేమిస్తారు. వీరు ఎక్కువగా ఇష్టపడేది మొక్కలను, జంతువులను. వ్యవసాయం అంటే ఇష్టం. వాతావరణంలో వచ్చే మార్పులకు ఎక్కువ స్పందిస్తారు. గుర్తిస్తారు.

ఇలాంటివారు భవిష్యత్తులో రైతులుగా, వృక్షశాస్త్రజ్ఞులుగా, వాతావరణ శాస్త్రజ్ఞులుగా పర్యావరణ పరిరక్షకులుగా ఎదుగుతారు.

**మన సహకారం :** విత్తనాలు, మొక్కలు నాటించడం, అందుకు తగిన ప్రదేశానికి కేటాయించడం, కుక్కలను, పిల్లుల్ని పెంచుకోనివ్వడం, అందమైన ప్రకృతి ప్రదేశాలను చూపించడం, మొక్కలను వర్గీకరించడానికి సహకరించాలి.

**6. మానవ సంబంధాలు :** వీరు ప్రతి ఒక్కరితో సంబంధాలు కొనసాగిస్తూ ఉంటారు.

**వీరు ఇష్టపడేది :** కలిసి పనిచేస్తుంటారు. ఇతరులు చెప్పిన మాటలు విని సలహాలు ఇస్తుంటారు. ఈత, రన్నింగ్‌రేస్ లాంటి వ్యక్తిగత క్రీడలకంటే కబడ్డీ, ఫుట్‌బాల్ వంటి సామూహిక క్రీడలంటే ఇష్టపడతారు. సమస్యలను పరిష్కరిస్తూ ఇతరులకు సహకరిస్తుంటారు.

వీరు భవిష్యత్తులో రాజకీయ నాయకులుగా, యాంకర్స్‌గా, నటులుగా, మతగురువులుగా, అధ్యాపకు లుగా రాణిస్తారు.

**మన సహకారం :** సంఘసేవా కార్యక్రమాలకు ప్రోత్సాహం ఇవ్వడం, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడానికి సహకరించడం, సభల్లో, సమావేశాల్లో పాల్గొనేటట్లు చేయడం.

**7. తాత్విక దృష్టి :** వీరు నిరంతరం ఆలోచిస్తుంటారు. ఆధ్యాత్మిక విషయాలపై ఎక్కువ ఆసక్తి చూపిస్తారు. మానవ వికాసానికి సంబంధించిన పుస్తకాలు, తత్వవేత్తల పుస్తకాలు చదువుతుంటారు. వీరు తమ ఆత్మతృప్తికోసం పనిచేస్తారు. వీరి బలం, బలహీనతల గురించి వీరికి బాగా తెలుసు. ఇలాంటివారు తత్వవేత్తలుగా, పుస్తకర చయితలు, మత ప్రచారకులుగా రాణిస్తారు.

**వీరికి అందించాల్సిన సహకారం :** ఏకాంతంగా ఉండడానికి అవకాశం కల్పించడం, గొప్పవారి జీవితచరిత్రలను చదివించడం వీరితో మాట్లాడుతూ సందేహాలు తీరుస్తూ ఉండాలి.

ఇవన్నీ గిరిగీసినట్లు సూత్రాలుగా భావించనవసరం లేదు. అనేక విషయాలు ఒకదానితో మరొకటి కలిసిపోయి ఉంటాయి. మనం గమనించాల్సిన ముఖ్యమైన విషయం-పిల్లల్లో అభిరుచులు, నైపుణ్యాలు విభిన్నంగా ఉంటాయి. ఒకే మాదిరి ఉండవు. వారి అభిరుచికి తగిన రంగం ఎన్నుకోవడం వల్ల ఎక్కువ రాణిస్తారు. వ్యక్తిగతంగా వికసిస్తారు. గొప్ప గుర్తింపు పొందుతారు.

**అసాధారణ ప్రతిభావంతులు :** ఒక్కోరంగంలో అనేకమంది ప్రతిభా వంతులు ఉంటారు. కాని అందులో అసాధారణ ప్రతిభా వంతులు కొందరే ఉంటారు. వారు సమాజాన్ని ఎక్కువ ప్రభావితం చేస్తారు.

ఎందరో పాటగాళ్ళు ఉండవచ్చు. కాని ఘంటసాల, బాల సుబ్రహ్మణ్యం, బాలమురళీకృష్ణ, లతామంగేష్కర్, పి.సుశీల ఇలా వేళ్ళమీద లెక్కపెట్టదగినవారు కొద్దిమందే ఉంటారు. అలాగే ఎందరో క్రీడాకారుల్లో టెండూల్కర్, గవాస్కర్, బ్రాడ్‌మన్ లాంటి అసాధారణ ప్రతిభావంతులు కొందరే ఉంటారు. శాస్త్రవేత్తల్లో ఐన్‌స్టీన్, డార్విన్, కవుల్లో రవీంద్రనాథ్‌ఠాగూర్, చిత్రలేఖనంలో పికాసో, నృత్యంలో మైకేల్ జాక్సన్.... ఇలా అసాధారణ ప్రతిభావంతులు ఉంటారు. ఇలాంటి వారు ఆయా రంగాల్లో సమాజంలో మార్పులకు దోహదం చేస్తారు. ప్రస్తుతం మనకు గొప్ప పర్యావరణ ఉద్యమకారులు శాస్త్రవేత్తలు కావాలి. సమాజంలో ఉన్న రుగ్మతల్ని రూపుమాపే గొప్ప రాజకీయ నాయకులు, పరిపాలకులు కావాలి.

పిల్లల్ని వారికిష్టమైన రంగంలో పనిచేయించినప్పుడే గదా ఇది సాధ్యమవుతుంది. కాబట్టి పిల్లల్లో ప్రతిభను గుర్తించి వారికిష్టమైన రంగంలో రాణించడానికి ప్రోత్సహిద్దాం. ☯

# కడిగిపారేసిన కాగ్!

రాష్ట్రంలో ప్రభుత్వం చెప్పేవాటికీ, చేసే వాటికీ ఏ మాత్రం పొంతన లేకుండా పోతోంది. అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతి రాజధాని నిర్మాణం చేస్తామని ఒకవైపు, ఆర్థికపరమైన లోటు వుంది, అందరూ సర్దుకోవాలని మరోవైపు ముఖ్యమంత్రి ప్రకటిస్తూ ఉంటారు. ఒకవైపు కేంద్రం సహకరించడం లేదని చెబుతూనే కేంద్రం నుంచి వచ్చిన నిధులను సరిగ్గా ఖర్చు చేయలేని వైనం గురించి మాత్రం మాట్లాడరు. ఇంకోవైపు దుర్వినియోగం అయ్యే కోట్లాదిరూపాయల ప్రజాధనం గురించి ఏ స్థాయిలోనూ చర్యలు చేపట్టరు. రాష్ట్రాన్ని సమూలంతా అభివృద్ధి చేయడమే తమ ఏకైక లక్ష్యంగా పేర్కొంటూనే, అన్ని వర్గాల ప్రజలూ ఆనందంతో జీవించడం కోసం అహోరాత్రులు శ్రమిస్తున్నామని పదే పదే పేర్కొంటున్నారు. 2017-18 ఆర్థిక సం॥నికి గాను 1,56,999 కోట్ల రూపాయల బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశ పెట్టి ఆమోదించారు. ఈ బడ్జెట్‌లో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని, ప్రజల కలకల బడ్జెట్‌గా దీన్ని అభివర్ణించారు. అన్నీ బాగున్నాయి. రెండంకెల అభివృద్ధి సాధించామని పదేపదే చెప్పే ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని విషయాన్ని ఎందుకు విస్మరిస్తోందో అర్థం కావడం లేదు. గత మార్చిలో విడుదల చేయాల్సిన పెండింగ్ బకాయిలను కూడా ఈ యేడాది మార్చి నాటికి కూడా అందేలా చేయకుండా సాంకేతిక సమస్యను సృష్టించి, నగదు అందకుండా చేసిన వైనాన్ని ఏమనుకోవాలి? మార్చి 31వ తేదీ (ఆర్థిక సంవత్సరం ముగింపు)న పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులకూ అనుమతిచ్చింది. దీనికి ముందు 20 రోజులుగా ఆర్థిక అంశాలన్నింటిపై నిషేధం విధించారు. ట్రెజరీలనుంచి రూపాయికూడా విడుదల కాకుండా ఆంక్షలు పెట్టారు. తర్వాత మార్చి నెలాఖరులో ఈ నిషేధాన్ని సడలించడంతో ఉద్యోగులు సంతోషించారు. పెండింగ్‌లో ఉన్న తమ బిల్లులన్నీ క్లియర్ అవుతాయని ఆశించారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు, ఎయిడెడ్, సిబ్బంది అయితే మరీ సంతోషించారు. ఒక్కో జిల్లాకు వంద కోట్ల రూపాయల చొప్పున పెండింగ్ బకాయిలు వున్నాయి. ట్రెజరీలో అన్ని సిద్ధం చేసి, విడుదలకు రెడీ అయినా ఆఖరు నిమిషంలో మాత్రం బిల్లులు ఆమోదం పొందకుండా ఆర్థిక శాఖ అడ్డుకట్ట వేసింది. ఒక్క పోలీసులకు చెందిన బిల్లులు తప్ప (సుమారు రూ. 100కోట్లు) మిగిలినవి ఏమీ క్లియర్ కాలేదు. మళ్లీ వచ్చే మార్చి వరకూ ఈ బిల్లులు పెండింగ్‌లోనే ఉంటాయి. ఉద్యోగులంతా నానా అవస్థలు పడాల్సిందే.



కంచల జయరాజ్
10టీవీ డిప్యూటీ ఇన్‌పుట్ ఎడిటర్

**దుర్వినియోగమే అధికం !**

రాష్ట్రంలో ఒకవైపు జీతాలు కూడా ఇవ్వలేని అసాధారణమైన పరిస్థితి. మరోవైపు విపరీతమే దుర్వినియోగం. ఈవెంట్ మేనేజ్‌మెంట్ల దగ్గర నుంచీ ముఖ్యమంత్రి వాడే హెలీకాప్టర్ల వరకూ అన్నింటా దుర్వినియోగమే. దీనిపై ఎవరూ మాట్లాడే పరిస్థితి లేదు. అధికారులు, నాయకులు చేసే దుర్వినియోగం రోజురోజుకూ పెరుగుతుందే తప్ప ఎక్కడా తగ్గడం లేదు. మంత్రులు, అధికారులు చేసే హడావిడి, ప్రజాధన దుర్వినియోగంపై ముఖ్యమంత్రి గడచిన రెండున్నరేళ్లలో ఏ మాత్రం దృష్టిసారించలేదు. ఫలితంగానే పట్టిసీమలాంటి ప్రాజెక్టుల్లోనూ దుర్వినియోగం పాళ్లు పెరిగింది. ఒకవైపు లోటు బడ్జెట్ అంటూనే అసెంబ్లీ సమావేశాలు ముగిశాక ఒక్కో శాసన సభ్యులనికి 80వేల రూపాయల గిఫ్ట్ కూపన్లు ఇచ్చి మరీ పంపారు. విలువైన టాబ్‌లు కొనుగోలు చేసి ఇష్టమైన వారికి ఇచ్చుకున్నారు.

అధికారుల హోటళ్లు, ఫ్లైట్ ఛార్జీలు, వారికి అయ్యే టిఏ, డిఏలు ఏ స్థాయిలో ఉంటాయో లెక్కలు చూస్తే కళ్లు బైర్లు కమ్ముతాయి. ఇన్ని చేసినా పాలన సజావుగా సాగుతుందా అంటే అదీ లేదు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కనబెట్టేశారు. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమాలను విస్మరించారు. 2015-16లో రుణమాఫీ కింద 4,300 కోట్ల రూపాయలు కేటాయించి దాన్లో కేవలం 743 కోట్ల రూపాయలే ఖర్చు చేశారు. అందులోనూ 375 కోట్లు యేడాది చివరలో అధికార సంస్థ పీడి ఖాతాకు సర్దుబాటు చేశారు.

రైతులు, డ్వాక్రా, చేనేత రంగాలకు చెందిన రుణమాఫీకి చెందిన మొత్తాలను ఇలా పక్కదారి పట్టించారు. చిన్న రాష్ట్రమైన ఖర్చు ఎక్కువే అవుతోంది. ముఖ్యమంత్రి ఒక్కరికోసం అయ్యే ఖర్చే తడిసి మోపెడు అవుతోంది. ఆయన హెలీకాప్టర్ కోసం అయ్యేఖర్చు పరిమితిని మించిపోయింది. దీనిపై అభ్యంతరాలు వ్యక్తం అయినా పట్టించుకునే నాథుడులేదు. ముఖ్యమంత్రి హెలీకాప్టర్లకు నిబంధనలకు విరుద్ధంగా అద్దె చెల్లిస్తున్నారని కాగ్ తప్పుబట్టింది. ఒప్పందాన్ని ఉల్లంఘించి రూ.14.33 కోట్లు అనవసరంగా చెల్లించారని కాగ్ పేర్కొంది. ఇదే పట్టిసీమ విషయంలోనూ ఇదే విధమైన అక్షింతలు కాగ్ వేసింది. 199 కోట్లను బోనస్‌గా చెల్లించడాన్ని అభ్యంతరపెట్టింది. ఇలాంటివే అనేక అంశాలను కాగ్ తప్పుబట్టింది.

అడుగడుగునా ప్రజాధనం దుర్వినియోగం కావడంపై అన్ని స్థాయిల్లోనూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయినాసరే ప్రభుత్వంలో దుర్వినియోగాన్ని నియంత్రించే పరిస్థితులు కన్పించడం లేదు. ఒకవైపు నెలంతా పనిచేసిన ఉద్యోగులకు పస్తులు, మరోవైపు కాంట్రాక్టర్లకు మాత్రం చేయని పనికి అధిన మొత్తాల్లో చెల్లింపులు. విచిత్రమైన వైఖరితో సర్కారు పనిచేస్తోంది.

**కడిగి పారేసిన కాగ్ :**

రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు, వాటి ఫలితాలపై కాగ్ కడిగి పారేసింది. ప్రజాధనం దుర్వినియోగంపై కూడా ప్రభుత్వానికి కీలెరిగి వాత పెట్టినట్లుగానే వ్యాఖ్యానించింది. 2015-16 సం॥లో చేసిన తనిఖీలు, వాటిల్లో వెలువడిన ఫలితాలను కాగ్ బట్టబయలు చేసింది. దీనిని ప్రభుత్వం ఎంతగా సమర్థించుకోవాలని చూసినా సాధ్యం కావడంలేదు. రాజధాని నిర్మాణం కోసం కేంద్రం ఇచ్చిన నిధులను కూడా ఖర్చు చేయలేని నిస్సహాయ స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండటాన్ని

కాగ్ ఎత్తి చూపింది. రాజధాని ప్రాంతంలో భూమిలేని పేద కుటుంబాలకు ఇచ్చే పింఛన్ల చెల్లింపుల్లోనూ కోతవేయాన్ని ఎత్తి చూపించింది. కేంద్రానికి ఇచ్చిన నివేదిక తప్పులతడకగా ఉందని కూడా కాగ్ పేర్కొంది. మూడు లక్షల వృద్ధుల పింఛన్లు కోతవేయడం విచిత్రమైన పరిస్థితి. అబ్కారీ అక్రమాల విషయంలోనూ కాగ్ నిప్పులు చెరిగింది. లైసెన్సుల రుసుం, పర్మిట్ గది లైసెన్సుల్లో అవకతవకలు ఉన్నాయని, అంతర్గత తనిఖీ విభాగంలేదని తప్పు బట్టింది. దయనీయ స్థితిలో బిసీ గురుకులాలు ఉన్నాయని పేర్కొంది. ఆయా గురుకులాల్లో కనీస వసతులు లేకుండా పోయాయని, మరుగు దొడ్లు లేవని, తరగతి గదుల కొరత వేధిస్తోందని కాగ్ పేర్కొంది. ప్రభుత్వం చేపట్టే వివిధ పథకాల అమలులో వైఫల్యాలను కాగ్ తూర్పారపట్టింది. మా ఇంటి మహాలక్ష్మికి తిలోదకాలు ఇచ్చిన వైనాన్ని ఎండగట్టింది. పేదల గృహనిర్మాణంపై వేర్వేరు లెక్కలపై అభ్యంతరాలు పీడి ఖాతాల్లో ఇళ్ల నిధులు రూ. 2016 కోట్లు మిగులు ఏమిటని ప్రశ్న. లక్ష్యానికి దూరంగా అన్న అమృత హస్తం. బాలికా సంరక్షణ పథకం ఎల్ఐసికి ప్రీమియం చెల్లించలేదని అక్షింతలు. ఆర్ఐడిఎఫ్ నిధి వ్యయంలో నత్తనడకపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇలాంటివే అనేక అంశాలను కాగ్ ఎత్తిచూపింది. ప్రభుత్వ పనితీరును, నిధుల దుర్వినియోగాన్ని కడిగిపారేసింది.

మొత్తంమీద ప్రస్తుత సర్కారు చెప్పుకునే గొప్పలకు కాగ్ అడ్డుకట్ట వేసిందనే చెప్పాలి. దీర్ఘకాలికంగా ఉపాధ్యాయ ఖాళీల భర్తీ చేయకపోవడం, ఎయిడెడ్ పోస్టులు, జీతాలు చెల్లింపుల అంశంలో ఎక్కడా ప్రభుత్వం దృష్టిసారించిన సందర్భంలేదు. విద్యా వ్యవస్థను నాశనం చేసే దిశగానే సర్కారు తీసుకునే నిర్ణయాలు వుంటున్నాయి. ప్రజాధనాన్ని దుర్వినియోగం నిలిపివేస్తే విద్యా వ్యవస్థకు నిధుల కొరత లేకుండా పోతుంది. ఈ దిశగా ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే బాగుంటుంది. ☯


**ఐక్య ఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు**

| | | |
|---|---|---|
| విడి పత్రిక | - | ₹ 15.00 |
| సంవత్సరం చందా | - | ₹ 150.00 |
| అర్ధ దశాబ్ది (5 సం။లు) | - | ₹ 650.00 |
| దశాబ్ది చందా (10 సం။లు) | - | ₹ 1250.00 |

**ఐక్య ఉపాధ్యాయలో ప్రకటనల రేట్లు**

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | - | ₹ 30,000 |
| 2వ కవర్ పేజీ (కలర్) | - | ₹ 20,000 |
| 3వ కవర్ పేజీ (కలర్) | - | ₹ 20,000 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | - | ₹ 10,000 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్)ఆప్షనల్ | - | ₹ 11,000 |


**కవిత**

## శ్రీశ్రీ దారిలో...

- సిహెచ్.శ్రీహరి, నెల్లూరు

కవితా ప్రస్థానంలో మహాప్రస్థానం ఒక మలుపు
పీడిత జన బాహుళ్యానికి శ్రీశ్రీ మేలుకొలుపు

ఆలోచనల్లో, అభివ్యక్తిలో నేటికీ శ్రీశ్రీ కవితాధార
కవితోత్పత్తికి ఆయనే అందించాడు పలుగూ పార

ఆధునిక కవిత్వానికి శ్రీశ్రీయే సాంకేతిక పునాది
భగ్న సమాజానికి శ్రీశ్రీయే సృజనాత్మక ఉగాది

------

సాంస్కృతిక వలసవాదం నుండి
పరాధీనత నుండి పర్యావరణ విధ్వంసం నుండి
సామూహిక ఉన్మాదం నుండి
వికృత వ్యక్తిగత తర్కం నుండి
ఆధిపత్యం నుండి, అంతరాల నుండి
వినిమయ సాలెగూడు నుండి
ఎటువెళ్ళాలో తెలిసి సమాజానికి
ఇదుగో, శ్రీశ్రీ దారి చేశాడు
పదండి నడుద్దాం!
సృజనాత్మక పునర్నిర్మాణం వైపుకు
సమిష్టి సమన్వయం వైపుకు
సామాజిక విప్లవాల వైపుకు
పదండి నడుద్దాం!
నడుస్తూ వెడల్పు చేద్దాం!!

(ఏప్రిల్ 30 శ్రీశ్రీ జయంతి)

## మే డే

- వివిఎస్ఎన్ మూర్తి, ఉండవెల్లి

నేడే ... మే డే!
ఇక నింగి నేల ఆడి పాడే!!
ఊరు వాడ అంతా కదిలే!
ఇక ఆశ శ్వాస కలిసి నడిచే!!
మనసు మమత మనిషై మురిసే!
ఇక రేయి పగలు అంతా వెలుగే!!
పుడమి ఒడిలో...
ప్రభవించెను... ఎర్రని పూలెన్నో...
ఆ పరిమళాలలో ... ఆ గుబాళింపులలో...
కదులుస్తూ.. చైతన్యపు దీప్తివై నేడే!!
తూరుపు కొండలపై....
ఉదయించెను.... ఒక అభ్యుదయం...
ఆ వెలుగుల్లో .... ఆ దారుల్లో
కలిసి రా .... పోరాటపు స్ఫూర్తివై ఈనాడే!!
అవని శిఖలో...
అమరెను... ఒక ఎర్రబావుటా...
ఆ రెపరెపలలో.... ఆ గలగలలలో
ఎగసి రా... ఉద్యమ కెరటమై నేడే!!
విశ్వయవనికపై...
గొంతెత్తినది.... ఒక ప్రజాగళం...
ఆ దురువుల్లో.... ఆ ఎర్రాని పొద్దుపొడుపుల్లో....
వినిపించగ రా... పతాక గీతమొకటి ఈనాడే!!

# మేధావులు ప్రశ్నించాలి!!





**ప్రొ॥ కె.నాగేశ్వర్**

యుటియఫ్ ఉద్యమ నిర్మాత, ఎస్‌టిఎఫ్‌ఐ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి దాచూరి రామిరెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా మే 2వ తేదీన ప్రకాశం జిల్లా సింగరాయ కొండలో రాష్ట్రస్థాయి స్మారకోపన్యాసం సభ యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. యుటియఫ్ ప్రకాశం జిల్లా ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి ఆహ్వానంతో సభ ప్రారంభమయ్యింది. తొలుత దాచూరి చిత్రపటానికి విశపు బాలసుబ్రహ్మణ్యం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రొ॥ కె.నాగేశ్వర్ స్మారకోపన్యాసం చేశారు. సమాజంలో ఆధిపత్య ధోరణులను మేధావులు ప్రశ్నించాలని అలా ప్రశ్నించేవారిని ప్రజలు గౌరవిస్తారని, వారే పౌర సమాజాన్ని కదిలించగలరని అన్నారు.

రామిరెడ్డి లాంటి వ్యక్తులు సమాజం అభివృద్ధి, సమాన హక్కుల కోసం పోరాడారని, వారి ఆశయాలను నేటితరం అనుసరించాలని అన్నారు. సమాజంలో అనేక భావాల సంఘర్షణ అభివృద్ధికి తోడ్పడుతుంది. శాస్త్రానికి పునాది ప్రశ్నించడమే చరిత్రలో పాలకులు సోక్రటీస్, సిసిరో, గెలీలియో లాంటి వారిని ప్రశ్నించినందుకే శిక్షలు వేశారు. వారి త్యాగాలు కృషి సమాజానికి ఎంతో ఉపయోగపడ్డాయి.

రామిరెడ్డి అన్యాయాన్ని అవినీతిని ప్రశ్నించారు. జీవితంలో చివరి నిమిషంవరకు సమాజంకోసం, ఇతరులకోసం పని చేశారు. రామిరెడ్డి ఆలోచనలవైపు సమాజాన్ని నడపాలని పిలుపునిచ్చారు.

నేటి పాలకులు ప్రశ్నిస్తే జాతి వ్యతిరేకులుగా ముద్రవేస్తున్నారు. జాతీయతకు క్రొత్త బాష్యాలు చెబుతున్నారు. ఆహారం అలవాట్లు, కట్టుకునే దుస్తులు ఎలా ఉండాలో శాసిస్తున్నారు. అనేక భాషలు, కులాలు, మతాలు, సంస్కృతులు ఉన్న మన దేశ ప్రజలు స్వాతంత్ర్య ఉద్యమంలో ఒకే జాతిగా పోరాడారు. కాని నేడు భాషలు, ప్రాంతాలు, కులాలు, మతాలవారీగా విడగొట్టే ఉద్యమాలు ముందుకు వస్తున్నాయి. ప్రజాస్వామిక హక్కులపై దాడులు, సోషల్ మీడియాపై ఆంక్షలు మనం చూస్తున్నాం. శాసన సభ, పార్లమెంట్ లాంటి ఉన్నత ప్రజాస్వామ్య వేదికలు ప్రాధాన్యత కోల్పుతున్నాయి.

రాష్ట్రాల హక్కులు హరించబడి అధికార కేంద్రీకరణ పెరుగు తోంది. జిఎస్‌టి చట్టం, దేశమంతటా ఒకే సిలబస్, ఒకే పరీక్షలు దేశమంతా ఒకేసారి ఎన్నికలు మీద మేధావులంతా చర్చించాలన్నారు.

దాచూరి సామాజిక స్పృహతో పనిచేశారు. వారి ఆలోచనలే మనల్ని ఐక్యం చేశాయి. వారు చూపిన మార్గం మనం పయనించాలి. మంచి భావాలు మీద కూడ మనం శ్రద్ధచూపాలి. అనేక భావాలు సమాజం మీద ప్రభావం చూపుతున్నాయి. యుటియఫ్ కార్యకర్తలు అవన్నీ చర్చించాలి. ప్రశ్నించాలి. అదే రామిరెడ్డికిచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.

పిడిఎఫ్ గ్రూప్ లీడర్ విశపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యుటియఫ్ లాంటి బలమైన సంస్థను నిర్మించిన రామిరెడ్డి మార్గంలో అందరం నడవాలన్నారు. రామిరెడ్డి మంచి స్నేహశీలి, వ్యూహకర్త, సభలు నిర్వహించడమేకాదు గొప్ప పోరాటాలు నడిపిన వ్యక్తి. ప్రభుత్వ పాఠశాలలు ఎలా నిలబెట్టుకోవాలో ఆచరణలో చేసి చూపించిన వ్యక్తి. ఉపాధ్యాయునిగా పనిచేసిన గ్రామంలో పేద, దళిత వర్గాల పిల్లలకు చదువు చెప్పడమేకాదు, పెద్దలకు రాత్రి బడులు నిర్వహించి వారిలో చైతన్యం కల్గించి వారిలో పోరాట స్ఫూర్తిని రగిలించారు. గ్రామ పెత్తం దార్లను ఎదిరించి వారి హక్కుల్ని కాపాడుకొనేలా చేశారు. రామిరెడ్డి నిర్మించిన సంఘాన్ని సామాజిక స్పృహతో నడపాలన్నారు.

రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జననం– మరణం మధ్య జనంకోసం బ్రతికిన వారు రామిరెడ్డి అని అన్నారు.

మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ సమాజంలో సమానత్వం కోసం, ఉపాధ్యాయుల కోసం పనిచేసిన రామిరెడ్డి చరిత్రలో నిలిచిపోయాడన్నారు.

ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ రామిరెడ్డి నిజాయితీ, నిరాడంబరత కలిగిన నాయకుడని కార్యకర్తల్ని తయారు చేసి, పనిలో ప్రోత్సహించే వారని అన్నారు.

ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ విద్యా రంగానికి ఎంతో సేవ చేశారని, ఉపాధ్యాయ ఉద్యమాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్ళిన వ్యక్తి అని కొనియాడారు.

ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ రామిరెడ్డి స్ఫూర్తితో పని చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమాల్లో ఉద్యమ స్ఫూర్తి కల్గించిన వ్యక్తి రామిరెడ్డి అని, నేటి సామాజిక, రాజకీయ పరిణామాల్లో వారి ఆశయాలను స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని అన్నారు. అనంతరం తక్షణ సమస్యలు, విద్యాశాఖమంత్రితో జరిగిన చర్చలు వివరించారు.

రామిరెడ్డి గారి వ్యక్తిగత వైద్యులు హరిబాబు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వరరెడ్డి, ప్రగతి తదితరులు మాట్లాడి నివాళు లర్పించారు.

ఈ సభలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహుడు, సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, కోశాధికారి కె.సంజీవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు ఎస్.కె. సాబ్జీ, బి.శ్రీదేవి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల నుండి బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 1500మందిపైగా ఉపాధ్యాయులు ఈ సభలో పాల్గొన్నారు. ప్రకాశం జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు వందన సమర్పణతో సభ ముగిసింది. చక్కని ఏర్పాట్లతో సభ నిర్వహించిన సింగరాయకొండ మండల శాఖ, ప్రకాశం జిల్లా శాఖలకు అభినందనలు.

# ఆన్‌లైన్‌లో మెడికల్ రీయింబర్స్‌మెంట్ ప్రతిపాదనలు పంపే విధానం

బి.వి.ప్రసాద్
ఎటపాక (మం), తూ॥గో॥

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలుచేస్తున్న E-Office సాంకేతిక విధానాన్ని విద్యాశాఖలో అమలులో భాగంగా మెడికల్ రీయింబర్ మెంట్ మంజూరుకొరకు ఆన్ లైన్ ద్వారానే దరఖాస్తుచేయాలని పాఠశాల విద్యాసంచాలకులు ఆర్.సి.నెం.222/ ఎంబి/ఆన్‌లైన్/2017 తేదీ: 31.01.2017 ద్వారా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. 2017 ఫిబ్రవరి 1 తర్వాత ఆసుపత్రినుంచి డిశ్చార్జి అయిన వైద్యఖర్చు రూ.50,000/- పై బడిన ఉపాధ్యాయులందరూ విద్యాశాఖ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేయాలి. దరఖాస్తు చేసేవిధానాన్ని క్లుప్తంగా తెలుసుకుందాం.

ముందుగా మన మెడికల్ రీయింబర్స్‌మెంట్ కు సంబంధించిన డిశ్చార్జి సమ్మరీ, ఎమర్జన్సీ సర్టిఫికెట్, ఎసెన్సియాలిటీ సర్టిఫికెట్ మరియు డిపెండెంట్ సర్టిఫికెట్ పిడిఎఫ్ ఫార్మాట్‌లో 6కెబి నుంచి 1ఎంబి సైజులోపు ఉండేటట్లు స్కాన్ చేసుకొని సేవ్‌చేసి పెట్టుకోవాలి.ఇప్పుడు పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్ www.cse. ap.gov.inను ఓపెన్ చేయాలి. స్క్రీన్ పై ఎడమవైపున ఉన్న లింక్స్‌లో E-Officeపై మౌస్‌ను తీసుకొనరాగానే కుడివైపు Medical Reimbursment approvals మరియు NOC రెండు ఐకాన్స్ కనిపి స్తాయి. దీనిలో మనం Medical Reimbursment approvals పై క్లిక్ చేయాలి.వెంటనే స్క్రీన్ పై ఒక డైలాగ్ బాక్స్ వస్తుంది.





ఇందులో యూజర్ నేమ్ మరియు పాస్‌వర్డ్‌ను మరియు క్యాప్చా కోడ్‌ను ఎంటర్ చేసి సబ్‌మిట్ చేయాలి. యూజర్ నేమ్ అంటే సదరు ఉపాధ్యాయుడు ఏ పాఠశాలలో పనిచేస్తున్నాడో ఆపాఠశాల యొక్క యు-డైస్‌కోడ్, పాస్‌వర్డ్ (Admin@2816, పాఠశాల యు-డైస్ కోడ్‌లోని మొదటి నాలుగంకెలు). వెంటనే ఆ పాఠశాల పేజీ ఓపెన్ అవుతుంది.దీనిలో మెడికల్ రీయంబర్స్ మెంట్‌ను సెలెక్ట్ చేసుకోవాలి. ఎంప్లాయిటైప్ దగ్గర ఇన్‌సర్వీస్ లేదా పెన్షనర్ ఏదయితే అది సెలెక్ట్‌చేసుకోవాలి.వెంటనే స్క్రీన్‌పై ఎంప్లాయినేమ్ అని వస్తుంది. అక్కడ ఉన్న సెలెక్ట్ పై క్లిక్ చేయగానే ఆపాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరిపేర్లు డిస్‌ప్లే అవుతాయి. ఏ ఉపాధ్యాయుడు మెడికల్ రీయింబర్స్‌మెంట్ దరఖాస్తుచేస్తున్నారో ఆ ఉపాధ్యాయుని పేరు సెలక్ట్ చేసుకోవాలి. వెంటనే స్క్రీన్‌పై క్లైయిమ్ ఫాం వస్తుంది.



Employee Name: S.P.MANOHARA KUMAR

*All Fields Are Mandatory

| | | | |
|---|---|---|---|
| **School Details** | | | |
| District Name | Krishna | Mandal Name | VIJAYAWADA RURAL |
| Village Name | NUNNA | School Name | 28161601308-ZPHS NUNNA |
| **Personal Details** | | | |
| Treasury Code | 0519747 | Name of the Employee | S.RMANOHARA KUMAR |
| Gender | Male | Date Of Birth (DD/MM/YYYY) | 31/08/1971 |
| Designation | --Select-- | Mobile Number | 9490762412 |
| Aadhaar Number | 882308860261 | ATO/STO/PAO Name | |
| **Employee Address Details** | | | |
| House Number | | Street Name | |
| District Name | --Select-- | Mandal Name | --Select-- |



| | | | |
|---|---|---|---|
| Village Name | --Select-- | Pincode | |
| **Patient Details** | | | |
| Relationship with Employee | --Select-- | Name of the Patient | |
| Nature of Disease/Illness/Treatment | | InPatient Number | |
| Date of Admission (DD/MM/YYYY) | | Date of Discharge (DD/MM/YYYY) | |
| In case of death, during the treatment | --Select-- | Total Amount claimed(Rs.) | |
| **Hospital details** | | | |
| Hospital District Name | --Select-- | Hospital Names | --Select-- |
| Date Of recognition from(DD/MM/YYYY) | | Date Of recognition to(DD/MM/YYYY) | |
| **Documents (Proof in support of claim)** | | | |
| Bill number | | Bill date (DD/MM/YYYY) | DD/MM/YYYY |
| Discharge summary PDF (PDF SIZE 6KB to 1MB) | Choose File No file chosen | Essentiality Certificate PDF (PDF SIZE 6KB to 1MB) | Choose File No file chosen |
| Emergency Certificate PDF (PDF SIZE 6KB to 1MB) | Choose File No file chosen | Dependent Certificate PDF (PDF SIZE 6KB to 1MB) | Choose File No file chosen |

Submit

అందులో ఉపాధ్యాయుని పేరు, ఎంప్లాయి ఐడి, ఆధార్ నెంబరు, పుట్టినతేదీ, మొబైల్ నెంబర్ డీఫాల్ట్ గా ఉంటాయి.వీటిలో మొబైల్ నెంబర్‌ను మనం కావాలంటే మార్చుకోవచ్చు.మిగిలినవాటిని మనం ఎడిట్ చేయలేము. క్లైయింఫారంలో School Detalis, Personal Details, Employee Address, Patient Details, Hospital Details ను పూర్తిచేసి Proof in Support of Claim Documents Upload చేయాలి. Documents లో బిల్ నెం. తేదీ లను పూర్తిచచేసి డిశ్చార్జి సమ్మరీ, ఎమర్జన్సీ సర్టిఫికెట్, ఎసెన్సియాలిటీ సర్టిఫికెట్ మరియు డిపెండెంట్ సర్టిఫికెట్‌లను Upload చేయాలి. మన వివరాలు అన్నీ సక్రమంగా ఉన్నాయనిమరొక్కసారి చెక్ చేసుకొన్న అనంతరం సబ్‌మిట్ చేయాలి. వెంటనే Employee Cliam Details Inserted Succesfully అని స్క్రీన్ పై క్లైయిఫారంతో సహా వస్తుంది.



దీనిని (ఆన్‌లైన్ అప్లికేషన్ ను) ప్రింట్ తీసుకొని దానిని మన డిడివో గారి ద్వారా మెడికల్ రీయంబర్స్ క్లైయిం దరఖాస్తుకు జతచేసి కమీషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, ఇబ్రహీంపట్నం, ఆంధ్రప్రదేశ్, వారికి పంపించాలి.

ఏదైనా కొత్తవిధానం అమలులోకి తెస్తే మనం చేసే ప్రోసెస్ మరింత సరలీకరణ విధానంతో పాటు తక్కువ సమయంలో క్లైయిం వచ్చేట్లు ఉండాలి.కానీ పాతపద్ధతిలో వలె ఒక ఒరిజినల్ మెడికల్‌రీయింబర్స్ మెంట్ సెట్ మరియు 2 సెట్ల జిరాక్స్ సెట్లను ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రింట్‌ను జతచేసి పంపుకోవడం వలన ఆన్‌లైన్ విధానం వలన ప్రోసెస్ మరింతగా పెరుగుతుంది. దీనిని మరింత సరళీకరణం చేసి పూర్తి స్థాయిలో ఈ-ఆఫీస్ విధానంలో పేపర్‌లెస్‌గా ప్రాసెస్ అయితే సమయం ఆదా అవుతుంది మరియు సరళీకరణ విధానంలో అందరికీ ఉపయోగపడుతుంది. ఆదిశగా మెడికల్ రీయంబర్స్‌మెంట్‌ను తక్కువ సమయంలో మంజూరయ్యేట్లుగా విధానాన్ని మరింత సరళీకృతం చేయాలి.

# ఎయిడెడ్, మోడల్ స్కూల్ టీచర్స్ వేతనాలు చెల్లించాలి

## విద్యాశాఖ డైరెక్టరేట్ ఎదుట యుటియఫ్-ఏపిఎంఎస్‌టిఎఫ్ ధర్నా






రాష్ట్రంలోని ఎయిడెడ్, మోడల్ స్కూల్ టీచర్ల వేతనాలు, బకాయిలు చెల్లించాలని ఏప్రిల్ 12న ఇబ్రహీంపట్నంలోని విద్యాశాఖ డైరెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయుల ధర్నా నిర్వహించారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు ధర్నాను ప్రారంభించి మాట్లాడుతూ ఎయిడెడ్ టీచర్లకు డిసెంబర్ నుండి జీతాలు చెల్లించలేదని, సంII నుండి అరియర్స్ బకాయిలు అలాగే ఉన్నాయని విమర్శించారు. 31 కోట్లు జీతాలకు బడ్జెట్ విడుదల చేసినట్లు ఉత్తర్వులు ఇచ్చి మార్చి 31 నాటికి చెల్లించకపోవడం శోచనీయమని అన్నారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ఎయిడెడ్ టీచర్ల పట్ల ప్రభుత్వం వివక్షత చూపుతోందని అన్నారు. యేళ్ళతరబడి ప్రమోషన్స్ లేవని, ఖాళీ పోస్టుల భర్తీ చేయడంలేదని విమర్శించారు. ఇతర ఉద్యోగుల్లాగా హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని, జిపిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతినెలా 1వ తేదీన జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి లేదా ఎయిడెడ్ పాఠశాలల్ని ప్రభుత్వ పాఠశాలలుగా మార్చాలని డిమాండ్ చేశారు.

ఏపిఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్.బోసుబాబు మాట్లాడుతూ గత రెండు నెలలుగా మోడల్ పాఠశాలల టీచర్లకు జీతాలు చెల్లించ లేదని, పిఆర్‌సి ఉత్తర్వులు ఇచ్చినా అమలు కాలేదని, విద్యాశాఖ ప్రతిపాదించిన 164 కోట్లు బడ్జెట్ ముఖ్యమంత్రి ఆమోదించి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఏపిఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.మురళిమోహన్ మాట్లాడుతూ ఉన్నత ఆశయంతో ఏర్పాటుచేసి మోడల్ స్కూల్స్‌లో జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని అన్నారు. మోడల్ స్కూలు టీచర్స్‌కు హెల్త్‌కార్డులు, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

### ఉపాధ్యాయుల ర్యాలీ - భిక్షాటన

ప్రభుత్వ జిఓలు, పథకాలు అమలు జరపడంలో ఎయిడెడ్, మోడల్ స్కూల్సు పట్ల ప్రభుత్వం వివక్షత చూపుతోందని, ఎమ్మెల్యేల జీతాలు పెంచుకున్న ప్రభుత్వం ఉపాధ్యాయులకు "జీతాలు చెల్లించలేని ప్రభుత్వం సిగ్గు సిగ్గు" అంటూ నినాదాలు చేస్తూ ఉపాధ్యాయులు ఇబ్రహీంపట్నం రింగ్‌రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు.

జీతాలు చెల్లించనందుకు నిరసనగా భిక్షాటన చేపట్టారు. మండు టెండల్లో సైతం ఉపాధ్యాయులర్యాలీ, ధర్నాలో పాల్గొని నిరసన తెలిపారు. ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటని ప్రజలు చర్చించుకున్నారు.

ఈ కార్యక్రమంలో 13 జిల్లాలనుండి ఎయిడెడ్, మోడల్ స్కూలు టీచర్స్ పెద్ద సంఖ్యలో హాజరైనారు. యుటియఫ్, ఏపిఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులతోపాటు యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి, కార్యదర్శి ఎస్‌కె సాబ్జీ, కృష్ణ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్‌పి మనోహర్‌కుమార్, కె.ఎ.ఉమామహేశ్వర రావులతో పాటు ఏపిఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు సుబ్బారావు, రమణ, కోటేశ్వరరావులతోపాటు మహిళా టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం యుటియఫ్ మండల శాఖ ధర్నా ఏర్పాటు చేసింది. ☯





# ఫ్యాప్టో - జాక్టో ఆధ్వర్యంలో
# ఎస్ఎస్సి స్పాట్ బహిష్కరణ

విద్యాశాఖ అధికారుల ఏకపక్ష విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాలు ఏకత్రాటిమీదికి వచ్చాయి. మార్చి 28వ తేదీ విద్యాశాఖ డైరెక్టర్ ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో రేషనలైజేషన్, బదిలీలపై చర్చలు జరిగాయి. విద్యాశాఖ యిచ్చిన డ్రాఫ్టుపై అన్ని సంఘాలు ఒకే అభిప్రాయం చెప్పాయి.



పి. బాబురెడ్డి
ఫ్యాప్టో చైర్మన్

గతంలో జరిగిన వెబ్‌కౌన్సిలింగ్ వలన టీచర్లు తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొన్నారు. నెట్ సెంటర్లపై ఆధారపడి కోరుకున్న పాఠశాలలు రాకుండా పోయేపరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా ఎస్‌జిటిలు వేలాది పోస్టులకు ఆప్షన్ ఇవ్వడంలో చాలా గందరగోళం ఏర్పడింది. అందువలన వెబ్‌కౌన్సిలింగ్ రద్దు చేయాలన్నారు.

రెండవ ముఖ్యమైన అంశం ఫెర్‌ఫార్మెన్స్ పాయింట్లు అశాస్త్రీయమైనవి. ఇవి ఉపాధ్యాయులు ప్రోత్సహించకపోగా నష్టం కలుగచేస్తున్నాయి. సీనియార్టీకి పాయింట్స్ తీసేయడం సరైందికాదు. గతంలో ఉన్న ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్లు ఉంచి, ఫెరఫార్మెన్స్, మైనస్‌పాయింట్లు తొలగించాలని సూచించాయి.

తప్పనిసరి బదిలీకి ఇప్పటివరకు 8 సం॥ల సర్వీసును తొలగించడం సరైంది కాదన్నారు. ఎవరితో చర్చించకుండా ఉన్న సౌకర్యాన్ని తొలగించి 6 లేదా 5 సం॥ల సర్వీసుకి బదిలీ అని ప్రతిపాదనలు టీచర్లలోకి చర్చకి పెట్టడం టీచర్ల మధ్య విభేదాలు సృష్టించడానికేనా అనేది గ్రహించాలి. ఆగస్టు 31వ తేదీన కట్ ఆఫ్ డేట్‌ను తీసుకుంటే అందరికీ మంచి అవకాశాలున్నప్పటికి ఉపాధ్యాయుల్ని పక్కదోవ పెట్టించడమే అధికారులు ఉద్దేశ్యంగా ఉంది.

రేషనలైజేషన్ పేరుతో గత సంవత్సరం కొన్ని పాఠశాలలు మూసివేశారు. 3886 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు పెట్టారు. అందుకు 1800పైగా పాఠశాలల్లో విద్యార్థులు తగ్గారని అవికూడ విఫలమయినాయని ప్రకటిస్తున్నారు. ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు, ప్రత్యేక నిధులు, ఇంగ్లీషు బోధనకు చర్యలు చేపడతామని ప్రకటించి ఏవి అమలు చేయలేదు. విలీనం అయిన పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు కొనసాగుతున్నారా? లేదా? అనేది కూడ పరిశీలించలేదు.

ఈ సంవత్సరంలో 6186 ప్రాథమిక పాఠశాలలు 2384, యుపి పాఠశాలలు 528 హైస్కూల్సు మూత లేదా మెర్జింగ్ చేయాలని ప్రతిపాదించారు. వేలాది టీచర్ పోస్టులు సర్‌ప్లస్ కాబోతున్నాయి. మరోవైపు సిసిఇ బోధనాపద్ధతికను గుణంగా పోస్టులు లేవు. అందుకే ఫ్యాప్టో చర్చించి ఏ ఒక్క పాఠశాల మూతవేయడాన్ని అంగీకరించేది లేదని ప్రాథమిక పాఠశాలలు 1:20, ఉన్నత పాఠశాలలు 1:30, 40 మందికి సెక్షన్ ఏర్పాటు చేసి టీచర్స్‌ని కేటాయించాలని ప్రతిపాదించింది.

ఉపాధ్యాయ సంఘాల సూచనలతో కలిపిన ప్రతిపాదనలు మార్చి 31 నాటికి ప్రభుత్వానికి పంపుతామని హామీ ఇచ్చారు. ఏప్రిల్ 7వ తేదీ కూడ పంపకపోవడంతో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా స్పాట్ బహిష్కరించి నిరసన తెలపాలని ఫ్యాప్టో-జాక్టో ఉపాధ్యాయ సంఘాలన్ని నిర్ణయించాయి. వైఎస్ఆర్‌టిఎఫ్ ఇతర సంఘాలు మద్ధతు తెలిపాయి.

ఏప్రిల్ 11వ తేదీ అన్ని జిల్లాలలో విజయవంతంగా స్పాట్ బహిష్కరణ జరిగింది. తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాల్లో అరెస్టులు జరిగాయి. అయినా బహిష్కరణ 90% జరిగింది.

స్పాట్ బహిష్కరణకు సహకరించిన ఉపాధ్యాయులు ప్రభుత్వ విధానాన్ని ఖండించారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరుపుతామని విద్యాశాఖ మంత్రి ప్రకటించారు.

విద్యాశాఖమంత్రి 27వ తేదీన సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి వారు హాజరు కాలేదు. అధికారులు చర్చలు జరిపినప్పటికి సమస్యలు పరిష్కారం కాలేదు. మంత్రి నిర్లక్ష్య వైఖరిని అన్ని సంఘాలు ఖండించాయి. 3వ తేదీ విద్యాశాఖ డైరెక్టరేట్ వద్ద 10వేలమందితో ముట్టడి చేయాలని ఫ్యాప్టో-జాక్టో నిర్ణయించాయి.



# కెజిబివి పాఠశాలల సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించండి



యుటియఫ్ అనుబంధ సంఘం కెజిబివి టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కెజిబివి టీచర్లు, ఎస్ఓల రాష్ట్రస్థాయి సమావేశం ఏప్రిల్ 30న యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో కెజిబివి రాష్ట్ర నాయకులు కె.రత్న మాలినీదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి. నాగేశ్వరరావు, కెజిబివి టీచర్సు ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.విజయగౌరి, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు, ఎస్ఎస్ఏ ఉద్యోగుల రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి.కాంతారావు, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.అప్పలసూరి పాల్గొని మాట్లాడారు.

సందర్భంగా విజయగౌరి మాట్లాడుతూ పాలకులు కెజిబివి కాంట్రాక్టు ఉద్యోగులను మోసం చేశారని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నేటి ప్రభుత్వం నిలుపుకోలేదని అన్నారు. కెజిబివి టీచర్లతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని, వేతనాలు పెంపు చేయడం లేదని, ఉద్యోగ భద్రత కల్పించడం లేదని దుయ్యబట్టారు.

మహిళలుగా ప్రత్యేక సమస్యలు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎమ్మెల్సీ నాగేశ్వరరావు అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని, ఆ పోరాటంలో మా సహకారం అందిస్తామని తెలిపారు.

అనంతరం సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ 10 తీర్మానాలను సమావేశంలో ప్రవేశ పెట్టారు.

1. వేతనంతో కూడిన ప్రసూతి సెలవును కెజిబివి స్టాఫ్‌కి వెంటనే మంజూరు చేయాలి.
2. సుప్రీంకోర్టు తీర్పు ప్రాప్తికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.
3. కెజిబివిల్లో పనిచేసే టీచింగ్ మరియు నాన్-టీచింగ్ అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి.
4. పని ఒత్తిడి, పనిగంటలు తగ్గించాలి.
5. ఫర్‌ఫార్మెన్స్ ఇండికేటర్స్‌ని తీసేవేయాలి. బదిలీలకి, రెన్యువల్స్‌కి వాటిని లింక్ చెయ్యరాదు.
6. ప్రతీ కెజిబివికి ఒక వార్డెన్ పోస్టుని మంజూరు చేయాలి.
7. పిఇటిలకు మిగిలిన సిఆర్టిఇలకు ఉన్న వేతన వ్యత్యాసాలను తగ్గించాలి.
8. రాష్ట్రంలో అన్ని కెజిబివిల్లోనూ ఇంటర్మీడియట్‌ని ప్రవేశపెట్టాలి.
9. కెజిబివిల్లో పనిచేసే సిబ్బంది అందరికీ పిఎఫ్ మరియు హెల్త్‌కార్డ్స్ సౌకర్యాన్ని తక్షణమే కల్పించాలి.
10. కాంట్రాక్ట్ ఉద్యోగులకు 50% వేతనాలు పెంచుతామన్న ప్రకటనను కెజిబివి ఉద్యోగులకు కూడా కల్పించాలి.
11. సిసిఇ విధానం రద్దు చేయాలి.
12. 6వ తరగతి నుండి మాత్రమే ఇంగ్లీషు మీడియంను పెట్టాలి.

**భవిష్యత్ కార్యాచరణ :**

1. ముఖ్యమంత్రి గారికి ఇ-మెయిల్ క్యాంపెయిన్
2. మే రెండవ వారంలో ఎస్‌పిడి కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్షలు.

ఈ సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి, శ్రీకాకుళం కెజిబివి టీచర్స్ ఫెడరేషన్ జిల్లా గౌర వాధ్యక్షులు ఎం.వాగ్దేవి, యుటియఫ్ నాయకులు భగీరథి, బేగం, శాంతి, కెజిబివి ఎస్ఓలు, సిఆర్‌టిలు పాల్గొన్నారు. సమావేశానంతరం రాష్ట్ర నూతన కమిటీ గౌరవాధ్యక్షులు కె.విజయగౌరి, అధ్యక్షులు ఎం.శాంతి ప్రియదర్శిని, ప్రధానకార్యదర్శి కె.రత్నమాలినీదేవి, సహాధ్యక్షులు లక్ష్మి, వాసంతి (శ్రీకాకుళం), కోశాధికారి సుజాత, నాగరత్నం (కర్నూలు), కమిటీ సభ్యులు శారత (శ్రీకాకుళం), కె.రమాదేవి (విజయనగరం), చిన్నాదేవి(ప్రకాశం), లలిత, శోభ (అనంతపురం), చైతన్య, అపర్ణ, వెంకటలక్ష్మి (కృష్ణా), షేక్ అషరఫ్ (గుంటూరు) ఎన్నుకున్నారు.



## పిడిఎఫ్, యుటియఫ్, ఎంఎస్‌టిఎఫ్ నాయకత్వం ప్రాతినిధ్యం వివరాలు

ఏప్రిల్ 13న పిడిఎఫ్ ఎమ్మెల్సీలు బొడ్డు నాగేశ్వరరావు, యండపల్లి శ్రీనివాసులురెడ్డి, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డి, ఏ.పి.ఎం.ఎస్.టి.ఎఫ్. రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్.బోసుబాబులు సచివాలయం సంబంధిత అధికారులను కలిసి పలు విషయాలపై ప్రాతినిధ్యం చేశారు.

1. ఎయిడెడ్ టీచర్లు / లెక్చరర్స్ పెండింగ్ బిల్లులు, జీతాలు చెల్లించేందుకు అనుమతిస్తూ ఆర్థికశాఖ ఉత్తర్వులు మెమో నం.19022; తేది.11.04.2017 డిఇఓలకు అందాయి. ఈ సొమ్ముకు పాఠశాల విద్యా కమీషనర్ బడ్జెట్ డిస్ట్రిబ్యూషన్, డిటిఏకు ఆథరైజేషన్ రావాల్సి ఉంది. వరుసగా మూడు రోజులు సెలవులు అయినందున సోమ, మంగళవారంలో డిఎస్ఇ ప్రొసీడింగ్స్ రావచ్చును. అన్ని జిల్లాలో డిఇఓలకు బిల్లులు చెల్లించేందుకు తగిన ఆదేశాలు అందాయి.
2. మోడల్ స్కూల్సు నిర్వహణ బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం వైదొలగిన (గత సంవత్సరంలోనే) కారణంగా వాటి నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిఉంది. తగు ఉత్తర్వుల కోసం ఫైలు ముఖ్యమంత్రిగారికి వెళ్ళింది. ముఖ్యమంత్రి ఆమోదం పొందిన వెంటనే జీతాలు గ్రాంటు విడుదలకు తగు చర్యలు తీసుకుంటామని ఆర్థిక శాఖ కార్యదర్శి కె.సునీత హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ఫైలు ముఖ్యమంత్రి ఆమోదం కొరకు సిఎం కార్యాలయంలో వున్నది. దీనికి క్లియరెన్స్ ఇప్పించాలని సిఎం కార్యాలయం అధికారులను ఎమ్మెల్సీలు, యుటియఫ్, ఎంఎస్‌టిఎఫ్ నాయకత్వం కలిసి విజ్ఞప్తి చేయటమైనది.
3. ఎయిడెడ్ టీచర్లకు ప్రతినెలా 1వ తేదీన జీతాలు (ట్రెజరీ కంట్రోలు) తొలగింపు అన్ని జిల్లాల నుండి కేడర్ స్ట్రెంగ్త్ వివరాలు అడిగి ఉన్నారు. ఈ ప్రాసెస్ సరళతరం చేసి జూన్‌నాటికి 1వ తేదీ జీతాలు అందుకునే ఏర్పాటు చేస్తామని ఆర్థికశాఖ కార్యదర్శి ఎం.రవిచంద్ర తెలియజేశారు.
4. 2008 హామీ పత్రాలు టీచర్లకు వేతన రక్షణ ఫైలు ఫైనాన్స్‌కు వెళ్ళినది.
5. 1991-96 మధ్య చేరిన స్పెషల్ టీచర్ల సర్వీసు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్, పెన్షన్‌కు కలిపేందుకు సంబంధించిన ఫైలు ఫైనాన్స్‌కు వెళ్ళింది.
6. అర్ధజీతపు సెలవు నగదుగా మార్చుకునే సౌకర్యం కొనసాగించవలసినదిగా ప్రతిపాదనలు ఫైనాన్స్‌కు వెళ్ళి వున్నాయి.

## ఎమ్మెల్సీలతో విద్యామంత్రి విద్యాశాఖాధికారులతో జరిగిన చర్చల సారాంశం

ఎమ్మెల్సీలతో, విద్యాశాఖాధికారులతో పాఠశాల విద్యాశాఖమంత్రి ఏప్రిల్ 12న వివిధ ఉపాధ్యాయ సమస్యలపై విజయవాడలో సమావేశం జరిపి పలు అంశాలపై చర్చించారు. ఆ చర్చల సారాంశం..

1. విద్యాపాలసీ ఏర్పాటుకు కమిటీకి తక్షణం వేస్తామన్నారు.
2. బదిలీలు, రేషనలైజేషన్, సిసిఇ తదితర అంశాలపై ఏప్రిల్ 18 లేదా 19 తేదీలలో ఎమ్మెల్సీలు, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహిస్తామన్నారు. రేషనలైజేషన్‌లో సామాజిక కోణం, తదితర అంశాలను పరిగణనలోనికి తీసుకొని పాఠశాలల మూసివేతను తగ్గిస్తామన్నారు.
3. ఉమ్మడి సర్వీస్‌రూల్స్ సాధనకు సత్యన్నారాయణ గారికి పొడిగింపు ఉత్తర్వులు సిఎం గారి వద్ద ఉన్నాయి – వెంటనే సత్వర చర్యలు ద్వారా రాష్ట్రపతి ఉత్తర్వులు పొందుతామన్నారు.
4. ఎస్‌సిఇఆర్‌టి, డైట్‌ల బలోపేతానికి చర్యలు తీసుకొంటామన్నారు.
5. ఇంగ్లీషు, తెలుగు మీడియంలపై ఇద్దరు మినహా మిగిలిన అందరూ ప్రాథమిక తరగతుల్లో తెలుగు మీడియంను కొనసాగించాలని గట్టిగా చెప్పారు. తెలుగు భాషకు ప్రాధాన్యత తగ్గకుండా తల్లి దండ్రుల అభిష్టానుసారం ఇంగ్లీషు మీడియం విషయమై దృష్టి సారిస్తామని మంత్రి చెప్పారు.
6. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజులు, ఇతర అంశాలపై నియంత్రణ చర్యలు తీసుకొంటా మన్నారు. సంస్థలు వసులుచేసే ఫీజులు డిస్‌ప్లే చేయాలని పేర్కొన్నారు.

ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఆత్మహత్యలపై కమిటీ నివేదిక ఈ నెలలో సబ్‌మిట్ చేస్తారని తగు చర్యలు తీసుకొంటామన్నారు.

7. ప్రతి మూడు మాసాలకు ఎమ్మెల్సీలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో సమావేశం; ఆ రోజు తీసుకొన్న నిర్ణయాలపై తదుపరి సమావేశంలో యాక్షన్ టేకెన్ రిపోర్టు సమర్పిస్తారు.
8. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించకుండా చర్యలు చేపడతామన్నారు.
9. ఎయిడెడ్ జీతాలు, అరియర్లు, మోడల్ స్కూల్స్ టీచర్ల జీతాలు చెల్లింపు విషయమై డిఎస్‌సికి ఎండార్సు చేస్తామన్నారు.

## కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యపై వినతి పత్రం ఇచ్చిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3లక్షలమంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ అధ్యాపకుల, పార్ట్ టైం, కెజిబివి, గెస్ట్, యూనివర్శిటీ, కేంద్ర, రాష్ట్ర పథకాలలో విద్య, వైద్య రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఏవిఆర్‌ఓలు మరియు ఇతర ఉద్యోగులు దీర్ఘకాలిక సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకి పిడిఎఫ్ ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి మరియు ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు ఉద్యోగుల జెఏసి సెక్రటరీ జనరల్ ఎం.బాలకాశి వినతిపత్రం ఇవ్వటం జరిగింది.

ఉద్యోగ భద్రత, వేతనాలు పెంపు, వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, క్రమబద్ధీకరణ, సకాలంలో జీతాలు చెల్లింపులు అనేక కీలకమైన అంశాలను ముఖ్యమంత్రికి వివరించడం జరిగింది. కొన్ని సర్వశిక్షా అభియాన్, నేషనల్ హెల్త్ మిషన్, మెడికల్ హెల్త్ విభాగాల్లో 151 ప్రకారం వేతనాలు అమలు చెయ్యడం లేదని, దీనివల్ల 70వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొనివెళ్లారు. దీర్ఘకాలంగా పరిష్కారంకాని ఏవిఆర్ఏను సమస్య పరిష్కారం చేయాలని, చాలీచాలని జీతాలతో కాంట్రాక్టు ఉద్యోగులు బాధలు పడుతున్నారని, వారి సమస్యలు పరిష్కారం కోసం ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

### మున్సిపల్ మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు మంజూరుకు మార్గదర్శకాలు ఇవ్వాలి

మున్సిపల్ కార్పొరేషన్లు / మున్సిపాలిటీలలో మెడికల్ బిల్లులు స్క్రూటినీ పై తగు మార్గదర్శకాలు ఇవ్వాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ కన్న బాబుకు యుటియఫ్ విజ్ఞప్తి చేసింది. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నుండి బిల్లులు స్క్రూటినీ బాధ్యత ఎన్.టి.ఆర్. వైద్యసేవకు అప్పగించిన నేపథ్యంలో మున్సిపాలిటీ / కార్పొరేషన్ల నుండి బిల్లులు ఎవరికి ఎవరి ద్వారా పంపాలో గందరగోళం నెలకొందన్నారు. మున్సిపాలిటీ- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ - ఎన్‌టిఆర్ వైద్యసేవ ద్వారా తిరిగి అదే పద్ధతిలో క్రిందికి మంజూరు ఉత్తర్వులు పంపించాలన్నారు. ఆ మేరకు ఆదేశాలు ఇస్తామన్నారు. బిల్లులు ఆన్‌లైన్‌లో పంపించేందుకు సాఫ్ట్‌వేర్ రూపొందించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

### మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి

మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు జీతాలు, పిఆర్‌సి అరియర్లు 164.88 కోట్లు బడ్జెట్ విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ నుండి జీతాలు చెల్లించే విధంగా విధాన నిర్ణయం తీసుకోవాలని యుటియఫ్, పిడిఎఫ్ ఎమ్మెల్సీల ప్రతినిధివర్గం సిఎం కార్యాలయం & ప్రత్యేక కార్యదర్శి సతీష్ చంద్రకు, విద్యాశాఖ అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేయడమైనది. మూడు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని ముఖ్యమంత్రి క్లియరెన్స్ ఇవ్వడం జరిగింది.

### మన ఊరు - మన బడి కార్యక్రమం రద్దు చేయండి

ఏప్రిల్ 24 నుండి మే 10 వరకు ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమం చేయాలని ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఏప్రిల్ 24న విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి యుటియఫ్ విజ్ఞప్తి చేసింది. పరీక్షల అనంతరం ఇప్పిటికే ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమం చేశారని, సెలవుల్లో ఈ కార్యక్రమం చేయ మనడం ఉపయోగం లేదని, కమీషనరేట్ మరియు ఆర్‌విఎం సమన్వయం లేకుండా ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు ఉత్తర్వులు యిచ్చి గందరగోళం చేస్తున్నారని చెప్పడం జరిగింది. 27వ తేదీన జరిగిన ఫ్యాప్టో - జాక్టో చర్చలలో ఏప్రిల్ నెలాఖరు వరకు చేసి ముగించాలని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

### 2008 డిఎస్‌సి వారికి వేతన రక్షణ కల్పించాలి

2008 డిఎస్‌సి హామీ పత్రాలలో నియామకమైన ఉపాధ్యాయులకు వేతన రక్షణ కల్పించాలని, జిల్లా పరిషత్ / మండల పరిషత్ / మున్సిపల్ / ఎయిడెడ్ ఉపాధ్యాయులకు అర్ధజీతపు సెలవు ఎన్ క్యాష్‌మెంట్ ఉత్తర్వులు ఇవ్వాలని, 1991-1996 మధ్య నియామక మైన స్పెషల్ టీచర్ల వారి సర్వీసు పెన్షన్, ఆటోమేటిక్ అడ్వాన్సుమెంట్ స్కేళ్ళకు వర్తింపజేయాలని ఆర్థికశాఖ అధికారులను విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ ఫైళ్ళన్నీ ఆర్థికశాఖ పరిశీలనలో ఉన్నాయి.

### సిపిఎస్ ఉద్యోగుల గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ ఉత్తర్వులు ఇప్పించండి - ముఖ్యమంత్రికి ఏపి జెఏసి విజ్ఞప్తి

ఏపిజెఏసి తరపున ఏప్రిల్ 18న జెఏసి ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని ఉదయం ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడుతోను, మధ్యాహ్నం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలిసి జెఏసి విజ్ఞప్తి చేసింది.

కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు పెంపుదల చేయాలని, రెగ్యులరైజేషన్ చేయాలని, సిపిఎస్ ఉద్యోగుల కుటుంబాలకు కేంద్రంవలె గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ చెల్లింపుకు తక్షణం ఉత్తర్వులు ఇవ్వాలని, ఇహెచ్‌ఎస్ స్టీరింగ్ కమిటీ నిర్ణయాలను ముఖ్యమంత్రి ఆమోదించి అమలు చేయాలని, 2016 జులై డిఏ విడుదల చేయాలని, 10 నెలల పిఆర్‌సి బకాయిలు విడుదల చేయాలని, మచిలీపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లా కేంద్రాలకు 20% హెచ్‌ఆర్‌ఏ అమలు చేయాలని, 5 రోజులు పనివిధానం మరో సంవత్సరం పొడిగించాలని, హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులకు బస్‌పాస్ విడుదల చేయాలని, క్లాస్-4 ఉద్యోగులకు రిటైర్మెంట్ వయస్సు 62 సం॥లకు పెంచాలని, ఉద్యోగులకు బదిలీలు షెడ్యూల్ ప్రకటించాలని, కౌన్సిలింగ్ పద్ధతిలో బదిలీలు నిర్వహించాలని ముఖ్యమంత్రికి జెఏసి విజ్ఞప్తి చేసింది.



ఐ.వెంకటేశ్వరరావు
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

జెఏసి ప్రాతినిధ్యంపై తగు చర్యలు తీసుకోవాలని ప్రత్యేక కార్యదర్శి సతీష్‌చంద్రకు ముఖ్యమంత్రి తెలిపారు. సమస్యలపై ముఖ్య మంత్రి స్పందిస్తూ కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు 50% పెంచుతూ కొద్దిరోజుల్లో ఉత్తర్వులు ఇస్తామన్నారు. పంజాబ్, తెలంగాణ ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేస్తుందని ఇక్కడ కూడా వారిని రెగ్యులరైజేషన్ చేయాలని జెఏసి పట్టుబట్టింది. 2016 డిఏ, పిఆర్‌సి అరియర్లు చెల్లించాలని కోరగా ఆర్థిక పరిస్థితి చక్కబడాలని సిఎం చెప్పుకొచ్చారు. ఉద్యోగుల బదిలీలు అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్‌పై కొన్ని చేస్తామని, ఫర్మామెన్స్ అధారంగా మెరిట్ బదిలీలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఫర్‌ఫార్మెన్స్ పాయింట్స్ వలన అందరికీ సమానన్యాయం జరగదని, ఉపాధ్యాయుల బదిలీల్లో ఫర్‌ఫార్మెన్స్ పాయింట్స్ తీసివేయాలని ముఖ్యమంత్రికి చెప్పడం జరిగింది. అయినా ముఖ్యమంత్రి తన వాదనని సమర్ధించుకొనే ప్రయత్నం చేశారు. హెల్త్‌కార్డులకు సంబంధించి మాస్టర్ చెకప్, వన్‌టైం హెల్త్ స్క్రీనింగ్ టెస్టులకు ఆమోదం తెలపాలని, కొన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ ప్రభుత్వ నిర్ణయించిన ప్యాకేజి రేట్లకి అంగీకరించటం లేదని దీనితో హెల్త్‌కార్డులున్నా అమలుకాక ఉద్యోగులు ఇప్పంది పడుతున్నారని జెఏసి నేతలు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి సిఎం జోక్యం చేసుకోవాలన్నారు.

ఉదయం జెఏసి నాయకత్వం ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుదుని కలిసి కాంట్రాక్టు ఉద్యోగుల జీతాల పెంపు ఉత్తర్వులు వెంటనే ఇప్పించాలని కోరగా ఈ రోజే 50% వేతనాలు పెంచుతూ నిర్ణయం తీసుకుంటామని చెప్పారని, గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ చెల్లింపుకు కొద్దిరోజుల్లో ఉత్తర్వులు ఇస్తామని మంత్రి జెఏసి నాయకులకు తెలిపారు.

పి.అశోక్‌బాబు, ఐ.వెంకటేశ్వరరావు, ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, కో-చైర్మన్లు ఎం.కమలాకర్‌రావు, జి.హృదయరాజ్, షణ్ముర్తి, పాండురంగ వరప్రసాద్, బి.శ్రీనివాసరావు, ఇక్బాల్, రియాజ్, విద్యాసాగర్ తదితరులు ముఖ్యమంత్రిని కలిశారు.

### ప్యాకేజీ రేట్ల సమస్య పరిష్కరించాలి

ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలులో స్టీరింగ్ కమిటీ తీసుకొన్న నిర్ణయాలు అమలు చేయడంలో ప్రభుత్వం సీరియస్‌గా ఉండాలని, ఎంతకాలానికి ప్యాకేజీ రేట్ల పేచీ పరిష్కరిస్తారని ప్రభుత్వాన్ని యుటియఫ్ ప్రశ్నించింది. జనవరి 12న స్టీరింగ్ కమిటీ, మంత్రి కామినేని శ్రీనివాస్, హెల్త్ & మెడికల్ ముఖ్య కార్యదర్శి, ఎన్‌టిఆర్ వైద్యసేవ సిఇఓ విజయవాడలో నిర్వహించిన సమావేశంలో ప్యాకేజీ రేట్లు పరిష్కారం చేస్తామని ప్రభుత్వం చెప్పిందని వారు గుర్తు చేశారు. ప్రభుత్వం, ఉద్యోగ సంఘాలు, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు చర్చించి తీసుకొన్న నిర్ణయాలు అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ప్రభుత్వం, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు తగదా మధ్య ఉద్యోగులు నష్టపోతున్నారని, కార్డులు వున్నా సక్రమంగా అమలు కాలేకపోవటంతో ఉద్యోగులు అసంతృప్తి చెందుతున్నారని యుటియఫ్ నాయకులు పేర్కొన్నారు. ప్యాకేజీ రేట్ల సమస్య వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# అమరజీవి పివి సుబ్బరాజు శతజయంతి సభ





**పోడూరు :** పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యాయ ఉద్యమనేత యుటియఫ్ నిర్మాతల్లో ఒకరు అమరజీవి పివి సుబ్బరాజు శత జయంతి సభ ఆయన స్వగ్రామం పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో ఏప్రిల్ 24న జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌కె సాబ్జీ అధ్యక్షత జరిగింది.

ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం నుండి ఉపాధ్యాయ ఉద్యమం వరకు అన్ని పోరాటాల్లోనూ అగ్రభాగాన ఉండి పాల్గొన్నారని అన్నారు. ప్రస్తుత సమకాలీన పరిస్థితుల్లో సుబ్బరాజు లాంటి నాయకుల జయంతులు జరపడం, వారిని వారి త్యాగాలను స్మరించు కోవడం ఎంతైనా అవసరమని అన్నారు. నికరంగా పేద ప్రజల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేశారని అన్నారు.

సీనియర్ నాయకులు వలవల శ్రీరామమూర్తి, పి.సోమరాజు, ఎ.ఇజ్రాయెల్‌రాజు మాట్లాడుతూ సుబ్బరాజు సౌమ్యుడని, పనిచేసిన ప్రతీ గ్రామంలోనూ రైతు, రైతు కూలీ, విద్యార్థి, యువజన, మహిళా సంఘాల నిర్మాణం జరిపారని అందుకే ఆయనను పలుమార్లు బదిలీలు చేశారని, అయినప్పటికీ ఆయన సిద్ధాంతానికే కట్టుబడి కడవరకు నిలబడ్డారన్నారు.

సుబ్బరాజు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఉద్యమమే కుటుంబంగా, కార్యకర్తలే కుటుంబ సభ్యులుగా జీవించారని తామెంతో గర్వపడుతున్నామన్నారు. శతజయంతి జరపడం ఆనంద దాయకమని కృతజ్ఞతలు తెలిపారు.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త సుబ్బరాజును స్ఫూర్తిగా తీసుకోవాలని, అలనాటి నాయకత్వం పోరాటాల ద్వారా సమకూర్చిన సౌకర్యాలు, రాయితీలను ప్రస్తుత తరం నిలబెట్టుకోవాలని, తరువాత తరాలకు కూడా అందించాలంటే పోరాటాలే శరణ్యమని అన్నారు. ఉపాధ్యాయుడిగా, కమ్యూనిస్టు కార్యకర్తగా సుబ్బరాజు విశేష సేవలు అందించారని అన్నారు.

సిపిఎస్ సమస్య పరిష్కారంకోసం ఐక్యపోరాటాలే శరణ్యమని అన్నారు. రాబోయే ఎన్నికలలో సిపిఎస్ ఒక ప్రధాన ఎజెండాగా మారుతుందన్నారు. గ్రాట్యుటీ, కుటుంబ పెన్షన్ ఉత్తర్వులు త్వరలో రానున్నాయన్నారు. వామపక్షం మినహా అన్ని జాతీయ, ప్రాంతీయ పొలిటికల్, ప్రతిపక్ష పార్టీలు పాత పెన్షన్ లేకుండా చేశాయన్నారు. సిపిఎస్‌ని రద్దు చేయాలని, ఉపాధ్యాయులు, విద్యార్థులపై అదనపు భారం లేకుండా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సభకు సీనియర్ జిల్లా కార్యదర్శి ఏకెవి రామభద్రం స్వాగతం పలికారు. పోడూరు మండల ప్రధానకార్యదర్శి డి.విజయగోపాల్ వందన సమర్పణ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.జయప్రభ, జిల్లా అధ్యక్షులు పి.జయకర్, జిల్లా కార్యదర్శులు ఏకెవి రామభద్రం, మంచెం వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి వి.కనకదుర్గ, జిల్లా బాధ్యులు బిఎస్ ప్రకాశరావు, టిజె జయకుమార్, బి.సుభాషిణి, ఎం.రామకృష్ణ, సిహెచ్.పట్టాభి రామయ్య, కె.హరిప్రియ, ఎంఐ విజయ్‌కుమార్, పి.విష్ణుమూర్తి, పి.శిప్రసాద్, ఎం.శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ నాయకులు సుబ్బరాజు సహచరులు వలవల శ్రీరామ మూర్తి, సిహెచ్. ఆదినారాయణ, జిఎన్ ప్రసాద్, పి.వీరాస్వామి, పి.సోమరాజు, ఏ.ఇజ్రాయెల్‌రాజు తదితరులు మరియు పివి సుబ్బ రాజు కుటుంబ సభ్యులు, యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా .... "ఐక్యఉపాధ్యాయ"**, యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారివీధి, గవర్నరుపేట, విజయవాడ– 520002.

**E-Mail : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

**– సంపాదకవర్గం**

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

## శ్రీకాకుళం జిల్లా

### జిల్లా పరిషత్ పిఎఫ్ సమస్యలు పరిష్కరించాలి

జిల్లా పరిషత్ ప్రావిడెంట్ ఫండ్‌కి సంబంధించిన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏప్రిల్ 20న యుటియఫ్ జిల్లా పరిషత్ సిఇఓ వి.నగేష్‌కి డిమాండ్స్‌తో కూడిన నోటీస్‌ను అందించి మే నెల చివరిలోగా సమస్యలు పరిష్కరించాలని లేని యెడల జూన్ 5న జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట యుటియఫ్ ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని శ్రీకాకుళం జిల్లా శాఖ తెలిపింది.

పిఎఫ్ అక్కౌంట్లను ఆన్‌లైన్ చెయ్యాలని, ఆడిట్‌లో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని, ఆడిట్‌లో జరుగుతున్న అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని యుటియఫ్ డిమాండ్ చేసింది. సిఇఓ వి.నగేష్ సానుకూలంగా స్పందించి పిఎఫ్ సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. యుటియఫ్ ప్రతినిధివర్గంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిశోర్‌కుమార్, జిల్లా కోశాధికారి పి.అప్పారావు, జిల్లా కార్యదర్శి కె.వి.శ్రీరామమూర్తిలు పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్ ఉపాధ్యాయునికి సంతాపం - డిఇఓకి ప్రాతినిధ్యం

ఆంధ్రప్రదేశ్ మోడల్ పాఠశాలలు, శ్రీకాకుళం జిల్లా, పొందూరు మండలం వావిలపల్లిపేట గ్రామంలో పిజిటి కెమిస్ట్రీగా విధులు నిర్వహిస్తున్న టి.కిషోర్‌కుమార్ అనారోగ్యంతో ఏప్రిల్ 27న మరణించారు. ఈ వార్త తెలియగానే ఏపిఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర శాఖ, జిల్లాశాఖ సంతాపాలను తెలిపాయి. వెంటనే రాష్ట్ర కమిటీ శ్రీకాకుళం జిల్లాశాఖ ద్వారా రూ.15000/-లు తక్షణం ఆర్థిక సహాయం కిషోర్ కుమార్ కుటుంబానికి అందించారు. అంతేకాకుండా శ్రీకాకుళం జిల్లా యుటియఫ్ అధ్యక్షులు రెడ్డి మోహనరావు, సహాయకార్యదర్శి బి.శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో 28న శ్రీకాకుళం డిఇఓ ఏ.ప్రభాకర రావుని, ఆర్ఎంఎస్ఏ ఉపసంచాలకులును కలిసిన ఏపిఎంఎస్‌టిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.సురేష్, జి.లక్ష్మీనారాయణ మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న రెగ్యులర్ ఉపాధ్యాయుడు టి.కిషోర్ కుమార్ కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం ఇవ్వాలని, ఫ్యూనలర్ చార్జెస్‌కు సంబంధించిన ప్రోసీడింగ్స్‌పై స్పష్టత ఇవ్వాలని డిఇఓని కోరారు. డిఇఓ స్పందించి పై అధికారులకు మోడల్ స్కూల్స్‌కు సంబంధించిన పలు అంశాలను తీసుకువెళ్ళి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## కృష్ణా జిల్లా

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో యుటియఫ్ నాయకులు ఏప్రిల్ 10న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనురాధను కలిసి వివరించారు. గత రెండు సంవత్సరాల నుండి ఉపాధ్యాయులకు యాన్యువల్ స్లిప్‌లు ఇవ్వడం లేదన్నారు. ఆన్‌లైన్ విధానం వున్నప్పటికీ సమస్యలు పరిష్కారంలో జాప్యం జరుగుతుందన్నారు. ఈ-ఫైలింగ్ ప్రాసెస్ చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతుందని పేర్కొన్నారు. వీటి పరిష్కారం పై దృష్టిసారించి ఉపాధ్యాయులకు సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని కోరారు. చైర్‌పర్సన్‌ను కలిసిన వారిలో యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్‌పి మనోహర్ కుమార్, కెఏ ఉమామహేశ్వరరావు, జి.రమేష్, జె.లెనిన్‌బాబు ఉన్నారు.

## గుంటూరు జిల్లా

**మాచర్ల :**

### మున్సిపాలిటీ పరిధిలో గ్రామాలకు 14.5% హెచ్ఆర్ఏ వర్తింప చేయాలని డిఆర్ఓకు ప్రాతినిధ్యం

గుంటూరు జిల్లాలోని మాచర్ల మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలకు 14.5% హెచ్ఆర్ఏ వర్తింపచేయాలని కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారి నాగబాబును కలిసి ఏప్రిల్ 25న ప్రాతినిధ్యం చేయడం జరిగింది. మాచర్ల పట్టణానికి 8 కి.మీ.ల దూరంలో ఉన్న మొత్తం 19 గ్రామాల్లో పనిచేసే ఉపాధ్యాయులు, ఉద్యోగులకు దీనివలన ప్రయోజనం చేకూరుతుంది. నాలుగైదు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు డిఆర్ఓ హామీ ఇవ్వడం, ఇతర అధికారులతో మాట్లాడడం జరిగింది. ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వర రావు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శి పి.ఐ.పాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

**చిలకలూరిపేట :**

### డిటిఓకు ప్రాతినిధ్యం

చిలకలూరిపేట ఉపఖజానా అధికారి ఎయిడెడ్ బిల్లుల మంజూరుపై కొర్రీలు వేసి బిల్లులను నిలిపివేయడం సరికాదని జీతాల చెల్లింపుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఖజానా అధికారి ఎస్.సురేంద్ర బాబును కలిసి ఏప్రిల్ 20న ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఆ మేరకు డిఇఓ, డిటిఓకు రాసిన లేఖను కూడా ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వర రావు, ఎం.హనుమంత రావు, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శి పి.ఐ.పాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

### ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

**మంత్రాలయం :** మండలంలోని ఉపాధ్యాయ ఆర్థిక, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శులు ఎ.భాస్కర్, ఎల్లప్ప డిమాండ్ చేశారు. ఏప్రిల్ 20న స్థానిక ఎంఆర్‌సి భవనంలో మండల విద్యాధికారి ఈరన్నను కలిసి సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్స్, అర్జిత సెలవుల బకాయిలు, అర్ధజీత బకాయిలను, వార్షిక ఇంక్రిమెంట్లు, ఆరు యేళ్ల ఇంక్రిమెంట్లను గత యేడాదినుంచి పెండింగ్‌లో పెట్టిన వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. సమస్యలను వెంటనే పరిష్కరించని పక్షంలో ఈ నెల 27న మండల కేంద్రంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. మండల అధ్యక్షకార్యదర్శులు రాజు, రవికుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గురుస్వామి, ఈరన్న, శేఖర్ పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దుకోసం ఐక్య ఉద్యమాలు నిర్మించాలి




నూతన పెన్షన్ విధానం రద్దుకోసం భవిష్యత్‌లో కేంద్ర రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయుల ఐక్య ఉద్యమాన్ని చేపట్టబోతున్నట్లు అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ప్రధానకార్యదర్శి శ్రీకుమార్ ప్రకటించారు. యుటియఫ్ ఆధ్వర్యంలో విజయవాడ ఐఎంఏ హాల్‌లో ఏప్రిల్ 30న జరిగిన సిపిఎస్ వర్క్‌షాపుకు యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. శ్రీకుమార్ మాట్లాడుతూ నూతన ఆర్థిక విధానాల అమలులో భాగంగా ప్రపంచ బ్యాంక్ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం నూతన పెన్షన్ విధానం తీసుకొని వచ్చిందని తెలిపారు. ఇది పెన్షన్ లేని విధానం అని తెలియజేస్తూ లాటిన్ అమెరికా, యూరప్ దేశాలలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు ఐక్యఉద్యమాల ద్వారా ఎన్‌పిఎస్‌ని తిప్పి కొట్టగలిగారని తెలిపారు. పిఎఫ్ఆర్‌డిఏ బిల్లు చట్టం కాకుండా వామపక్షాలు మాత్రమే అడ్డుకున్నాయని తెలిపారు. సిపిఎస్ ఉద్యమం రాజకీయ ఎజెండాలో ప్రధాన అంశంగా చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ 2004లో సిపిఎస్ వ్యవస్థను ప్రతిపాదన చేసిన వెంటనే యుటియఫ్ మొదటగా వ్యతిరేకించిందని తెలిపారు. 2004 నుండి 2016 వరకు సిపిఎస్ వ్యవస్థ రద్దుకోసం 6సార్లు జాతీయ స్థాయి సమ్మెలో యుటియఫ్ పాల్గొన్నదని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రాతినిధ్యం చేశాము. ఉమ్మడిగా పోరాటం చేయడం ద్వారా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసుకోగలమని తెలిపారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ వ్యవస్థ రద్దు చేయడంలో పోరాటం అంటే ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటమని తెలిపారు. రాష్ట్రంలో 84వేల మంది సిపిఎస్ ఉపాధ్యాయులు, 70వేలమంది ఉద్యోగులు ఉన్నారని అన్ని సంఘాలను కలుపుకొని ఐక్య సంఘటనను నిర్మించాలని అన్నారు. భవిష్యత్‌లో మండల స్థాయి నుండి సిపిఎస్ వ్యవస్థ రద్దుకోసం ప్రత్యక్ష కార్యాచరణ కోసం సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌కె సాబ్జీ, వివిధ జిల్లాల యుటియఫ్ నాయకత్వం పాల్గొన్నారు.



## ఫ్యాప్టో - జాక్టో ఆందోళన కార్యక్రమాలకు స్పందించిన మంత్రి

ఫ్యాప్టో - జాక్టో ఆందోళన కార్యక్రమాలకు స్పందించిన మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రి మే 1న విశాఖ ఉడా కార్యాలయంలో ఫ్యాప్టో-జాక్టో సభ్య సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించి సంఘాలు ఇచ్చిన నోటీసులోని అంశాలను చర్చించటం జరిగింది. ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోసం మంత్రివర్గంలో చర్చించి తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. బదిలీలు, రేషనలైజేషన్‌ను, ఏకీకృత సర్వీస్‌రూల్స్ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు లేవనెత్తిన డిమాండ్లకు మంత్రి స్పందిస్తూ సిపిఎస్ ఉపాధ్యాయులు, నిర్దిష్టమైన పెన్షన్ పొందకపోవటం, పెన్షన్‌ను షేర్ మార్కెట్‌లో పెట్టుబడిగా పెట్టడం సరికాదని, సిపిఎస్ ఉపాధ్యాయులకు గ్రాట్యుటీ అమలు చేస్తామని, త్వరలో ఉత్తర్వులు విడుదల చేస్తామని, బదిలీల్లో ప్రతిభ ఆధారిత పాయింట్లను ఉపసంహరించి మంచి ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. బదిలీల్లో ఉపాధ్యాయులు వారి ఐచ్ఛికం మేరకు వెబ్‌కౌన్సిలింగ్‌లో లేదా మ్యానవల్ కౌన్సిలింగ్‌లో పాల్గొనవచ్చునని రెండుటిని అమలు చేస్తామని తెలిపారు. లాంగ్ స్టాండింగ్ ఒకే పాఠశాలలో 8 సం॥లు లేదా 8 అకడమిక్ సం॥లు ఎక్కువ మంది ఉపాధ్యాయులకు బదిలీకి అవకాశం కల్పిస్తామని తెలిపారు. కేటగిరి-3 ఉపాధ్యాయులకు 24 సం॥ల స్కేలు పొందుటకు డిపార్ట్‌మెంట్ టెస్టులు మినహాయింపు గతంలో మాదిరిగానే అమలు చేస్తామని, ఎయిడెడ్ టీచర్ల ప్రమోషన్లు, రేషనలైజేషన్ అమలు చేస్తామని, మోడల్ స్కూల్ టీచర్లకు జీతాల బడ్జెట్ ముఖ్యమంత్రితో మాట్లాడి విడుదల చేయిస్తామని మంత్రి ప్రకటించారు. స్పాట్ బహిష్కరణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు ఆ రోజు ప్రత్యేక సెలవుగా ప్రకటిస్తామని తెలిపారు.

మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుటకు సృజనాత్మకంగా పనిచేయాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించినందున మే 3న చేయతలపెట్టిన ధర్నాను వాయిదా వేస్తున్నట్లు ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి, సెక్రటరీ జనరల్ జి.హృదయరాజు, జాక్టో కన్వీనర్ ఎం.కమలాకర్‌రావు ప్రకటించారు.

చర్చలలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్‌కె సాబ్జీ, డి.రాము, ఏపిటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు రఘురామిరెడ్డి, పాండురంగ వరప్రసాద్, ఎస్‌టియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి జోసెఫ్‌సుధీర్, డిటిఎఫ్ అధ్యక్షులు కె.నరహరి, ఏపిటిఎఫ్ 1938 గౌరవాధ్యక్షులు సదాశివ రావు, టిఎన్‌యుఎస్ కృష్ణమోహన్, ఆపస్ డి.బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు,
ఐక్య ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు
mail : ikyopadhyaya1975@gmail.com

ప్రశ్న : **మా పాఠశాలయందు ఇద్దరు ఉపాధ్యాయులు 3 నెలల లోపు జీతనష్టపు సెలవు పెట్టియున్నారు. మెడికల్ కారణములపై పెట్టిన జీతనష్టపు సెలవుకు ఇంక్రిమెంట్ వాయిదావేయనవసరం లేదని అంటున్నారు. సెలవు ఎవరు మంజూ చేయాలి? ఇంక్రిమెంట్ ఎవరు మంజూరు చేయాలి?**

**- ఎం.వి.వి.సుబ్బారావు, కిర్లంపూడి**

**జవాబు :** ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 4 నెలల వరకు సెలవు మంజూరు అధికారం ప్రధానోపాధ్యాయులదే. ఎఫ్ఆర్ 26(బి) ప్రకారం వైద్య కారణములపై సెలవు పెట్టిన కారణంగా ఇంక్రిమెంట్ వాయిదా లేకుండా వుండాలంటే డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారికి మాత్రమే అధికారం కలదు.

ప్రశ్న : **నేను పదవతరగతి అనంతరం ఇంటర్ లేకుండా ఓపెన్ యూనివర్శిటీ ద్వారా డిగ్రీ, తదుపరి బిఇడి చేసి 2008 డిఎస్సి ద్వారా ఎస్జిటిగా సెలక్టు అయ్యాను. దానివల్ల భవిష్యత్ ప్రమోషన్లకు ఇబ్బందులు వస్తాయా?**

**- పి.బి.నంద్, కపిలేశ్వరం, తూ॥గో॥**

**జవాబు:** స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లకు ఈ అర్హత సరిపోతుంది. ఫార్మల్ డిగ్రీలేని వారికి మాత్రమే హెచ్ఎం ప్రమోషన్ సందర్భంలో 10+2+3 అర్హత అవసరం. మీ విషయంలో అవసరం లేదు.

ప్రశ్న : **నేను రూ.398/-ల ప్రత్యేక వేతనం మీద పనిచేసియున్నాను. నోషనల్ ఇంక్రిమెంట్ వచ్చే అవకాశం వుందా? - కె.శ్రీమన్నారాయణ, కల్లూరు, ప॥గో॥**

**జవాబు :** యుటియఫ్, ఫ్యాప్టో పక్షాన అనేక ప్రాతినిధ్యాలు, పోరాటాలు ఈ సమస్య పరిష్కారం కోసం చేయడమైనది. సంఘాల ఉమ్మడి పోరాటంలో కూడా ఈ సమస్య ప్రధానంగా ఉంది. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా ఈ సమస్య పరిష్కారంలో జాప్యం జరుగుతోంది.

ప్రశ్న : **నేను 19.10.2002న ఉద్యోగంలో చేరాను. 01.2.2015న సస్పెండ్ చేయబడి 24.08.2015న తిరిగి నియమింపబడినాను. నాకు ఇచ్చిన ఉత్తర్వులలో రెండు ఇంక్రిమెంట్లు క్యుములేటివ్ ఎఫెక్ట్ లేకుండా నిలుపుదల చేస్తున్నట్లు ఇచ్చినారు. నేను ఏ ఇంక్రిమెంట్‌ను అర్హుడను తెలుపగలరు. - పి.శ్రీనివాసులు, మెయిల్**

**జవాబు :** మీరు 2015,2016లలో రావలసిన ఇంక్రిమెంట్‌ను నిలుపుదలచేసి 2017లో ముందు రెండు ఇంక్రిమెంట్లు కూడా కలిపి మంజూరు చేయడం జరుగుతుంది.

ప్రశ్న : **వేసవి సెలవులలో మన చిరునామా ప్రధానోపాధ్యాయులను తెలియజేయాలా? సెలవులు కదా! మన చిరునామాతో అవసరం ఏమిటి?**

**- కె.నాగేశ్వరరావు, చిత్తూరు**

**జవాబు:** వేసవి సెలవులైనా, ఏ సెలవైనా ప్రభుత్వ ఉద్యోగి తన సెలవు కాలపు చిరునామా తప్పనిసరిగా పై అధికారులకు ఇవ్వవలసి వుంటుంది. అత్యవసర పరిస్థితిలో సంప్రదించడానికి వీలవుతుంది.

ప్రశ్న : **నేను జాతీయ బ్యాంక్‌లో హౌసింగ్ లోను తీసుకుందామనుకుంటున్నాను. ప్రభుత్వ ఉద్యోగిగా నాకు వడ్డీ రాయితీ ఏవైనా వర్తిస్తాయా? - డి.నాగవేణి, తెనాలి**

**జవాబు:** ఇటీవల కేంద్రప్రభుత్వం ప్రకటించిన ప్రధానమంత్రి ఆవాస్‌యోజన (పట్టణ) పథకం క్రింద మధ్య ఆదాయ వర్గం వారికి వడ్డీ రాయితీ ఇవ్వడం జరిగింది. 6 లక్షల పైన 12 లక్షలలోపు ఆదాయం గలవారికి 9 లక్షల వరకు 4%, 18 లక్షలలోపు ఆదాయం గలవారికి 12 లక్షల వరకు 3% వడ్డీ రాయితీ ప్రకటించడం జరిగింది. పూర్తి వివరాలకు బ్యాంకు అధికారులను సంప్రదించండి.

ప్రశ్న : **నేను వేసవి సెలవుముందు చివరి పనిదినం పాఠశాలకు హాజరయ్యాను. సెలవుల అనంతరం పాఠశాల విధులకు హాజరు కాలేకపోతే సిఎల్ పెట్టుకోవచ్చా?**

**- బి.ప్రమీల, నెమలిపురి**

**జవాబు:** సిఎల్ పెట్టుకొనే అవకాశం లేదు. వేసవి సెలవుల కు చివరి మీ మొదటి పనిదినం హాజరైతే రెండవ వైపు అర్హతగల సెలవు అంటే అర్ధజీతపు, సంపాదిత, జీతనష్టపు సెలవులలో ఏదో ఒకటి పెట్టుకోవాలి.

ప్రశ్న : **నా భార్య ఉపాధ్యాయిని, ఆమె మే నెల చివరి వారంలో ప్రసూతి అయ్యే అవకాశం వుందని వైద్యులు తెలిపారు. ఆమెకు ప్రసూతి సెలవు ఎప్పటినుండి మంజూరు చేస్తారు. - డిబి త్రిక్రమ్, నెల్లూరు**

**జవాబు:** వేసవి సెలవుల మధ్యలో ప్రసవిస్తే, ప్రసవించిన రోజు నుండి 180 రోజులు వేసవి సెలవులుపోను మిగిలిన రోజులకు ప్రసూతి సెలవు మంజూరు చేస్తారు.

## పాఠకులకు గమనిక

ఇ-మెయిల్ **(ikyopadhyaya1975@gmail.com)** లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందానంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

# ఎస్ఎస్సి స్పాట్ బహిష్కరణ

**ఫ్యాప్టో–జాక్టో పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లా కేంద్రాలలోని స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాలలో స్పాట్ వాల్యుయేషన్ బహిష్కరణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.**

## శ్రీకాకుళం జిల్లా



ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో–జాక్టోల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలురు), ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, గీతాంజలి పబ్లిక్ స్కూల్‌లలో జరుగుతున్న ఎస్ఎస్సి స్పాట్ వాల్యూ యేషన్ కార్యక్రమాన్ని ఏప్రిల్ 11న ఉపాధ్యాయులు బహిష్కరించి పోరాటాన్ని విజయవంతం చేశారు.

అనంతరం బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయు లతో బహిరంగసభ నిర్వహించిన ఫ్యాప్టో–జాక్టో నాయకత్వం ప్రభుత్వం అనుసరిస్తున్న ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను తీవ్రంగా దుయ్య బట్టారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిందని, విద్యాశాఖ ఏకపక్ష నిర్ణయాలు ఉపా ధ్యాయులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

స్పాట్ వాల్యుయేషన్ బహిష్కరణ బహిరంగ సభకు యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బైరి అప్పారావు, సరస్వతి, టి.చలపతిరావు, మజ్జి మురళీబాబు, తమ్మినేని, ఆనందరావు, జి.గోపాలరావు, చౌదర రవీంద్ర, పి.వసంత రావు, జి.మల్లేశ్వరరావు, పేడాడ దాలినాయుడు, బి.గోవిందరావు, గోవిందరాజులు, ఎం.వి.రమణ, ఫ్యాప్టో రాష్ట్ర కార్యదర్శి సామల సింహాచలం, ప్రసాదరావు, పప్పల రాజశేఖర్, బి.రవికుమార్, రమణ, అచ్యుతరావు, అనిల్, పి.రవి, ప్రసాద్, రెడ్డి మోహనరావు, ఉమాశంకర్, ప్రకాష్, వాగ్దేవి, కె.పద్మావతిలు ప్రసంగించారు.

## విశాఖపట్నం జిల్లా



రాష్ట్రవ్యాప్తంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 11న స్థానిక క్వీన్ మేరొస్ ఉన్నత పాఠశాల వద్ద జరుగుతున్న ఎస్ఎస్సి స్పాట్ వాల్యుయేషన్‌ను ఉపాధ్యాయులు బహిష్కరించారు. గత కొన్ని యేళ్ళుగా ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించకపోవడం ప్రభుత్వ ఆలసత్వాన్ని ప్రదర్శిస్తోందని నాయకులు ఆరోపించారు.

ప్రధానంగా సిపిఎస్, వెబ్‌కౌన్సిలింగ్, బాహ్య మూల్యాంకనం రద్దు చేయాలని, బదిలీల్లో ప్రతిభ ఆధారిత పాయింట్లు మరియు మైనస్ పాయింట్లను తొలగించాలని, ప్రధానోపాధ్యాయులను మాత్రమే జిల్లా ఉప విద్యాశాఖాధికారులుగా నియమించాలని, సిసిఇ విధానాన్ని సమీక్షించాలని లేదా రద్దు చేయాలని వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో ఏపిటిఎఫ్ 257 పక్షాన జి.సింహాద్రప్పడు, బి. వెంకటపతిరాజు, శీలా జగన్నాధరావు, పిఆర్‌టియు పక్షాన ఎం. ఆదినారాయణ, డి.త్రినాథ్, ఎస్‌టియు పక్షాన ఇ.పైడిరాజు, శ్రీనివాస్, యుటియఫ్ పక్షాన కె.జాజులు, వై.ఎ.ఆర్.కె.ప్రసాద్, డిటిఎఫ్ పక్షాన జి.మధు, ఎ.ధర్మేంధర్‌రెడ్డి, ఏపిటిఎఫ్ 1938 పక్షాన ఆర్.వారభద్ర రావు, ఆర్‌యుపిపి పక్షాన టిఎస్‌వి ప్రసాదరావు, పిఇటిల పక్షాన లలిత్‌కుమార్, వైఎస్ఆర్‌టిఎఫ్ పక్షాన శ్రీనివాసరావు, బిఇడి అసోసియేషన్ పక్షాన గీతారామకృష్ణ, బి.సుజాత, ఏఎస్ నాయుడు, బి.రాము, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా




**మచిలీపట్నం :** కాంట్రిబ్యూటరీ పెన్షన్ (సిపిఎస్) విధానాన్ని రద్దు చేయాలని, వెబ్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలను నిలిపివేయాలని, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఫ్యాప్టో–జాక్టో ఆధ్వర్యంలో ఏప్రిల్ 11న ఆందోళన నిర్వహించారు. మచిలీపట్నం సెయింట్ ఫ్రాన్సిస్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి మూల్యాంకన కేంద్రం వద్ద ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు ఆందోళనకు దిగారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వర రావు, జాక్టో రాష్ట్ర కన్వీనర్ కమలాకరరావు వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులను పోలీసులు అరెస్టుచేసి చిలకలపూడి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఉదయం 11 గంటల అనంతరం కూడా ఉపా ధ్యాయులు ఆందోళన చేస్తుండటంతో పోలీసులు రంగప్రవేశం చేసి

శాంతియుతంగా ఆందోళన చేస్తున్నా పోలీసులు వినకుండా ఉపాధ్యాయ సంఘ నాయకులతో వాగ్వివాదానికి దిగి వారిని ఆరెస్టు చేశారు.

ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లా డుతూ సుప్రీంకోర్టు ఏకీకృత సర్వీస్‌రూల్స్‌పై సానుకూలంగా స్పందించి కోర్టుతీర్పు ఇచ్చినప్పటికీ విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే సమస్య పరిష్కారం కాదన్నారు. పీఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఎం.కమలాకర రావు మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం కారణంగా ఎంతో మంది ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు ఎస్‌పి మనోహర్‌కుమార్, కెఏ ఉమామహేశ్వరరావు, కొమ్ము ప్రసాద్, ఆర్ వరుణ్‌కుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### గుంటూరు జిల్లా



ఫ్యాప్టో–జాక్టో సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 11న ఎస్ఎస్‌సి స్పాట్ బహిష్కరణ కార్యక్రమం 100 శాతం విజయవంతంగా జరిగింది. పశ్చిమరాయలసీమ టీచర్ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ గతంలో ఉపాధ్యాయ సంఘాలతో, ఎమ్మెల్సీలతో జరిగిన చర్చలలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిల బెట్టుకోలేదని ఈ రోజున అనివార్యంగా ఆందోళన చేయాల్సిన పరిస్థితులు వచ్చాయని, అనేక సందర్భాల్లో వెబ్‌కౌన్సిలింగ్ రద్దు చేయాలని, ఫర్‌ఫార్మెన్స్ పాయింట్ల ను రద్దుచేయాలని, లాంగ్ స్టాండింగ్ 8 సం॥లుగా ఉండాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేసినా ప్రభుత్వం పట్టించు కోకుండా ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే వీటిని రద్దు చేయకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని చెప్పారు.

మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యాశాఖ కమీషనర్ ఉపాధ్యాయ సంఘాలు, ఎమ్మెల్సీలతో చర్చించకుండా ఏకపక్షంగా బదిలీలు, రేషనలైజేషన్ నిబంధనలను విడుదల చేయడం సరికాదన్నారు. ఈ విషయంలో విద్యాశాఖమంత్రి వైఫల్యం స్పష్టంగా కనబడుతుందన్నారు. అందువల్ల వెబ్‌కౌన్సిలింగ్‌ను వెంటనే రద్దుచేయాలని, ఎయిడెడ్ టీచర్ల జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

కృష్ణా–గుంటూరు టీచర్ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు చేస్తున్న అన్ని డిమాండ్లు చాలా న్యాయమైన వని వాటిని ప్రభుత్వంతో చర్చించి ఆ డిమాండ్లను సాధించడానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్‌టియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి జోసెఫ్ సుధీర్‌బాబు, పిఇటి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కరీముల్లారావు, ఆర్‌యుపిపి రాష్ట్ర సహాధ్యక్షులు ఆర్.బుర్రియ్య, స్కూల్ అసిస్టెంట్స్ రాష్ట్ర నాయకులు శౌరిరాయలు, హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.శంకరరావు, యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంత రావు, ఎస్‌టియు అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.శ్రీనివాసరావు, ఎస్.రామచంద్రయ్య, పిఆర్‌టియు రాష్ట్ర నాయకులు రామకృష్ణా రెడ్డి, ఏపిటిఎఫ్ 257 జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బసవలింగా రావు, సయ్యద్ చాంద్‌బాషా, ఆర్‌యుపిపి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.బుర్రియ్య, ఖాదర్‌వలి, ఆపస్ నాయకులు ఎం. సురేష్‌కుమార్, వైఎస్ఆర్‌టిపి నాయకులు ఎం.సత్యనారాయణ, ఫ్రాన్సిస్ కిషోర్, హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రవీంద్రబాబు, కుటుంబరెడ్డి, అలీమ్, పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సివిఎస్ మణి, శ్రీనివాసరెడ్డి, ఏపిపిటిఏ నాయకులు మేకల సుబ్బారావు, బిటిఏ నాయకులు సుధాకర్, పిఇటి నాయకులు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

### నెల్లూరు జిల్లా



ఫ్యాప్టో–జాక్టో సంఘాల పిలుపు మేరకు ఏప్రిల్ 11న నెల్లూరులో 10వ తరగతి స్పాట్ బహిష్కరణ విజయవంతమైనది. ప్రధాన నాయకత్వం స్పాట్ కేంద్రానికి చేరుకుని విధులు బహిష్కరించాలని ఉపాధ్యాయులను కోరడంతో అక్కడే ఏర్పాటు చేయబడిన షామియాన క్రింద కూర్చుని అందరు సాయంత్రంవరకు స్పాట్ బహిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా ప్రభుత్వం రేషనలైజేషన్, బదిలీల మార్గదర్శకాలు విడుదల చేసిందని, సంఘాల ప్రతిపాదనలను పెడ చెవిన పెట్టి ఉపాధ్యాయులను వీధుల్లోకి లాగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రతిపాదనలు పాఠశాలలు మూసివేతకు దారితీసే విధంగా ఉన్నాయని, ఇప్పటికైనా ఉపాధ్యాయ సంఘాలను పిలిచి ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

### కడప జిల్లా



ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారించాలని ఎస్ఎస్‌సి స్పాట్ వాల్యూ

యేషన్ బహిష్కరించాలని రాష్ట్ర ఫ్యాప్టో–జాక్టో సభ్య సంఘాల పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో మరియాపురంలో జరుగుతున్న ఎస్ఎస్‌సి స్పాట్ కేంద్రంలో ఏప్రిల్ 11న నిరసన కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా పిఆర్‌టియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీనివాస రాజు, ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వెంకటేశ్వరరావు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజ, ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. సురేష్‌బాబు, ఏపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాంసుందరరెడ్డి, ఎస్‌సిటిఏ రాష్ట్ర నాయకులు కొండయ్యలు మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి అనేక ప్రాతి నిధ్యాలు, పోరాటాలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహ రించటం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.

కాంట్రిబ్యూటరీ పెన్షన్ వల్ల లక్షలాది కుటుంబాలు పెన్షన్ హక్కును కోల్పోవడం, గ్రాట్యూటీ, కుటుంబ పెన్షన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పాఠశాలలను పర్యవేక్షించటానికి డిప్యూటి డిఇఓ పోస్టులను ప్రధానోపాధ్యాయులతో భర్తీ చేయాలే తప్ప నాన్ టీచింగ్ ఏడిలతో నియమించటం విరమించుకోవాలని, బదిలీల్లో వెబ్ కౌన్సిలి ంగ్ విధానం రద్దు చేయాలని, 2 విడతల డిఏ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు మోడల్ స్కూల్ టీచర్లకు జీతాలు వెంటనే ఇవ్వాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ పరిష్కరించటంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి విడనాడాలి, మున్సిపల్ సర్వీస్ రూల్స్‌లో అసంబద్ధంగా ఉన్నవాటిని సవరించాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు విజయ్‌కుమార్, ఎస్.వి.సుబ్బరాజు, ఎస్‌టియు ఎ.రఘునాథ్‌రెడ్డి, ఎస్.ఇలియాస్ భాషా, పిఆర్‌టియు ఎం.క్రిష్ణయ్య, ఏబి రామకృష్ణరాజు, ఏపిటిఎఫ్ పి.వెంకట్రామిరెడ్డి, రమణ, హెచ్ఎం అసోసియేషన్ రామసుబ్బరాజు, వెంకటసుబ్బరాజు, ఏపిటిఎఫ్ సిబి ప్రసాద్, శేఖర్, ఏపియుఎస్ రామాంజనేయప్రసాద్, ఎస్.రామ మోహన్‌రెడ్డి, ఆర్‌యుపిపి నరసింహారెడ్డి, ఆర్‌జెయుపి శ్రీనివాసులు, ప్రసాద్, ఎస్‌సి / ఎస్‌టి యుఎస్ శివార్జున, ఎస్‌యుటిఏ సయ్యద్ ఇక్బాల్, ఎన్ఎల్‌టిఏ శేఖర్, ఐటా రజాక్, పిఇటి అసోసియేషన్ శంకర్ రెడ్డి, బిటిఏ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**



దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో–జాక్టోల ఆధ్వర్యంలో ఏప్రిల్ 11న పదో తరగతి మూల్యాంకనాన్ని బహిష్కరించారు. ఈ సందర్భంగా స్పాట్ కేంద్రం వద్ద ఆందోళన చేపట్టారు. జాక్టో కన్వీనర్ వి.కరుణానిధి మూర్తి, ఫ్యాప్టో కన్వీనర్ కె.సురేష్‌కుమార్ అధ్యక్షత వహించగా, ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ జి.హృదయరాజు మాట్లాడారు.

ఉపాధ్యాయ సమస్యల కోసం రెండు పెద్ద సంఘాల సమాఖ్యలు కలిసి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయన్నారు. సమస్యలను పరిష్కరించకుంటే మరిన్ని ఉమ్మడి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. సిపిఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఎయిడెడ్, ఆదర్శ పాఠశాలల టీచర్లకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ బదిలీలను వెబ్ కౌన్సిలింగ్ ద్వారా కాకుండా గతంలో మాదిరే చేయాలన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పాయింట్ల ఆధారిత బదిలీలను రద్దు చేయాల న్నారు. ఏకీకృత సర్వీస్‌రూల్స్ పరిష్కరించాలని, డిప్యూటీ ఈఓ పోస్టులను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకే ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు షన్ముర్తి, నరసింహుడు, రాజశేఖర్, రామకృష్ణ కమలాకర్, సుబ్బరాయుడు, రత్నం ఏసేపు, రామశేషయ్య, తిమ్మన్న, రఘు, నాగేంద్రుడు, యోగేశ్వరరెడ్డి, మరియానందం, కృష్ణ పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**




విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా ఎస్ఎస్‌సి మూల్యాంకన కేంద్రంవద్ద ఫ్యాప్టో–జాక్టో ఆధ్వర్యంలో ఏప్రిల్ 11న బహిష్కరణ కార్యక్రమం విజయవంత మైంది. ఈ ఆందోళన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ డా॥ ఎం. గేయానంద్ హాజరై సంఘీభావం తెలుపుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తీర్చకపోవడంతో ఉపాధ్యాయులు రోడ్లపై ఈ నిరసన కార్యక్రమాన్ని చేస్తున్నారన్నారు. సిపిఎస్ రద్దుకై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసి సిపిఎస్ విధానాన్ని రద్దు చేయించాలని, ఆ దిశగా సాగే ఉద్యమానికి తన పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. అలాగే ఉపాధ్యాయ బదిలీల్లో ప్రతిభ ఆధారిత పాయింట్స్‌ను రద్దు చేయాలని, అలాగే వెబ్‌కౌన్సిలింగ్‌ను రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే సిసిఇ విధానం సమీక్షించాలని, ఇప్పటికీ దాన్ని 19 రాష్ట్రాలు రద్దు చేయడానికి సిఫార్స్ చేశారని గుర్తు చేశారు.

రాష్ట్ర కార్యదర్శి జిలాన్ మాట్లాడుతూ ఎయిడెడ్ టీచర్ల, మోడల్ స్కూల్స్ టీచర్లకు బకాయిపడిన 3 నెలల జీతాలను వెంటనే చెల్లిం చాలని, అనేక సంవత్సరాలుగా అపరిష్కృతంగా వున్న ఉమ్మడి సర్వీస్ రూల్స్‌పై ప్రభుత్వము చిత్తశుద్ధితో కృషిచేసి రాష్ట్రపతిచే సర్వీస్‌రూల్స్ ఫైల్‌పై సంతకాలు చేసి, విద్యా వ్యవస్థను కాపాడాలని కోరారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్‌వివి రమణయ్యలు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉద్యమాలకు సన్నద్ధం కావాలని, ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారము కాగలవని, ఉద్యమాల ద్వారానే ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. ఫ్యాప్టో–జాక్టోలకు ప్రభుత్వము ఇచ్చిన హామీలను తీర్చాలన్నారు.

ఈ కార్యక్రమంలో కోశాధికారి జయచంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శులు రామప్పచౌదరి, సూర్యనారాయణ మరియు నాయకులు గోపాల్, సంపత్, బండయ్య, నాగరాజు, గోపాల్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఫ్యాప్టో – జాక్టో సభ్య సంఘాల నాయకులు ప్రసంగించారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

## శ్రీకాకుళం జిల్లా

### అంబేద్కర్ స్ఫూర్తిని ప్రభుత్వాలు అమలు చేయాలి - ఐ.వి.



రాజ్యాంగ నిర్మాత డా॥బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న శ్రీకాకుళం సిటీలో ఎన్జీఓ హోంలో యుటియఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం, యుటియఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు 'కృషి-రాజ్యాంగం'పై ఉప న్యసించారు.

ముందుగా డా॥ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్‌లు పూలమాలతో నివాళులర్పించారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐ.వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ డా॥బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా నేటి దేశ, రాష్ట్ర పాలకులు పరిపాలన చేస్తున్నారని, అంబేద్కర్ విగ్రహాపూజ పాలకులందరూ చేస్తున్నారని, స్ఫూర్తిని మరుగున పరుస్తున్నారని అన్నారు. మత విద్వేషాలు పెగుతున్నాయని, దళితులపై దాడులు పెరుగుతున్నాయని, ప్రజాస్వామ్య హక్కులు కాలరాయబడుతున్నాయని ఈ నేపథ్యంలో అంబేద్కర్ ఆశయసాధన కోసం, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టేందుకు, ప్రజా స్వామ్య హక్కుల పరిరక్షణకు లౌకికి తత్వాన్ని రక్షించేందుకు ఉద్య మించాలని పిలుపు నిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారంలో విఫలమైతే ఉపాధ్యాయ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామన్నారు. పిఆర్‌సి బకాయిలు, 2 విడతల డిఏలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ ప్రభుత్వ విద్యారంగ రక్షణకోసం, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంకోసం, సామాజిక సమస్యల పరిష్కారం కోసం జరిగే ఉద్యమాలలో యుటియఫ్ సభ్యులు ముందుండాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర, గౌరవాధ్యక్షులు కె.కామేశ్వరరావు, సహాధ్యక్షులు బి.శ్రీరామ మూర్తి, ఎం.వాగ్దేవి, కోశాధికారి పి.అప్పారావు, రాష్ట్ర ఆడిట్ సభ్యులు ఎస్.కిశోర్‌కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు జి.రామలక్ష్మి, జిల్లా కార్యదర్శులు పి.ధర్మారావు, బి.చిట్టిబాబు, బి.విజయకుమారి, ఆర్. సుశీల, ఎస్.వెంకటరావు, ఎన్.బాబురావు, కె.వి.శ్రీరామమూర్తి, ఉమాశంకర్, ఎస్.జగదీశ్వరరావు, డి.ప్రకాశరావు, కె.చంద్రరావు, కె.వైకుంఠరావు, కోదండ రావు, జెవివి జిల్లా ప్రధానకార్యదర్శి పి. కూర్మారావు, ఏపిఎంఎస్‌టిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.సురేష్, కోశాధికారి రాజు, యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎ.శ్రీనివాస్, టి. వైకుంఠరావు, జిల్లా ఆడిట్ కన్వీనర్ ఎస్.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా

### అన్ని రంగాలలో సామాజిక న్యాయం కోసం శ్రమించారు



**సాలూరు :** గురజాడ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో వేదిక ప్రతినిధి బి.విజయ్‌కుమార్ అధ్యక్షతన చింతలవీధి మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో విద్యారంగం-సామాజిక న్యాయం అనే అంశంపై ఏప్రిల్ 20న సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా ఉత్తరాంధ్ర అభివృద్ధివేదిక ప్రధానకార్యదర్శి ఎ.అజశర్మ, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి పాల్గొని ప్రసంగించారు.

అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అన్ని కోణాల నుండి పరిశీలన చేసే క్రమంలో అన్ని రంగాలకు సామాజిక న్యాయం కావాలని, అనేక ప్రణాళికలు చేశారని అన్నారు. వ్యవసాయం, విద్య, మహిళలు, దళితులు, గిరిజనులు వంటి వర్గాల ఉన్నతి కోసం పోరాటాలు, నిరంతర ఘర్షణ చేశారన్నారు. రిజర్వేషన్లు కూడా ఆ కోవకు చెందినవి అన్నారు. కులవివక్షత రూపుమాపడంలో విద్యది కీలకపాత్ర. అటువంటి విద్య నేటికీ దళిత, గిరిజన, అట్టడుగు వర్గాలకు దూరంగా ఉందన్నారు. విద్యారంగంలో వస్తున్న సంస్కరణ లు నానాటికి విద్యార్థులను చదువుకు దూరం చేస్తాయన్నారు. సామాజిక న్యాయం అన్నింటా అమలు జరిగిన నాడే అంబేద్కర్‌కు నిజమైన ఘన నివాళులని, వాటికి మనమంతా చైతన్యవంతులం కావాలని పిలుపునిచ్చారు. గు.అ.వే. ప్రతినిధులు పి.మధు, వి.ప్రసన్నకుమార్, వై.శ్యాము, సురేష్, రమేష్, సీతయ్య, జానకీరావు, సింహాచలంలు పాల్గొని మాట్లాడారు. ఉద్యోగులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

**ముమ్మిడివరం:** ఏప్రిల్ 14న మండల రిసోర్స్ సెంటర్ ప్రాంగణం, ముమ్మిడివరం నందు డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భముగా సామాజిక ఉద్యమకారుల జయంతోత్సవాలు నిర్వహించడమైనది. జిల్లా కార్యదర్శి జె.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో డి.వై.ఎఫ్.ఐ నాయకులు పలివెల వీరబాబు ప్రధాన వక్తగా హాజరై సందేశమిచ్చారు. జిల్లా బాధ్యులు డి.వి.రాఘవులు, టి.కామేశ్వరరావు, యం.వెంకటేశ్వర రావు, పెంకే వెంకటేశ్వరరావు, జివి.రమణ, పి.సురేంద్రకుమార్, ముమ్మిడివరం పరిసర మండల శాఖల కార్యకర్త లు పాల్గొన్నారు. ఉదయం యస్.యస్.సి మూల్యాంకన కేంద్రంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యములో జరిగిన అంబేద్కర్ జయంతోత్సవాలలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

**భీమవరం :**

ప్రజలందరికీ సమాన విద్యావకాశాలు కల్పించినప్పుడే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని, ఆ దిశలో ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలని యుటియఫ్ పశ్చిమగోదావరి జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి అన్నారు. అంబేద్కర్ జయంతి సభ స్థాని యుటియఫ్ కార్యాలయంలో ఏప్రిల్ 14న జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య అధ్యక్షతన జరిగింది. గోపీమూర్తి మాట్లాడుతూ విద్యను ప్రభుత్వం పూర్తిగా ప్రైవేటీకరించిందని దానితో బడుగు బలహీన వర్గాలకు విద్య అందుబాటులో లేకుండాపోయిందని రిజర్వేషన్లు కనీసం అమలుకు నోచుకోవడం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. నేడు రాజ్యాంగ విలువలపై దాడి జరుగుతోందని వాటిని పరిరక్షించు కోవలసిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉన్నదన్నారు. జిల్లా పూర్వ కార్యదర్శి జివివి రామానుజరావు అంబేద్కర్ జీవిత విశేషాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ బోధించు, సమీకరించు, పోరాడు అనేది ఆయన నినాదమన్నారు. పాఠశాల ఆవాస ప్రాంతాలలో ఆయన ఆలోచనలను ప్రసారం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎంఐ విజయ కుమార్, ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరాజు, రాష్ట్ర కౌన్సిలర్ పి.సీతారామరాజు, నాయకులు ఆర్.సత్యనారాయణ, పిఎస్ విజయ రామరాజు, జి.సుధాకర్, రవిచంద్రకుమార్, ఆర్ఆర్ శర్మ, జి. అబ్రహాం, మల్లుల శ్రీనివాస్, సిహెచ్.ప్రసాదరావు, కె.వామనమూర్తి, పిల్లి శ్రీనివాస్, బ్రహ్మాజి, పివిఆర్ఎస్ సూర్యనారాయణ, జి.సత్య నారాయణ, ఎం.వెంకటేశ్వరరావు, కె.చంద్రరావు, త్రిమూర్తులు, ఎం.జ్యోతిబాబు, ఎన్‌డివి ప్రసాదరావు, డి.రాము, సత్యస్వరూప్, నాగరాజు, అనిల్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుటియఫ్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహంవరకు ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహనికి యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.గోపీమూర్తి పూలమాలవేసి ఘననివాళి అర్పించారు.

## కృష్ణా జిల్లా

**నాగాయలంక :**

భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ దేశానికి చేసిన మేలు మరువలేనిదని యుటియఫ్ జిల్లా కార్యదర్శి బి.జి.గోపాలకృష్ణ పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవం ఏప్రిల్ 14న స్థానిక యుటియఫ్ భవనంనందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.సాంబశివరావు, డి.నవజీవన్, డి.నిరీక్షణరావు, సబ్బినేని సురేష్, లంకేశ్వరరావు, యజ్ఞ నారాయణ, భాస్కర్, దోనే రాధాకృష్ణ, గోవర్ధన రావు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### యుటియఫ్ కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

భారత రాజ్యాంగ నిర్మాణ డా॥ బిఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని యుటియఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మేధావి అని, వారి ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకొని వెళ్ళాలని తెలిపారు. అనేక రాజ్యాంగాలను అధ్యయనం చేసి, కొద్ది కాలంలోనే భారత రాజ్యాంగాన్ని తయారుచేయడం జరిగిందని, నిమ్నజాతుల అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేశారని తెలిపారు.

యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విగ్రహాలు నెలకొల్పడం ద్వారా పేదలకు ఎలాంటి ప్రయోజనం లేదని వారి అభివృద్ధికి నిధులు కేటాయించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు, రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్.పద్మావతి, జిల్లా కోశాధికారి పి. ప్రేమ్‌కుమార్, జిల్లా బాధ్యులు ఎన్.వి.జగదీష్‌కుమార్ మరియు శంకరసింగ్, చెన్నకేశవు లు, పి.హనుమంతరావు, ఆర్‌విఎస్ శర్మ, సుబ్బారావు, ప్రతాప్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, జాన్‌బాబు, జెవివి నాయకులు వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వరకు వెళ్ళి (లాడ్జి సెంటర్ వరకు) ఘన నివాళు లు అర్పించటం జరిగింది.

## ప్రకాశం జిల్లా

### అంబేద్కర్ జయంతి ఉత్సవం



**మార్కాపురం:** డా॥ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో యుటియఫ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. తొలుత స్థానిక కోర్టు సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేశారు.

అనంతరం ఎంఆర్‌సి నందు సభ నిర్వహించడం జరిగింది.

ఈ సభకు యుటియఫ్ మండల శాఖ అధ్యక్షులు ఎస్.కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు అంబేద్కర్ సమాజానికి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటియఫ్ ఉపాధ్యక్షులు ఓవీ వీరారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.ప్రేమమ్మ, పి.మహంత, నాయక్, జిల్లా కార్యదర్శి బి.శ్రీరాములు, వి.వెంకటరెడ్డి, నాయకులు పి.చలమరెడ్డి, కె.నాగరాజు, జిపి రామయ్య, ఆర్ వెంకటేశ్వర్లు, కాసిమ్‌పీరా, వి.కృష్ణారెడ్డి, చంద్రశేఖర్, ఉమామహేశ్వరి, ఖాళీమా భాను, మాధవ రావు, సిహెచ్ వెంకటేశ్వర్లు, హైమవతి, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా



**శ్రీకాళహస్తి :** శ్రీకాళహస్తి డివిజన్ స్థాయిలో యుటియఫ్ ఆధ్వర్యంలో డా॥ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాసులు, శ్రీహళహస్తి డివిజన్ కార్యదర్శి సూర్యప్రకాష్, జిల్లా కార్యదర్శి మధులతో పాటుగా యుటియఫ్ నాయకులు చెంచయ్య, వెంకటాచలం, శ్రీకాళహస్తి పట్టణ ప్రధానకార్యదర్శి ఈశ్వర్ రెడ్డి, బి.ఎన్.కండ్రిగ మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, మణి, సుబ్బరామయ్య, రమేష్, తులసీదాస్, హేమాంబరదర రావు, ఈశ్వర్‌రెడ్డి, నాధముని, తొట్టంబేడు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులైన గురవయ్య, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**తొట్టంబేడు :**




తొట్టంబేడు మండల విద్యా వనరుల కేంద్రం వద్ద యుటియఫ్ తొట్టంబేడు మండల శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాసులు, శ్రీకాళహస్తి డివిజన్ కార్యదర్శి సూర్యప్రకాష్‌లు బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి వారి జయంతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్నినుద్దేశించి వక్తలు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకే కాకుండా ప్రతీ ఒక్కరికి ప్రీతిపాత్రుడు అంబేద్కర్, అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన మన భారతదేశానికి అందరికీ ఆమోదయోగ్యమైన మరియు భవిష్యత్ అవసరాలను గుర్తించి రాజ్యాంగాన్ని రచించారన్నారు. యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాసులు, శ్రీకాళహస్తి డివిజన్ కార్యదర్శి సూర్యప్రకాష్‌లతో పాటుగా యుటియఫ్ నాయకులు చెంచయ్య, చలపతి నాయుడు, వెంకటాచలం, నాగేశ్వర గుప్త, సుబ్బరామయ్య, మణి, రమేష్, శివాజీ, తులసీదాస్, మార్కెండేయులు, హేమాంబరదర రావు, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులైన గురవయ్య, విజయ్‌కుమార్, రామకృష్ణ, గజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

### బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్

**డోన్ :** యుటియఫ్ డోన్ మండలం శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఖలీల్ అహ్మద్ అధ్యక్షతన అంబేద్కర్ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివని యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్. నరసింహుడు పేర్కొన్నారు. స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయవలెనని, బడుగుల ఆశాజ్యోతి అని రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.వై.సుబ్బ రాయుడు, నాయకులు ఎన్ఎస్ బాబు, ప్రధానకార్యదర్శి కనకరాజు, ప్యాపిలి మండల శాఖ అధ్యక్షులు మురళీధర్, రమేష్, సంజీవ రాయుడు, ప్రసాద్‌రెడ్డి, చంద్రమోహన్, భాస్కర్‌రెడ్డి, మురళీ, క్రిష్ణా రెడ్డి, అనీల్ పద్మనాభ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక ఉద్యమకారుల జయంతోత్సవాలు



**ర్యాలీ :** తూర్పుగోదావరి జిల్లా ర్యాలీలో ఏప్రిల్ 11న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి జరిగింది. సావిత్రీభాయి పూలే విగ్రహావిష్కరణతో కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లా కార్యదర్శి యస్.జ్యోతిబసు అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర కార్యదర్శి కె.యస్.యస్.ప్రసాద్, జిల్లా బాధ్యులు జి.ప్రభాకర వర్మ, డి.వి.రాఘవులు, టి.కామేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్ కె.వి.వి.నాగేశ్వరరావు, ఆత్రేయపురం పరిసర మండల శాఖల కార్యకర్తలు పాల్గొన్నారు.

**రాజమండ్రి :** ఏప్రిల్ 16న పిబి ముత్తారావు యు.టి.ఎఫ్ టీచర్స్ హోమ్, రాజమండ్రినందు కందుకూరి వీరేశలింగం జయంతి సందర్భముగా సామాజిక ఉద్యమకారుల జయంతోత్సవాలు నిర్వహించడమైనది. జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు ఎన్.అరుణ కుమారి అధ్యక్షతన జరిగిన సభలో చిలకమర్తి ఫౌండేషన్ కార్యదర్శి పెరుమాళ్ల రఘునాద్, జిల్లా బాధ్యులు జి.ప్రభాకరవర్మ, యం.విజయగౌరి, రాజమండ్రి పరిసర ప్రాంత కార్యకర్తలు పాల్గొన్నారు.

# సదస్సులు, సమావేశాలు

### విజయనగరం జిల్లా

#### మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి




విజయనగరం జిల్లాలో 4 మున్సిపాల్టీలలో గల ఉపాధ్యాయులతో ఏప్రిల్ 23న బొబ్బిలిలో మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన పురపాలక టీచర్ల సదస్సు జరిగింది. ఈ సదస్సును రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి ప్రారంభి స్తూ పురపాలక టీచర్లపట్ల, విద్యపట్ల మున్సిపల్‌శాఖా మంత్రి వైఖరి దారుణమన్నారు. ఆడిట్ అభ్యంతరాలు లేనప్పటికి పిఎఫ్ ఫైలును జాప్యం చేస్తున్నారని, విద్యారంగంలో ఏ మేనేజ్‌మెంట్లలో లేని విధంగా సంస్కరణలు తీసుకొస్తున్నారని, మున్సిపల్ విద్యను బలహీన పరిచే దిశగా చేసే నిర్ణయాలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జిల్లా ప్రధానకార్యదర్శి శేషగిరి మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్ విద్యారంగం పరిస్థితిని వివరిస్తూ నూతనంగా పాఠశాలల ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, వృత్తి విద్యాకోర్సులు అన్ని ఉన్నత పాఠశాలల్లో నెలకొల్పాలని అన్నారు. భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు. పార్వతీపురం మున్సిపాల్టీ నుండి కె.భాస్కరరావు, పోలినాయుడు, సాలూరు నుండి వై.శ్యాము, వాసు, బొబ్బిలి అచ్యుత రావు, సత్య నార్నాయణ, విజయనగరం నుండి కె.రాము, సూర్య నారాయణలు పాల్గొని మాట్లాడారు. సమస్యలకు సంబంధించిన పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఈ సదస్సులో జిల్లా సహాధ్యక్షులు ఎస్.మురళీమోహన్, జిల్లా కార్యదర్శులు జి.వెంకటనాయుడు, వై.స్వామినాయుడు, వి.ప్రసన్న కుమార్, బొబ్బిలి పట్టణ నాయకులు భాస్కరరావు, ఉషశ్రీ, రమణమ్మ, శారద, రాధాకృష్ణ, మున్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

#### గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల సిఆర్‌టిలకు వేతనం పెంచాలి

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 1570మంది సిఆర్‌టిల వేతనాలు పెంచాలని కోరుతూ భూగర్భ గనులశాఖామంత్రిని యుటియఫ్ సిఆర్‌టిల సంఘం ఐడిటిఏ పాలక వర్గ సమావేశంలో వినతి పత్రాన్ని అందజేశారు. కనీస వేతన అమలుకు సంబంధించిన జిఓ నం.3, జిఓ నం.99ల ప్రకారం ఎస్‌జిటిలకు 10,900 స్కూలు అసిస్టెంట్లకు 14,500గా వేతనాలు ఇవ్వాలని, దీనికి సంబంధించిన ఫైలు అమలుకోసం ప్రయత్నం చేయాలని మంత్రిగారిని కోరారు. మంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ఆ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.విజయగౌరి, ప్రధానకార్యదర్శి ఇ.భాస్కరరావు, కోశాధికారి వి. రాజగోపాల్, యుటియఫ్ నాయకులు ఎస్.మురళీమోహన్, టి.రమేష్ లతోపాటు 30మంది సిఆర్‌టిలు పాల్గొన్నారు.

#### జిల్లాలో మున్సిపల్ వార్డుల్లో తల్లిదండ్రులతో సమావేశాలు

విజనగరం జిల్లాలో పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు మున్సిపాల్టీ లలో రెండు మీడియంలు కొనసాగించాలని తల్లిదండ్రులతో విస్తృత సమావేశాలు నిర్వహించారు. పార్వతీపురంలో ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. మా పిల్లల భవిష్యత్‌ను నాశనం చేయవద్దని ప్రభుత్వం ఏర్పాటుచేసిన మెప్మా సంఘాలు పెట్టిన సమావేశాలలో హెచ్చరిం చారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, జిల్లా కార్యదర్శులు వి.ప్రసన్నకుమార్, వై.స్వామి నాయుడు, ఎస్.మురళీ మోహన్, పి.సత్యన్నారాయణ, కె.భాస్కరరావు, ఎం.శ్రీనివాసరావు, రాధాకృష్ణ, పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

### విశాఖపట్నం జిల్లా

#### సమాంతర మీడియంలు కొనసాగాలి



ప్రాథమిక స్థాయిలో మాతృభాషా బోధన ఉన్నత తరగతుల్లో సమాంతర మీడియంలు కొనసాగించాలనే డిమాండ్‌తో ఏప్రిల్ 23న విశాఖపట్నం జివిఎంసి మహాత్మాగాంధీ విగ్రహం వద్ద "ఓపెన్ రౌండ్ టేబుల్ సమావేశం" మేధావులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాలు, ప్రజా సంఘాల ప్రతినిధులతో జరిగింది.

మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు భాషాబోధన రద్దుచేస్తూ మున్సిపల్ శాఖ జనవరి 2వ తేదీన జిఓ 14ని విడుదల చేసింది. ప్రజలు, ఉపాధ్యాయ సంఘాల నుండి నిరసనలు వ్యక్తం కావడంతో తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. రాబోయే విద్యా సంవత్సరంలో అమలు చేయుటకు సన్నాహాలు మొదలు పెట్టిందని, విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర పరిణామాలు చూపే మున్సిపల్ శాఖ విధానాలను వ్యతిరేకించాలని, జిఓ 14ను రద్దు చేయాలని వక్తలు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షులు వి.బాలమోహన్ దాస్, ఆర్‌టిఐ ఫోరమ్ ఎన్.ప్రకాశ రావు, ఆంధ్రాయూనివర్శిటీ పూర్వ వైస్‌ఛాన్సలర్ కె.వి.రమణ, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము, విశాఖ జిల్లా ప్రధానకార్యదర్శి కెకె జాజులు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

అపరిష్కృత సమస్యల పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఫాప్టో, జాక్టోల ఆధ్వర్యంలో జరగనున్న పదవతరగతి పరీక్ష పత్రాల మూల్యాంకనం విధులను బహిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యు.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఐ. వెంకటేశ్వరరావు సూచించారు. అంబాజీపేటలోని అప్పన వెంకట్రాజు కళ్యాణ మండపలో జరిగిన యు.టిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు డి.వి.రాఘవులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తొలుత సంఘ నివేదికను జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు ప్రవేశపెట్టారు.

ఈ సమావేశంలో సంఘ నేత జి.చిట్టిబాబు, రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ కె.సత్తిరాజు,జిల్లా గౌరవాధ్యక్షుడు జి.ప్రభాకరవర్మ, జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు ఎన్.అరుణకుమారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.విరమణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.శ్రీనివాసరావు, వి.నారాయణమూర్తి, కె.ఎన్.బి.లక్ష్మి, టి.సోమరాజు, సి.హెచ్.లోకేశ్వరరావు పాల్గొన్నారు.

### జిఓ 14ను రద్దు చేయాలని యుటియఫ్ డిమాండ్

యుటియఫ్ జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన యుటియఫ్ మున్సిపల్ సబ్‌కమిటీ అత్యవసర సమావేశం ఏప్రిల్ 30న జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు మాట్లాడుతూ జిఓ 14 ద్వారా ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం రద్దు చేస్తూ ఉత్తర్వులిచ్చి మున్సిపల్ మంత్రి తెలుగు ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేశారని, ఇప్పటికే రాష్ట్ర విద్యాశాఖ పరిధిలోని విద్యా ప్రణాళికకు భిన్నంగా మున్సిపాలిటీలలో 'ఫౌండేషన్' కోర్సు పేరుతో సమాంతర విద్యావ్యవస్థను కొనసాగిస్తూ విద్యార్థులను గందరగోళపరిచారని మున్సి'పల్టీ' విద్యగా నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

యుటియఫ్ మున్సిపల్ సబ్‌కమిటీ జిల్లా కన్వీనర్ ఎం.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ మాతృభాషలోనే విద్యా బోధన సక్రమ ఫలితాలి స్తాయని ఇతర మీడియం నుంచేకొనే 'హక్కు' విద్యార్థికే ఇవ్వాలని, ప్రభుత్వం ఏకపక్షంగా తెలుగు మీడియం రద్దు చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ కుటుంబ సంక్షేమ, సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్.వి.రమణ, కాకినాడ నగరశాఖ అధ్యక్షులు జె.వి.వి. సుబ్బారావు, ప్రధానకార్యదర్శి ఆర్.సూర్యచక్రం, కోశాధికారి సిబిఎస్ ఇమ్మాన్యూల్, కార్యదర్శులు బిక్కిన వివి ప్రసాద్, జి.గోవింద రావు, వజ్రపు మహేష్, ఇమంది శ్రీను, బి.రవిశ్రీనివాస్, బి.ధర్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

### మహిళా కార్యకర్తల శిక్షణా తరగతులు

**కాకినాడ :** ఏప్రిల్ 25న కాకినాడ యు.టి.ఎఫ్ హోమ్ నందు జిల్లా స్థాయి మహిళా కార్యకర్తల శిక్షణా తరగతులు నిర్వహించారు. శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్‌గా జిల్లా కార్యదర్శి మరియు మహిళా సబ్ కమిటీ కన్వీనర్ యం.విజయగౌరి వ్యవహరించారు. మొదటి సెషన్‌లో జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ 'ఉపాధ్యాయ ఉద్యమంలో యు.టి.ఎఫ్ విశిష్టత' అనే పాఠాన్ని బోధించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వి.సోనీ రాష్ట్ర కౌన్సిలర్లు ఎన్.వి.రత్నకుమారి, యస్.సరోజినీదేవి, ఇ.శ్రీమణి తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థుల నమోదు కరపత్రం ఆవిష్కరణ

ఏప్రిల్ యు.టి.ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖచే ప్రత్యేకంగా వేయించిన విద్యార్థుల నమోదు కరపత్రం జిల్లా విద్యాశాఖాధికారి యస్.అబ్రహం, యస్.యస్.ఏ ప్రాజెక్ట్ అధికారి కె.శేషగిరి గార్లచే ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, కార్యదర్శులు జోగా అప్పారావు, చక్రవర్తి, చలపతి పాల్గొన్నారు. ఈ సందర్భముగా వారు యు.టి.ఎఫ్ చేస్తున్న కృషిని కొనియాడారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### సిపిఎస్ రద్దు కోసం దేశవ్యాప్త ఉద్యమాలు నిర్మిస్తాం, పోరాడతాం - సాబ్జీ



ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పశ్చిమగోదావరి జిల్లా కమిటి సమావేశం జిల్లా శాఖ అధ్యక్షులు పి.జయకర్ అధ్యక్షతన భీమవరం యుటియఫ్ ప్రాంతీయ కార్యాయలంలో ఏప్రిల్ 9న జరిగింది. సమావేశంలో పాల్గొన్న యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ మాట్లాడుతూ మంత్రి, అధికారులు ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించడం తప్ప పరిష్కారానికి ఎటువంటి ప్రయత్నాలు చేయడం లేదన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఉన్న పాతపెన్షన్ సౌకర్యాన్ని రద్దు చేసి 2004 తరువాత నియమించబడినవారికి రద్దు చేసి కంట్రిబ్యూటరీ పెన్షన్ అమలు చేయడం సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధమని అన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేసే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేయటానికి అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో రాష్ట్ర స్థాయిలోను, దేశ స్థాయిలోను ఐక్య వేదికలను నిర్మించి సిపిఎస్ రద్దు చేసే వరకు పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ జిల్లాలోను, రాష్ట్రంలోను ఉపాధ్యాయ ఉద్యమాన్ని

నిర్మించిన ఉద్యమనేత అమరజీవి పి.వి సుబ్బరాజు శత జయంతి సభను ఏప్రిల్ 11వ తేదీన పోడూరు మండలం జిన్నూరులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.జయప్రభ మాట్లాడుతూ మునిసిపల్ పాఠశాలలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియంతో పాటు తెలుగు మీడియం తరగతులను కూడా నిర్వహించాలని డిమాండ్ చేసారు. సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు సిహెచ్.జగన్మోహనరావు, బి.సుభాషిణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి నరసింహరావు, జిల్లా కార్యదర్శులు ఎకెవి రామభద్రం, ఆర్.రవికుమార్, ఎం.ఐ విజయకుమార్, పి.శివ ప్రసాద్, వి.బి.వి.ఎస్ సుబ్రహ్మణ్యం, పి.శ్రీనివాస్, ఎన్.సువర్ణరాజు, పి.విష్ణుమూర్తి, రాంబాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిహెచ్.పట్టాభి రామయ్య, కె.శ్రీనివాసన్, బి.యోహాన్, వెంకటరాముడు, కె.వి అప్పారావు, బి.వి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

### ప్రకాశం జిల్లా

### ఉపాధ్యాయ సమస్యలపై ఉద్యమించాలి

**పొదిలి :** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అన్ని సంఘాలతోనూ కలిసి ఉద్యమించాల్సిన అసవరం ఉందని యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి అన్నారు. ఏప్రిల్ 2 యుటియఫ్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రైవేటీకరణ చేసేందుకు మొగ్గు చూపు తుందన్నారు. ప్రాథమిక స్థాయిలో తెలుగు మీడియాన్ని రద్దు చేయాలనడం దారుణమన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ వెబ్ కౌన్సిలింగ్‌ని రద్దు కోసం జిల్లా స్థాయి కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వరెడ్డి, జిల్లా యుటియఫ్ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు వి.వీరాంజనేయులు, యుటియఫ్ సీనియర్ నాయకులు కె.ఆదినారాయణ, జిల్లా కార్యదర్శి ఎస్‌కె కొండారెడ్డి, ప్రధానకార్యదర్శి రమణారెడ్డి, సహాయ కార్యదర్శి ఒ.వీరారెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు విఎస్‌కె రాజేశ్వరరావు, పొదిలి, కెకె మిట్ల, మర్రిపూడి మండలాల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, బి. బుజ్జి బాబు, కాసు తిరుపతిరెడ్డి, జవహర్‌బాబు, రోజారావు, కృష్ణారావు, కుటుంబ సంక్షేమ సంఘం నాయకులు అబ్దుల్ హై తదితరులు పాల్గొన్నారు.

### చిత్తూరు జిల్లా

### రేషనలైజేషన్‌పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

**తిరుపతి :** రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలపై రేషనలైజేషన్ విధానం అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి తెలపాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక పెద్దకాపు లేఔట్‌లో ఉన్న యుటియఫ్ భవన్‌లో ఏప్రిల్ 26న జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అమ్మఒడి కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొని బడిఈడు పిల్లలు, అంగన్‌వాడీ పిల్లలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసు కోవడం అభినందనీయమన్నారు. పాఠశాలలు పునఃప్రారంభించే వరకు కూడా ఉపాధ్యాయులు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల దోపిడీపై ప్రజలను చైతన్యవంతులు చేయాలన్నారు.




జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సోమ శేఖర్ నాయుడు, ఎన్.గుణశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రధానో పాధ్యాయులు, పండిట్లు, పీఈటిలకు అప్‌గ్రేడేషన్, పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. నగర పురపాలక సంఘాల పరిధిలో తెలుగు మీడియం యథావిధిగా కొనసాగించాలన్నారు. ఇంగ్లీషు మీడియం కూడా ఉండాలన్నారు. రెండు మీడియంలు అమలు చేసే వరకు విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పోరాటం చేస్తామని చెప్పారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో మే 3న విజయవాడ విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో జి.రాధాకృష్ణ, టి.ఉత్తన్న, దేవరాల, నిర్మల, కె.వర లక్ష్మి, కె.ముత్యాలరెడ్డి, జీవి రమణ, చిన్నస్వామి, శేఖర్, రవి ప్రకాష్, డి.రామచంద్రయ్య, ఎస్ఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### కర్నూలు జిల్లా

### విద్యాశాఖ ఏకపక్ష నిర్ణయాన్ని అడ్డుకుంటాం




వేసవిలో జరుగనున్న ఉపాధ్యాయుల బదిలీలు, ఉపాధ్యాయ పోస్టుల క్రమబద్ధీకరణ విషయంలో విద్యాశాఖ ఏకపక్షంగా వ్యవహ రించేందుకు కుట్ర పన్నుతోందని ఈ దుశ్చర్యను అడ్డుకుంటామని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. ఏప్రిల్ 26న స్థానిక కొత్తబస్టాండ్ సమీపంలోని కార్మిక కర్షక భవన్‌లో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.సురేష్‌కుమార్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలను విద్యాశాఖ వెబ్‌కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించాలని ప్రయత్నిస్తోందని ఈ నిర్ణయానికి స్వస్తి పలికి మ్యానువల్ పద్ధతిలోనే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. వెబ్‌కౌన్సిలింగ్ విధానం వల్ల అనేకమంది ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. త్వరలో ఉపాధ్యాయ సంఘాలు

విద్యాశాఖ మంత్రితో సమావేశం కానున్నాయని, సమావేశంలో ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. బదిలీల్లో ఉపాధ్యాయుల పని తీరును చేర్చడం సబబు కాదని, దీనివల్ల ఉపాధ్యాయులకు సమాన న్యాయం జరగదన్నారు. బదిలీల్లో ఏకపక్షంగా వ్యవహరిస్తే మే 3న ఫ్యాప్టో–జాక్టో సంఘాల ఐక్యవేదిక ద్వారా కమీషనరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. పురపాలక ఉన్నత పాఠశాలల్లో మాత్రమే ఆంగ్ల మాధ్యమాన్ని కొనసాగించాలని, ప్రాథమిక పాఠశాలల్లో మాతృభాష (తెలుగు) మాధ్యమంలోనే బోధన జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

అనంతరం యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు నర్సింహులు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.సురేష్‌కుమార్, డి.రామశేషయ్య కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు శంకర్‌రెడ్డి, జిల్లా సహాధ్యక్షురాలు నాగమణి, జిల్లా కార్యదర్శులు తిమ్మన్న, జయరాజు, రవిశంకర్, హేమంత్, ఎల్లప్ప, భాస్కర్, జాకీర్, వివిధ డివిజన్ల నుంచి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

## సమాంతర మీడియంలు కొనసాగించాలి- గేయానంద్



మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం రద్దు చేస్తూ మున్సిపల్ శాఖ విడుదల చేసిన జిఓ 14ను వ్యతిరేకిస్తూ తెలుగు మీడియంకు సమాంతరంగా ఇంగ్లీషు మీడియంలు కొనసాగించాలని కోరుతూ యుటియఫ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 9న అనంతపురం జిల్లా కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ డా॥ ఎం.గేయానంద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వరంగంలోని ఉన్నత పాఠశాలల్లో సక్సెస్ స్కూల్స్‌లో తెలుగు, ఇంగ్లీషు మీడియంలు కొనసాగుతున్నాయి. సుమారు 70% మంది తెలుగు మీడియంలో వున్నారు. రాష్ట్రమంతా విద్యా విధానం ఒకటైతే మున్సిపల్ శాఖది ప్రత్యేకదారిగా వుందన్నారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ ఇప్పటిదాకా 1 నుండి 9 తరగతుల వరకు తెలుగు మీడియం చదివిన విద్యార్థులను ఒక్కసారిగా ఇంగ్లీష్ మీడియంలోకి మార్చడం ఎంతో ఒత్తిడికి గురి అవుతారని, డ్రాపౌట్స్ పెరుగుతాయన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, రమణయ్యలు మాట్లాడుతూ మాతృభాషలో పాఠశాల విద్య చదివితే విద్యార్థులకు మంచి అవగాహన కలుగుతుంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు సికె నాగేంద్రబాబు, కోశాధికారి జయచంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శులు ఈశ్వరయ్య, రామప్పచౌదరి, సూరి, రూత్, రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## రాము సూర్యారావు పర్యటన



ఏప్రిల్ 11న కాకినాడ ఎస్ఎస్‌సి స్పాట్ కేంద్రాని ఎమ్మెల్సీ రాము సూర్యారావు సందర్శించారు. ఆయన వెంట జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జోగా అప్పారావు, కుటుంబ సంక్షేమ పథకం కార్యదర్శి సిహెచ్.రమణ ఉన్నారు. ఈ సందర్భంగా స్పాట్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సదుపాయాలను జిల్లా విద్యాశాఖాధికారి యస్.అబ్రహం ఆర్‌ఎస్‌ఆర్‌కు వివరించారు. ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ఏప్రిల్ 16న రాజమండ్రి ఆర్ఎంఎస్ఏ శిక్షణా కేంద్రానికి ఎమ్మెల్సీ రాము సూర్యారావు సందర్శించారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి ఎ.షరీఫ్, రాష్ట్ర కౌన్సిలర్ జె.రూపస్‌రావు, రాజానగరం మండల శాఖ ప్రధానకార్యదర్శి ఎం.శ్రీనివాస్ వున్నారు.

## కుటుంబ సంక్షేమ పథకం చెక్ పంపిణీ :



ఏప్రిల్ 19న రాజవొమ్మంగి మండల ఉపాధ్యాయుడు దివంగత విళ్ల రవి కుటుంబ సభ్యులకు రూ.2లక్షల కుటుంబ సంక్షేమ పథకం చెక్ పంపిణీ జరిగింది. యు.టి.ఎఫ్ జిల్లా బాధ్యులు టి.కామేశ్వరరావు, కె.వి.ప్రసాద్ బాబు, కు.సం.ప బాధ్యులు సి.హెచ్.వి. రమణ, టి.వి.జి.జిఆర్.ఆర్.చక్రవర్తి, డి.యస్.నాగేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్లు కె.వి.వి.నాగేశ్వరరావు, పి.మంగరాజు, కు.సం.ప డైరెక్టర్ యస్.నాగప్రసాద్, రాజవొమ్మంగి యం.ఈ.ఓ, రాజవొమ్మంగి మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

**సంస్కరణవాద పెడధోరణులు రాజ్యమేలుతున్నవేళ**
**సామూహిక నిర్లక్ష్యంతో పేద మధ్యతరగతి నలుగుతున్న వేళ**
**సాంస్కృతిక వలసీకరణ, అనిశ్చితత్వం చుట్టుముట్టినవేళ**
**మరో ప్రపంచపు త్రేతాగ్నిలా వచ్చింది మేడే**
**విముక్తి పోరాటాల వసంతంలా వచ్చింది మే డే**

**మే డే స్ఫూర్తిని అందుకుందాం!**
**ఉద్యమాలకు పదును పెడదాం!**

# మే డే ఉత్సవాలు

## విజయనగరం జిల్లా

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై పోరే లక్ష్యంగా మే డే కార్యక్రమాలు




మే 1వ తేదీన జిల్లాలో విజయనగరం, జామి, బొబ్బిలి, పార్వతీ పురంలలో మే డేను నిర్వహించారు. బొబ్బిలి యుటియఫ్ కార్యాలయం వద్ద యుటియఫ్ జెండాను రాష్ట్ర సహాధ్యక్షులు కె. విజయగౌరి ఆవిష్కరించారు. అనంతరం సిపిఎస్ విధానం రద్దు చేయాలనే సదస్సును జిల్లా కార్యదర్శి పి.మధుసూధనరావు అధ్యక్షతన జరిపారు. సిపిఎస్ విధానం రద్దు అయ్యేంతవరకు ఐక్య పోరాటాలు చేస్తామని, వాటికి సిద్ధపడాలని విజయగౌరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు జి.వెంకటనాయుడు, వై.స్వామి నాయుడు, వి.ప్రసన్నకుమార్‌లు, నాయకులు జి.శ్రీనివాస్, కె.రామ కృష్ణ, పి.సత్యన్నారాయణ, చంటి తదితరులు పాల్గొన్నారు.

విజయనగరంలో యుటియఫ్ కార్యాలయం వద్ద రాష్ట్ర కార్యదర్శి డి.రాము యుటియఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి.రాము, కె.శేషగిరి, కె.శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయ హక్కులను హరించే విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మించాలని విద్యారంగంలో మతతత్వ ధోరణులను విడనాలని పిలుపునిచ్చారు. జిల్లా సహాధ్యక్షులు జి.నిర్మల, జిల్లా కోశాధికారి రమేష్ పట్నాయక్, జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసరావు, నాయకులు కె.రాము, కుసుమన్న, త్రినాథ, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

జామిలో జిల్లా కార్యదర్శి జెవివిఆర్ ఈశ్వరరావు యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్వతీపురం జిల్లా సహాధ్యక్షులు ఎస్. మురళీమోహన్ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### మే డే ఉత్సవం

**భీమవరం :** కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను నేటి ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని వాటికి వ్యతిరేకంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు కలిసి ఐక్యఉద్యమాలు నిర్మంచటమే మన ముందున్న ప్రధాన కర్తవ్యమని యుటియఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభి రామయ్య అన్నారు. మే డే సందర్భంగా స్థానిక యుటియఫ్ కార్యా లయం వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలలో పెనుమార్పులు తీసుకువస్తున్నాయనీ, అవి కార్మికుల హక్కులను హరించేవిగా ఉన్నాయన్నారు. వీటిని నిలువరించటానికి ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులతో కలిసి ప్రభుత్వాలపై పోరాడాలన్నారు.




ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎం.ఐ.విజయ కుమార్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరాజు, నాయకులు జి.సుధాకర్, ఆర్.ఆర్.వర్మ, మల్లుల శ్రీనివాస్, కె.వామనమూర్తి, కె.చంద్రరావు, ఏ.లక్ష్మీనారాయణ, ఐవిఆర్ మోహనరావు, మహ్మద్ పాషా, బి.ఉమామహేశ్వరరావు, జి.భూలక్ష్మి, శ్రీనివాసరావు, శ్రీమన్నా రాయణ, కెఎస్ఎన్ మూర్తిలు పాల్గొన్నారు. సభకు ముందు సంఘ పతాకాన్ని జిల్లా పూర్వ కార్యదర్శి జివివి రామనుజరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటియఫ్ కార్యాలయం నుండి ప్రకాశం చౌక్ వరకు ఉపాధ్యాయులు ఊరేగింపు నిర్వహించారు. ఉద్యోగుల, ఉపాధ్యాయుల, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలనీ, ప్రభుత్వ కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు నశించాలని నినదించారు.

## కృష్ణా జిల్లా

### యు టి ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో మేడే వేడుకలు




ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర కోశాధికారి శ్రీ కె.సంజీవరెడ్డి యుటిఎఫ్ పతాకావిష్కరణ చేసారు. అనంతరం యుటిఎఫ్ కృష్ణాజిల్లా అధ్యక్షులు ఎస్పిమనోహార్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో యుటిఎఫ్ రాష్ట్రకోశాధికారి కె.సంజీవరెడ్డి మాట్లాడుతూ రోజుకు 8 గంటల పనికాలం కోసం చికాగో పట్టణంలో జరిగిన కార్మిక ఉద్యమం విజయవంతమే మేడే గా ఆవిర్భవించిందని, శ్రమజీవుల కార్మిక జీవుల శక్తిని చాటిచెప్పే మే డే ప్రాముఖ్యాన్ని గురించి వివరించారు. నేడు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను మనందరం వ్యతిరేకించాలని, విద్య, వైద్య రంగాలను పూర్తిస్థాయిలో కార్పోరేటీకరణ

చేయడానికి పూనుకున్నాయని, ఉద్యమాలద్వారానే ప్రభుత్వ విద్యా, వైద్యరంగాలను కాపాడుకొనేందుకు మేడేస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

విశాఖపట్టణం యుటిఎఫ్ ప్రధానకార్యదర్శి కె.జాజులు ప్రసంగిస్తూ ప్రపంచబ్యాంకు విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తూ.చా. తప్పకుండా అమలుచేస్తున్నాయని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, అసంఘటిత రంగంలోఉన్న అనేకమంది కార్మికులకు సామాజికభద్రత లేకుండా చేస్తున్నాయని, వీటిని మనమంతా వ్యతిరేకించాలని, ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాతపెన్షన్ విధానాన్ని అమలుచేసేందుకు ఉద్యమించాలన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు పి.లీల, జిల్లా సహాధ్యక్షులు కె.భగీరధి, ఎంఎస్‌సి రాజ్, రాష్ట్ర ప్రచురణల కమిటీ మెంబర్ వై.నాగభూషణరావుగారు, జిల్లా కార్యదర్శులు రాధాకృష్ణ, సాయిరున్నీసాబేగం, జి.శాంతకుమారి, మల్లికార్జునరెడ్డి, యుటిఎఫ్ కంకిపాడు, విజయవాడ రూరల్, ఇబ్రహీంపట్నం, విజయవాడ సిటి, పెనమలూరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### యుటియఫ్ కార్యాలయంలో మే డే వేడుకలు



ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురష్కరించుకొని యుటియఫ్ గుంటూరు జిల్లా కార్యాలయంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించటం జరిగింది. యుటియఫ్ కార్యాలయంలో పతాకాన్ని యుటియఫ్ సీనియర్ నాయకులు కెఎస్‌వి దుర్గారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల ఫలితంగా ఈనాడు కార్మికుల చట్టాలు, పని గంటలు సాధించుట జరిగిందని, వాటిని కాపాడుకోవాల్సిన అవసరం వుందని తెలిపారు. నేడు ఔట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగ నియామకాలు రావడం వల్ల ఎవరిమీద పోరాటం చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.

యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో కార్మికుల హక్కులు కాలరాసే ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయని, కార్మిక చట్టాలు మార్పుచేసే ప్రమాదం వుందని, కార్మిక దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాల ద్వారానే సాధ్య పడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. యుటియఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు జి.ప్రభుదాసు, ఉద్యమ నిర్మాత చెన్నుపాటి లక్ష్మయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంత రావు, జిల్లా సహాధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మి, జిల్లా కోశాధికారి పి.ప్రేమ్ కుమార్, జిల్లా కార్యదర్శులు పాల్‌రాజు, కళాధర్, శివపూర్ణయ్య, కె.విజయభాస్కర్ మరియు శంకరసింగ్, చెన్నకేశవరావు, సునీత తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా

### యుటియఫ్ కార్యాలయంలో 'మే డే' దినోత్సవం



ప్రపంచ కార్మిక దినోత్సవం 'మే డే'ను పురస్కరించుకొని నెల్లూరులోని స్థానిక యుటియఫ్ కార్యాలయంనందు సీనియర్ కార్యకర్త టి.కొండాచారి యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. తదనంతరం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు అధ్యక్షతన సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ సంస్కరణ వాద పిడధోరణలు రాజ్యమేలుతున్నవేళ కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని మితవాదులు, జాతీయ వాదం పేరుతో ప్రజాస్వామిక వాదుల నోరు నొక్కుతున్నారని, పేద మధ్య తరగతి ప్రజలు నిర్లక్ష్యానికి గురౌతున్నారని, విద్య, వైద్యరంగాలు నిరాధారణకు గురౌచున్నాయని 'మే డే' స్ఫూర్తితో ఉద్యమాలకు పదును పెట్టాలని విద్యారంగాన్ని కాపాడుకోవడానికి ఉద్యమాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కొండాచారి, కోశాధికారి కె.నాగిరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ డి.గోపాల్, ఏ.హరిబాబు, ఎ.శ్రీనివాసులు, ఎన్.మధుసూదనరావులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు జి.వి.భాస్కర్, ఎంసి అచ్చయ్య, రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్. రఘునాధ్, వీరేంద్రనాథ్, ప్రధా నోపాధ్యాయులు పి.శ్రీరాములు, మండల నాయకులు పి.పెంచలయ్య సిహెచ్.రవికాంత్, ఎస్‌డి జాఫర్, భాస్కర్, వి.భాస్కర్, డి.మల్లిఖార్జున రావు తదితరులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేశారు.

## కడప జిల్లా

మే డే సందర్భంగా జిల్లా యుటియఫ్ కార్యాలయంలో బి.లక్ష్మి రాజా యుటియఫ్ జెండాను ఆవిష్కరించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా మే డేను ప్రపంచం అంతా జరుపుకుంటారని, చికాగోలో వున్న కొంతమంది రక్త తర్పణం చేసి కేవలం తమ దేశంలో వుండే కార్మిక వర్గానికే కాకుండా ప్రపంచానికంతటికీ కొత్త వెలుగును. అందించారని ప్రపంచీకరణ విధానం వలన అసంఘటిత కార్మికులకు చట్టాలు ఉపయోగం లేదని రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పి.చంద్రశేఖర్, ప్రధానకార్యదర్శి ఎస్.వి.సుబ్బరాజు, జిల్లా కార్యదర్శులు కె.నరసింహారావు, కె.గంగన్న, సి.వి.రమణ, మస్తానయ్య, మండల నాయకులు జిలాని, వెంకటసుబ్బయ్య, సూర్యకుమార్, మస్తాన్‌బాష, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

### ఘనంగా 131వ మే డే వేడుకలు - యుటియఫ్




**ఎమ్మిగనూరు :** కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలారాస్తున్నాయని కార్మిక చట్టంలో పెద్దఎత్తున మార్పులు తీసుకువస్తున్నాయని యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎన్. నాగమణి, జిల్లా కార్యదర్శులు జె.యల్లప్ప, ఎ.భాస్కర్ అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా స్థానిక యుటియఫ్ కార్యాలయంలో సీనియర్ ఉ పాధ్యాయులు బి.జి.మాదన్న యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 గంటల పని విధానం కొరకు కార్మిక వర్గం సాగించిన మహోన్నత పోరాటాల నుండి మే డే పుట్టిందన్నారు. జిల్లా కార్యదర్శి జె.యల్లప్ప మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెన్షన్ భిక్ష కాదు – అది హక్కు అని ఈ హక్కును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో తొక్కి పెన్షన్ లేకుండా చేశాయని విమర్శిం చారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి బి.రాఘవేంద్ర, విజయ్‌కుమార్, రామాంజనేయులు, ఎం. రంగరాజు, ఎం.సుధాకర్, జి.నారాయణ, బి.శేఖర్, రవికుమార్, కె.రాజు, జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా

### మే డే ను ఘనంగా నిర్వహించిన యుటియఫ్




యుటియఫ్ అనంతపురం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు యం.సుధాకర్ అధ్యక్షతన మే డే కార్యక్రమం జరిగింది. జిల్లా గౌరవాధ్యక్షులు సికె నాగేంద్రబాబు యుటియఫ్ జండాను ఆవిష్క రించారు. అనంతరం సభలో రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లా డుతూ కార్మికులు, కర్షకులు, ఉపా ధ్యాయులు సాధించుకున్న అనేక రాయితీలను, జిఓలను ఒక్కొక్కటిని ప్రభుత్వాలు తొలగిస్తున్నా యని, వాటిని పోరాటాల ద్వారానే సాధిం చాల్సిన అవసరముందని అన్నారు. భవిష్యత్తులో ఓచర్ విధానాన్ని పెట్టడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని వాటిని అడ్డుకోవాలని అన్నారు.

జిల్లా గౌరవాధ్యక్షులు సికె నాగేంద్రబాబు మాట్లాడుతూ మే డే సందర్భంగా సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తామని ప్రతిజ్ఞ చేయాలన్నారు. ఉపాధ్యాయులైన మనం సమాజాన్ని చైతన్యవంతు లుగా చేయాల్సిన బాధ్యతను మీదుందన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి రమణయ్య మాట్లాడుతూ ఆనాటి కార్మికులు సాధించిన స్ఫూర్తితో మనము కూడా సమస్యల సాధనకు కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు రామప్పచౌదరి, కోటీశ్వ రప్పలు, పెన్నాబు లేసు, ఆడిట్ కన్వీనర్ సాయినాథ్‌బాబు, శేషప్ప, కొండప్ప, అనిల్, ఖాన్, గోపాల్, శివశంకర్‌రెడ్డి, సుబ్బరాయుడు, సలావుద్దీన్, వీర ఓబులు, నాగేంద్ర, వెంకటేసులు, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమవార్తలు పంపండి

**యుటియఫ్ జిల్లా శాఖలు, మండల శాఖలు మీ జిల్లా / మండలంలో నిర్వహించిన సమావేశాలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, ప్రాతినిధ్యాల వార్తలను, ఫోటోలను ఎప్పటి కప్పుడు 'ఐక్య ఉపాధ్యాయ'కు మెయిల్ / పోస్టు ద్వారా పంపండి. మీ పోరాటాలు, విజయాలు అన్ని జిల్లా / మండల శాఖలకు స్ఫూర్తిని కల్గిస్తాయి. ప్రతినెల 30వ తేదీలోగా వచ్చిన వార్తలు, ఫోటోలు మరుసటి నెల పత్రికలో ప్రచురించడం జరుగుతుంది.**

– సంపాదకవర్గం

# దాచూరి రామిరెడ్డి ప్రథమ వర్ధంతి సభలు

## శ్రీకాకుళం జిల్లా

### ఉపాధ్యాయ ఉద్యమానికి రామిరెడ్డి ఆదర్శం



యుటియఫ్ వ్యవస్థాపక నాయకులు కా॥ డి.రామిరెడ్డి ప్రథమ వర్ధంతి సభ శ్రీకాకుళం నగరంలోని యుటియఫ్ జిల్లా కార్యాలయం లో మే 2న జరిగింది. రామిరెడ్డి చిత్రపటానికి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్రలు పూలమాలతో నివాళులర్పించారు. సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గిరిధర్ ప్రసంగిస్తూ యుటియఫ్ వ్యవస్థాపక నాయకునిగా సుమారు 20 సం॥లు రాష్ట్ర అధ్యక్షునిగా, ఎస్‌టిఎఫ్ఐ జాతీయ అధ్యక్షునిగా, జాతీయ ప్రధానకార్యదర్శిగా రామిరెడ్డి తన తుది శ్వాస వరకు ఉపాధ్యాయ ఉద్యమానికి, ప్రభుత్వ విద్యారంగ రక్షణ కోసం తన కృషి జరుపుతూ జీవితాన్ని ఉద్యమానికి అంకితం చేశారని కొనియాడారు.

జిల్లా ప్రధానకార్యదర్శి రవీంద్ర ప్రసంగిస్తూ జిల్లా ఉద్యమానికి మార్గదర్శకునిగా డి.రామిరెడ్డి ఉద్యమ అభివృద్ధికి కృషి చేశారన్నారు. సమావేశంలో రాష్ట్ర ఆడిట్ సభ్యులు ఎస్.కిశోర్‌కుమార్, జిల్లా సహాధ్యక్షులు బి.శ్రీరామమూర్తి, జిల్లా కార్యదర్శి హెచ్.అన్నాజీరావు, నాయకులు జి.రాజేశ్వరరావు, సిహెచ్.గోవిందరావు, పి.రమేష్ తదితరులు ప్రసంగించారు.

## పశ్చిమగోదావరి జిల్లా

భీమవరం :

### దాచూరి రామిరెడ్డి ప్రథమ వర్ధంతి సభ




దాచూరి రామిరెడ్డి జీవితం ఉపాధ్యాయులందరికీ ఆదర్శనీయ మనీ, ఆచరణీయమనీ యుటియఫ్ జిల్లా పూర్వకార్యదర్శి జివివి రామానుజరావు అన్నారు. దాచూరి రామిరెడ్డి ప్రథమ వర్ధంతి సభ మే 1న స్థానిక యుటియఫ్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య అధ్యక్షతన జరిగిన సభలో రామానుజరావు ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పక్షాన శాసనమండలిలోనూ, వెలుపల అలుపెరగని పోరాటం సల్పిన గొప్ప వ్యక్తి రామిరెడ్డి అన్నారు. దేశంలోని ఉపాధ్యాయులందరనూ ఐక్యంచేసి ఎస్‌టిఎఫ్ఐను స్థాపించి దానికి ప్రధానకార్యదర్శిగా పనిచేశారన్నారు. యుటియఫ్‌ను రాష్ట్రంలో అతిపెద్ద ఉపాధ్యాయ సంఘంగా తీర్చిదిద్దిన ఘనతే ఆయనదేన న్నారు. నేటి పాలకుల విధానాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేవిగా ఉన్నాయన్నారు. వాటికి వ్యతిరేకంగా పోరాటమే ఆయనకు అర్పించే ఘనమైన నివాళి అన్నారు.

సభలో యుటియఫ్ మండల కార్యదర్శి ఎంఐ విజయకుమార్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరాజు, సీనియర్ నాయకులు బి.డేవిడ్‌రాజు, జి.భూలక్ష్మి, జి.సుధాకర్, కె.రవిచంద్రకుమార్, కె.వామనమూర్తి, ఆర్ఆర్ శర్మ, కెఎస్ఎన్ మూర్తి, మల్లుల శ్రీనివాస్, సిహెచ్.ప్రసాదరావు, ఐ.వి.ఆర్.మోహనరావు, బి.ఉమామహేశ్వర రావు, జివిఎస్ సూర్యనారాయణ, ఎ.లోకేష్, ఎం.వెంకటేశ్వరరావు, పి.గణపతిరావు, కె.చంద్రరావు, ఎన్.వెంకట్రామయ్య, జివి మురళీధర్ పాల్గొన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి జివివి రామానుజరావు పూలమాలవేసి నివాళులర్పించారు.

## తూర్పుగోదావరి జిల్లా

### ఆదర్శ నేత రామిరెడ్డి



అమలాపురం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి యం.వెంకటేశ్వరరావు అధ్యక్షతన అమరజీవి దాచూరి రామిరెడ్డి వర్ధంతి సభ మే 1న నిర్వహించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ ఉపాధ్యాయ ఉద్యమాల్లో ఉద్యమ స్ఫూర్తిని కలిగించిన వ్యక్తి రామిరెడ్డిగారు అని అన్నారు. జీవితంలో చివరివరకు సమాజం కోసం, సంఘం కోసం పనిచేశారని అన్నారు. నేటి సామాజిక పరిణామాల్లో ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం రద్దును యు.టి.ఎఫ్ తరపున ప్రతిఘటిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేసేందుకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో విశాల ఐక్యవేదికలు నిర్మించి ఉద్య మిస్తామన్నారు.

అనంతరం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, శాసన మండలి మాజీ సభ్యుడు డి.రామిరెడ్డి చిత్రపటానికి సీనియర్ నాయకుడు డి.శ్రీరామ మూర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో

విద్యార్థుల నమోదును పెంచి పరిరక్షించుకోవాలని జిల్లా గౌరవాధ్యక్షుడు జి.ప్రభాకరవర్మ సూచించారు. సమావేశంలో ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు, జి.చిట్టిబాబు, జిల్లా కార్యదర్శి జె.సత్యనారాయణ, సీనియర్ నాయకులు కె.సత్యనారాయణ, ఎ.ఉమామహేశ్వరరావు, ఆర్.వీరాస్వామి, పి.వి.సూర్యనారాయణ, వి.భానోజీరావు, జి.వి. గోపాలకృష్ణ, సి.హెచ్.విజయలక్ష్మి, ఎన్.అరుణ కుమారి, కె.వి.ప్రసాద్‌బాబు, బేతినీడి శ్రీనివాసరావు, యం.విజయ గౌరి, నల్లి విశ్వనాథం, ఎ.షరీఫ్, చక్రవర్తి, పి.నాగేశ్వరరావు, వి.చంద్రశేఖర రావు, వి.వెంకటాచలం, ఐ.ప్రసాదరావు, ఇళ్ల బాలాజీ, కామన మధు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

**దాచూరి రామిరెడ్డి ప్రథమ వర్థంతి సభ**



**నూజివీడు :** యుటియఫ్ నూజివీడు మండల ప్రాంతీయ శాఖ ఆధ్వర్యంలో యుటియఫ్ నిర్మాత, ఎస్‌టిఎఫ్ఐ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ దాచూరి రామిరెడ్డిగారి ప్రథమ వర్ధంతి సభ నూజివీడు మండల అధ్యక్షులు జి.పద్మకిషోర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా రామిరెడ్డిగారి చిత్రపటానికి రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామిరెడ్డి ఉద్యమ చరిత్రను మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆయన అడుగుజాడలలో మనం నడవాలని అదే రామిరెడ్డిగారికి నిజమైన నివాళి అని కోరుతున్నాను. జిల్లా కోశాధికారి ఎ.కృష్ణసుందరరావు మాట్లాడుతూ దాచూరి రామిరెడ్డి భారతదేశ స్థాయిలో అన్ని రాష్ట్రాల ముఖ్యమైన ఉపాధ్యాయ సంఘాలతో స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) ఏర్పాటుచేసి మొదట ప్రధానకార్యదర్శిగా అనేక పోరాటాలు చేశారని, ఎమ్మెల్సీగా శాసనమండలిలో ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించడం జరిగినదని, ఆయనను మనమంతా ఆదర్శవంతంగా తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నూజివీడు యుటియఫ్ శాఖ ప్రధానకార్యదర్శి బిఎస్ పార్థసారథి, సీనియర్ నాయకులు ఎ.సుధాకర్‌రావు, పి.జగదీశ్వరరావు, ఎం.పి.విరూపాక్షరావు, ఆగిరిపల్లి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

**చిత్తూరు జిల్లా**

**ఆదర్శ ఉద్యమ నేత దాచూరి రామిరెడ్డి**

ఉద్యమస్ఫూర్తి ప్రదాత, ఆదర్శనేత దాచూరి రామిరెడ్డి ఆశయాలకు అనుగుణంగా యుటియఫ్ కార్యకర్తలు మెలగాలని, సంఘ నిర్మాణా నికి ప్రతిఒక్కరు కృషి చేయాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎం. సోమశేఖరనాయుడు తెలియజేశారు. స్వర్గీయ రామిరెడ్డి ప్రథమ వర్థంతి సభ స్థానిక యుటియఫ్ కార్యాలయంలో మే 2న డివిజన్ కన్వీనర్ వై.క్రిష్ణమూర్తిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.రంగనాథం మాట్లాడుతూ నేటితరం యువకులు కూడా ఉద్యమస్ఫూర్తితో ముందుకు వెళ్లవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని, రామిరెడ్డి వారసులుగా అవినీతికి వ్యతిరేకంగా యుటియఫ్ కార్యకర్తలు పనిచేయడం సంతోషం. మరింత స్ఫూర్తిగా మండలశాఖలు పని చేయాలని పిలుపునివ్వడమైనది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్ర మాట్లాడుతూ ఉద్యమాల ద్వారానే నవ సమాజాన్ని నిర్మించగలమని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో సమస్యలపట్ల పోరాట పటిమతో ముందుకు వెళ్లాలని ఆ దిశగా యుటియఫ్ ముందుకు వెళ్లడం ముదావహంగా ఉన్నదని తెలిపారు. భవిష్యత్తులో ప్రతి మండలశాఖ నిర్మాణాల పట్ల శ్రద్ధ పెట్టాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు కనకాచారి, పట్టాభి, పరందామనాయుడు, రాష్ట్ర కౌన్సిలర్స్, సాంబశివన్, ప్రభాకర నాయుడు, మండల నాయకులు రెడ్డప్పనాయుడు, నాగరాజ, శివ ప్రసాద్, శేఖర్, శ్రీరాములు, ఆంజనేయులు, ధనంజయరాజు, మోహనరెడ్డి, చంద్రారెడ్డి, క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**అమరజీవి కీ॥శే॥ దాచూరి రామిరెడ్డి గారి మొదటి వర్థంతి**



**శ్రీకాళహస్తి :** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల శ్రీకాళహస్తినందు మే 2న యుటియఫ్ నిర్మాత, ఎస్‌టిఎఫ్ఐ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి దాచూరి రామిరెడ్డి మొదటి వర్థంతి సందర్భంగా సంస్మరణ సభ యుటియఫ్ శ్రీకాళహస్తి డివిజన్ కార్యదర్శి సూర్యప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా యుటియఫ్ ప్రధానకార్యదర్శి నల్లందుల గుణశేఖర్‌రెడ్డి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, శ్రీకాళహస్తి ప్రధానోపాధ్యాయులు కె.సుబ్రహ్మణ్యం రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

## దాచూరి రామిరెడ్డి ప్రథమ వర్ధంతి




యుటియఫ్ వ్యవస్థాపకుడు మరియు ఉద్యమనేత అయిన దాచూరి రామిరెడ్డి ప్రథమ వర్ధంతి సభను స్థానిక యుటియఫ్ కార్యాలయంలో నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ మాట్లాడుతూ అలుపెరుగని పోరాటయోధుడు రామిరెడ్డి వారి జీవితం అంతా యుటియఫ్ సంఘానికి, ఉద్యమానికి అంకితం చేశారని కొనియాడారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.సుబ్బరాజు, యుటియఫ్ మాజీ ప్రధానకార్యదర్శి బి.రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూ ఈ కాలంలో నేటితరం ఉపాధ్యాయులు అనుభవించే రాయితీలు అన్నీ ఆనాటి ఉద్యమ నేతలు పోరాడి సాధించినవే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు మస్తాన్‌రెడ్డి, రౌఫ్‌బాష, మహేష్, నర్సింహారావు, గంగన్న, రఫీ, వెంకటసుబ్బయ్య, దత్తు, సుబ్బారెడ్డి, ఎన్‌కె సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## యుటియఫ్ నిర్మాతకు అశ్రునివాళి



**రాయచోటి :** యుటియఫ్ సంఘ నిర్మాత మరియు ఎస్‌టిఎఫ్ఐ వ్యవస్థాపక జాతీయ కార్యదర్శి డి.రామిరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా రాయచోటి డివిజన్ యుటియఫ్ ఆధ్వర్యంలో మే 2న స్థానిక ఎన్‌జిఓ హోమ్‌నందు సదస్సు జరిగింది.

ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.జాబిర్ మాట్లాడుతూ రామిరెడ్డి తన జీవితాన్ని మరియు జీవితాన్ని సంఘం కోసం త్యాగం చేసిన గొప్ప ఉద్యమ కారుడు అని, ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి ఏ.రామాంజులు, వై.వి.శివయ్య, యుటియఫ్ డివిజన్‌కు చెందిన వివిధ మండలాల నాయకులు చెన్నకేశవులు, జి.శంకర్, పి.రఫీక్, కె.భాస్కర్, సిఎన్ రావు తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

## "ప్రతి ఉపాధ్యాయుడు సామాజిక మేధావే"




యుటియఫ్ నిర్మాత, ఎస్‌టిఎఫ్ఐ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి దాచూరి రామిరెడ్డి వర్ధంతి సభ ఉపాధ్యాయ భవనం అనంతపురం నందు జిల్లా అధ్యక్షులు యం.సుధాకర్ అధ్యక్షతన మే 2న జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ డా॥ ఎం.గేయానంద్ ప్రసంగిస్తూ రామిరెడ్డి జీవితం ఆదర్శప్రాయమని, ఉపాధ్యాయ ఉద్యమమే ఊపిరిగా జీవించిన వ్యక్తి అని, ఉపాధ్యాయులు అనుభవిస్తున్న హక్కులు, సౌకర్యాలు వెనుక దాచూరి రామిరెడ్డి కృషి ఉన్నదని ఆయన స్ఫూర్తితో ఉపాధ్యాయులందరూ సామాజిక మేధావులుగా వ్యవహరించాలన్నారు. నేడు విద్యారంగంలో మతతత్వ ధోరణులు అత్యంత ప్రమాదకరమైనవని తెలియజేశారు.

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఫ్యాప్టో చైర్మన్‌గా 80వ దశకంలో రీగ్రూపింగ్ స్కేళ్లు, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ సాధించుకోవడంలో కీలక పాత్ర పోషించిన నాయకుడని, ఖచ్చితత్వము, నిస్వార్థము, ఆర్థిక క్రమశిక్షణ, సమయపాలన ఆయన లక్షణాలని సమకాలీన, ఆర్థిక రాజకీయ-సామాజిక పరిస్థితులను నిశితంగా పరిశీలించి, విశ్లేషించ కలిగిన సమర్ధ నాయకుడని ఆయనను కొనియాడారు. ప్రస్తుత ఉపాధ్యాయరంగ సమస్యలన్నింటికి ఆయన అనుసరించిన పోరాట మార్గం సరియైనదని తెలియజేశారు.

యుటియఫ్ జిల్లా పూర్వ అధ్యక్షులు ఇమాంసాహెబ్ మాట్లాడుతూ దాచూరి త్యాగాలు స్మరించుకోవడం ఆనవాయితీ అని, ప్రతి ఒక్కరిని పేరుతోను "గారు"అని గౌరవంగా సంబోధించేవాడని, విధులు, హక్కులు, బాధ్యతలు గుర్తుచేసేవాడని అన్నారు.

యుటియఫ్ గౌరవాధ్యక్షులు సికె నాగేంద్రబాబు మాట్లాడుతూ రామిరెడ్డి తనయొక్క స్వీయ అనుభవాలను, అప్పటి ఉపాధ్యాయుల పరిస్థితులు నేటి ఉపాధ్యాయుల పరిస్థితులను తెలియజేశారు. ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి రమణయ్య మాట్లాడుతూ రామిరెడ్డి నేటి సమాజం ఉపాధ్యాయుని మీద ఆధారపడి వున్నదని, ఆర్థిక క్రమ శిక్షణ, సమస్యలపట్ల శోధన, సమస్యల సాధనను సాధించేదానికి ఆయన మార్గం అనుసరణీయమన్నారు. జిల్లా కోశాధికారి జయ చంద్రారెడ్డి, కార్యదర్శి కోటి మాట్లాడుతూ నేటితరం ఉపాధ్యాయులకు ఆనాటి ఉపాధ్యాయుల కష్టాలు తెలియవన్నారు. ఈ కార్యక్రమంలో రామప్పచౌదరి, రూత్, శ్రీనివాసులు, సాయినాథ్‌బాబు, సరళ, సలావుద్దీన్, బండయ్య, అనిల్, కొండప్ప, శ్రీదేవి, వీరన్న, రామాం జనేయులు తదితరులు యుటియఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరసనలు - ధర్నాలు

**తూర్పుగోదావరి జిల్లా**

### వేతన బిల్లుల జారీలో జాప్యం నివారించాలి



జిల్లాలో ఎయిడెడ్ ఉపాధ్యాయుల పట్ల విద్యాశాఖ సిబ్బంది వివక్ష చూపుతున్నారని, వీరి వేతనాల బిల్లుల్లో జాప్యం వహిస్తున్నారని ఆరోపిస్తూ యు.టి.ఎఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో డి.ఈ.ఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిచారు. యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.వి.రాఘవులు మాట్లాడుతూ జిల్లాలో ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న 1500 మంది ఉపాధ్యాయుల వేతనాలు ఫిబ్రవరి, మార్చి నెలలకు నిలిచిపోయాయని, బడ్జెట్‌లో నిధులున్నా అధికారుల అలసత్వం కారణంగా బిల్లులు ముందుకు కదలక, రెండు నెలలుగా వేతనాలు అందని దుస్థితికి రావాల్సి వచ్చిందన్నారు.

ఇటువంటి తప్పిదాలు భవిష్యత్తులో జరగకూండా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తేగాని బిల్లులు పెట్టని దౌర్భాగ్య పరిస్థితి కార్యాలయంలో చోటుచేసుకుందన్నారు. కాసుల కోసం కొంత మంది అధికారులు ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎయిడెడ్ ఉపాధ్యాయులంతా కొత్త బడ్జెట్ వచ్చేంత వరకు వేచి చూడాల్సిన దుర్గతి ఏర్పడిందన్నారు. మూడు గంటల పాటు సాగిన ఈ ధర్నా కార్యక్రమంలో అధికారులకు వ్యతిరేకంగా ఉపాధ్యాయులు నినాదాలు చేశారు. 400 మందికి పైగా ఉపాధ్యాయులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

డి.ఈ.ఓ అబ్రహం సమస్యను పరిష్కరిస్తానని, ఇటువంటి తప్పిదం భవిష్యత్తులో రాకుండా చూస్తానని హామీ ఇవ్వడంతో యు.టి.ఎఫ్ ప్రతినిధులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్ ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జోగా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

### తణుకు ఎంఇఓ నిరంకుశ వైఖరి విడనాడాలి

**తణుకు :** ఎంఇఓ నిరంకుశ వైఖరికి నిరసనగా ఏప్రిల్ 26న తణుకులో యుటియఫ్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా తణుకు మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను తీవ్రంగా అవమానిస్తూ మానసికంగా వేధించడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామని తన వైఖరి మార్చుకోమని సమస్యను పరిష్కరించకపోతే పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ హెచ్చరించారు. మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై ఎంఇఓ భర్త షాడో ఎంఇఓగా వ్యవహరిస్తూ వేధింపులకు పాల్పడటాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. తణుకు ఎంఇఓ ఎవరో స్పష్టం చేయాలని డిఇఓ కలెక్టరుని డిమాండ్ చేశారు. ఎంఇఓ సమస్యలను సానుకూలంగా చర్చించి పరిష్కారం చేయని పక్షంలో ఆర్‌జెడి డైరెక్టర్‌లకు ఫిర్యాదు చేసి విచారణ నిర్వహించి సస్పెండ్ చేసేవరకు యుటియఫ్ పోరాడుతుందని అన్నారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పి.జయకర్ మాట్లాడుతూ ఉపా ధ్యాయులకు జరుగుచున్న అవమానాలకు వ్యతిరేకంగా ఆత్మ గౌరవం కోసం నిలబడటం అభినందనీయము. భవిష్యత్తులో ఎంఇఓ భర్త ఏ కార్యక్రమాలలో పాల్గొన్నా వాటన్నటిని బహిష్కరించమని పిలుపు నిచ్చారు. బిటిఏ జిల్లా అధ్యక్షులు మధుబాబు మాట్లాడుతూ దళిత ఉ పాధ్యాయులను అవమానాలకు గురిచేస్తే అహంకారాన్ని అణచివేసే వరకు పోరాడుతామన్నారు. ఎస్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.వి.జాకబ్ బాబు మాట్లాడుతూ అహంకారాన్ని విడచిపెట్టి సమస్యల పరిష్కారం కొరకు చొరవ తీసుకోకపోతే యంఇఓ పోస్టు నుంచి దించేవరకు పోరాడతామన్నారు.



యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జయప్రభ మాట్లాడుతూ ఎంఇఓ మహిళా అయివుండి ప్రజాస్వామిక విలువలు విడిచిపెట్టి ఉపాధ్యాయులను వర్గాలుగా చీల్చి విభజించి పాలించు అన్న విధంగా వ్యవహరించటం శోచనీయమన్నారు. ధర్నా కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.రామకృష్ణ, జిల్లా కార్యదర్శులు పిల్లి విష్ణు మూర్తి, ఐ.రాంబాబు, పి.శివప్రసాద్, మండల నాయకులు టిజె జయకుమార్, అధ్యక్షులు బి.రవిప్రసాద్, గౌరవాధ్యక్షులు పాప లింగేశ్వర రావు, మండల ట్రెజరర్ ఎం.దేవదత్తం, కె.మాధవి, వరలక్ష్మీ, ఎ.మల్లపురాజు, యం.సుధాకర్, పెరవలి మండలం యుటియఫ్ అధ్యక్షులు భాస్కరెడ్డి, ప్రధానకార్యదర్శి వివి రమణ, ఉండ్రాజవరం ప్రధానకార్యదర్శి రాజేష్, ఇరగవరం మండలం అధ్యక్షులు రాంబాబు, ప్రధానకార్యదర్శి కృష్ణమాచార్యులు, వెంకట రత్నం మరియు మహిళా కార్యదర్శులు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఎంఇఓతో యుటియఫ్ చర్చలు సఫలం

పై అధికారుల ఆదేశం ప్రకారం తణుకు ఉపవిద్యాశాఖాధికారి జె.స్వామిరాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యా

రావు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌కె సాబ్జీ, జిల్లా అధ్యక్షులు జయకర్, జిల్లా కార్యదర్శులు పిల్లి విష్ణుమూర్తి, ఐ.రాంబాబు. మండల ప్రధానకార్యదర్శి, రాష్ట్ర ప్రచురణల కమిటీ సభ్యులు జె.జయకుమార్ తణుకు ఎంఇఓ జి.సత్యజ్యోతితో జరిపిన చర్చలు ఫలవంతంగా ముగిసాయి.

**ప్రకాశం జిల్లా**

### ఎయిడెడ్, మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి - కలెక్టరేట్ వద్ద ధర్నా



**ఒంగోలు :** ఎయిడెడ్, మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ధర్నాను యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు ప్రారంభించి మాట్లాడారు. ఎయిడెడ్ ఉపాధ్యాయుల రెండు నెలల జీతాలకు బడ్జెట్ విడుదల చేసినా ఫ్రీజింగ్ చేశారన్నారు. సరెండర్ లీవు, డిఎ అరియర్స్ మొత్తం ఐదు కోట్లు విడుదల చేసి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎయిడెడ్ టీచర్లకు పదోన్నతులు, రేషనలైజేషన్ చేసి, ఖాళీ పోస్టులకు నియామకాలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఏపి మోడల్ స్కూల్స్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్.బోసుబాబు మాట్లాడుతూ గత రెండు నెలలు నుండి జీతాలు విడుదల చేయకపోవడం వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో మోడల్ స్కూల్స్‌కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి మాట్లాడుతూ ఎయిడెడ్ ఉపాధ్యాయులకు, మోడల్ స్కూల్స్‌కు ఉపాధ్యాయులకు జీతాలు విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు డి.వీరాంజనేయులు, కార్యదర్శి ఎస్.చిన్నస్వామి, రాష్ట్ర కౌన్సిలర్లు కె.వీరాంజనేయులు, నాయకులు హరిబాబు, ఏపి మోడల్ స్కూల్స్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రమేష్‌బాబు, జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### నెలనెల జీతాలు ఇవ్వాలి
### ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు, కాలేజీ అధ్యాపకులు ఆచార్యుల సమస్యలు పరిష్కరించాలని కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద యుటియఫ్ ధర్నా నిర్వహించింది. ఈ ధర్నా ఉద్దేశించి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజ మాట్లాడుతూ ఎయిడెడ్ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించటం రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆరోపించారు. అలాగే ఎయిడెడ్ సిబ్బంది టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది జీతాల కోసం బడ్జెట్ ఇచ్చి ట్రెజరీ కార్యాలయాలంలో ఫ్రీజింగ్ విధించటం దుర్మార్గమైన చర్య అన్నారు.




ఈ ధర్నానుద్దేశించి యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్‌వి సుబ్బరాజు, కార్యదర్శులు బి.రాజశేఖర్ రాహుల్, బాలశౌరిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఎయిడెడ్ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేయటానికి కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఎయిడెడ్ ఉపాధ్యాయ సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు పి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శులు వై.రవికుమార్, పి.రమేష్‌బాబు, సిహెచ్ శ్రీనివాసులు, ఎం.విజయ్‌కుమార్, వై.మస్తానయ్య, ఏపిటిజి రాష్ట్ర సహాధ్యక్షులు వై.నరసారెడ్డి, వి.లక్ష్మిరెడ్డి, రఫీవుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

భాషా పండితుల పదోన్నతులపై అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఆర్‌యుపిపి నాయకులు చేస్తున్న ఆమరణ నిరాహారదీక్షకు మద్దతుగా మాజీ ఎమ్మెల్సీ డా॥ఎం.గేయానంద్ ఏప్రిల్ 28న మద్దతు పలికారు. శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వమే 14,15 జిఓలను ఇచ్చి ప్రభుత్వ అధికారులే దానిని అమలు పరచకపోవడం విడ్డూరమని అన్నారు. ఆమరణ నిరాహారదీక్షకు తాను సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నానని అన్నారు.

శిబిరాన్ని ఉద్దేశించి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ కష్టపడి సాధించుకున్న పండితుల పదోన్నతు లను వెంటనే చేపట్టాలని, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని కోరారు. వీరు చూస్తున్న ఈ న్యాయమైన డిమాండ్లకు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పూర్తి మద్దతు తెల్పుతున్నదని అన్నారు.

యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు నాగేంద్రబాబు మాట్లాడుతూ జిఓలు 14,15 ప్రకారం పిఇటిలకు పిడిలుగా పదోన్నతులు కల్పించి పండిట్లకు కల్పించకపోవడం అన్యాయమని, వెంటనే పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జిల్లా ప్రధానకార్యదర్శి రమణయ్య మాట్లాడుతూ అనేక సంవత్సర పోరాట ఫలితంగా వారు సాధించుకున్న హక్కులను సాధించుకోవడానికి ఆర్‌యుపిపి నాయకులు చేస్తున్న ఈ ఆమరణ నిరాహార దీక్ష వల్ల వీరి సమస్యలు పరిష్కారం కాగలవని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ శిబిరానికి సందర్శించిన వారిలో యుటియఫ్ నాయకులు నాగేంద్ర, అనిల్, ఖాన్ తదితరులు వున్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

1. అప్‌గ్రేడ్ అయిన భాషాపండితులు, వ్యాయామోపాధ్యాయులకు జీతాల చెల్లింపుకై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉత్తర్వు
**పాఠశాల విద్య కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్‌కు లేఖ ఆర్‌జి నం.298/2017; తేది.07.04.2017.**
2. ఉన్నత పాఠశాలల్లో అమ్మకు వందనం కార్యక్రమం అమలు చేయవలసిందిగా ప్రభుత్వ ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.22; తేది.10.04.2017**
3. ఏప్రిల్ 2017 పెండింగ్ బిల్లులు క్లియర్ చేయవలసిందిగా సూచనల ఉత్తర్వు
**ఆర్థికశాఖ మెమో నం.19022/5/బడ్జెట్/2017;తేది.11.4.17**
4. మెడికల్ రీయింబర్స్‌మెంట్ పథకం సెప్టెంబర్ 30, 2017 వరకు పొడిగింపు ఉత్తర్వు
**జిఓ ఆర్‌టి నం.283; తేది.12.04.2017**
5. 8,9 తరగతులకు ఎస్‌ఏ-3 బాహ్యమూల్యాంకనం నిర్వహిం చుటకు సూచనల ఉత్తర్వు
**ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ ప్రోసీడింగ్స్ ఆర్‌సి నం.3/బి/సి & టి/ ఎస్‌సిఇఆర్‌టి/2016; తేది.17.04.2017**
6. 2017-18 ఆర్థిక సంవత్సరానికి 25% బడ్జెట్ విడుదల ఉత్తర్వు
**పాఠశాల విద్యా కమీషనర్ ప్రోసీడింగ్స్ నం.100/ AIII/2017-18; తేది.18.04.2017**
7. కరువు మండలాల విద్యార్థులకు వేసవి సెలవులలో మధ్యాహ్న భోజనంకు బదులు బియ్యం సరఫరా గురించి సూచనల ఉత్తర్వు
**పాఠశాల విద్యా కమీషనర్ ప్రోసీడింగ్స్ ఆర్‌సి నం.01/MDM/ 2017; తేది.19.04.2017**
8. మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు స్క్రూటినీకి డైరెక్టర్, మెడికల్ ఎడ్యుకేషన్‌కు బదులుగా డా॥ ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్టుకు పంపవలసినదిగా ఉత్తర్వు
**మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ సర్క్యులర్ ఆర్‌సి నం.1760/JD(M)/ MA/2017; తేది.18.04.2017**
9. అప్‌గ్రేడేషన్ పోస్టులలోకి పదోన్నతులు పొందిన భాషా పండితులు, వ్యాయామోపాధ్యాయులకు జీతాలు చెల్లింపుకై వివరణ ఉత్తర్వు
**డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ మెమో నం. H1/219/2016; తేది.18.4.2017**
10. బడికొస్తా పథకం క్రింద 9వ తరగతి బాలికా విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ సూచనల ఉత్తర్వు
**పాఠశాల విద్యా కమీషనర్ ఉత్తర్వు ఆర్‌సి నం.100/పిఎస్-1/ 2016; తేది.18.04.2017**
11. సాధారణ బదిలీలకు మార్గదర్శకాల ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.64; తేది.21.04.2017**
12. ఉపాధ్యాయులకు వేసవి సెలవులలో వృత్యంతర శిక్షణ మరియు తాత్కాలిక షెడ్యూలు ఉత్తర్వు
**డైరెక్టర్ ఎస్‌సిఇఆర్‌టి ప్రోసీడింగ్స్ ఆర్‌సి నం.9/బి/టి.ఇ/ఎస్‌సి ఇఆర్‌టి/ఆర్‌ఎంఎస్‌ఏ/ట్రైనింగ్/2017; తేది.21.04.2017**
13. వర్క్ అడ్జస్ట్‌మెంట్‌పై పనిచేస్తున్న ఉపాధ్యాయులు వారి ఒరిజనల్ స్థానాలలో చేరవలసిందిగా ఉత్తర్వు
**పాఠశాల విద్యా కమీషనర్ ప్రోసీడింగ్స్ ఆర్‌సి నం.4102/2015; తేది.20.04.2017.**
14. అన్ని ఉపాధ్యాయ సంఘాలతో మున్సిపల్ ముఖ్యకార్యదర్శి కో-ఆర్డినేషన్ సమావేశం సర్క్యులర్
**లేఖ నం.39/2017/జె3; తేది.24.04.2017.**
15. మనబడి కార్యక్రమం నిర్వహించి 2017-18 అడ్మిషన్లు పూర్తి చేయవలసిందిగా సూచనల ఉత్తర్వు
**పాఠశాల విద్యా కమీషనర్ ప్రోసీడింగ్స్ ఆర్‌సి నం.41/2017; తేది.25.04.2017.**
16. వ్యాయామోపాధ్యాయులు మరియు ఇతర క్యాడరుల సీనియార్టీ జాబితాల రూపొందించుటకు వివరణ ఉత్తర్వు
**పాఠశాల విద్యా కమీషనర్ ప్రోసీడింగ్స్ ఆర్‌సి నం.434/2017; తేది.24.04.2017.**
17. మోడల్ పాఠశాలల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ సిబ్బంది సేవలు పొడిగింపు ఉత్తర్వు
**పాఠశాల విద్యా కమీషనర్ మరియు ఎక్స్ అఫిషియో ప్రాజెక్టు డైరెక్టర్ ప్రోసీడింగ్స్ ఆర్‌సి నం.231/A1/APMS/2017; తేది.25.04.2017.**
18. ఉపాధ్యాయ సమస్యలపై ఫ్యాప్టో-జాక్టో నాయకత్వంతో విద్యాశాఖమంత్రి చర్చలకు ఆహ్వానం
**పాఠశాల విద్యా కమీషనర్ లేఖ ఆర్‌సి నం.109/A&1/2017; తేది.26.04.2017**
19. ఎస్ఎస్‌సి సర్టిఫికెట్‌లో పుట్టిన తేదీ సవరణ గురించి ఉత్తర్వు
**ప్రభుత్వ మెమో నం.ఎస్ఇ-20021/32/2017-ఎగ్జామ్స్ ఎస్ఇసిటి-ఎస్ఇ డిపార్ట్‌మెంట్; తేది.04.04.2017.**
20. స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు 3వ మెథడాలజీని పరిగణలోకి తీసుకొనరాదు.
**ప్రభుత్వ మెమో నం.434204/సర్వీస్-2/ఏ.1/2016; తేది. 27.04.2017.**
21. మన ఊరు-మన బడి కార్యక్రమం ఏప్రిల్ 30కు కుదింపు ఉత్తర్వు
**పాఠశాల విద్య కమీషనర్ ఉత్తర్వు ఆర్‌సి నం.41/A&1/2017; తేది.28.04.2017**

## పాఠకులకు గమనిక

తెలుగు మాస పత్రికలలో ఇంగ్లీషులో ప్రభుత్వ ఉత్తర్వులు, ఇంగ్లీషులో వ్యాసాలు వంటివి ప్రచురించరాదని పోస్టల్ శాఖ వారు అభ్యంతరం తెలిపారు. అందువలన ప్రభుత్వ ఉత్తర్వుల నంబరు, వివరాలు మాత్రమే ప్రచురించడం జరుగుతున్నది. ప్రభుత్వ ఉత్త ర్వులు యధావిధిగా ప్రచురించడా నికి పోస్టల్ డిపార్టు మెంట్ వారికి, రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ వారికి ప్రతి పాదనలు పంపడం జరిగింది. పోస్టల్ పర్మిషన్ కొరకు కృషి చేయడం జరుగుతున్నది. అసౌకర్యానికి చింతిస్తున్నాం.

– సంపాదకవర్గం